priya CHILLI CHICKEN MASALA
నోరూరించే రుచులు
RAMOJI GROUP
ప్రియ చిల్లీచికెన్ మసాలా
www.priyafoods.com

ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY

సాటిలేని స్ఫూర్తిదాయక గాథలకోసం
ఈనాడు వారెవ్వా!
ప్రతి సోమవారం

కరీంనగర్ 14-7-2019 ఆదివారం సిటీ సంపుటి 45 సంచిక 335
రూ. 8-00. పేజీలు 16+16+32 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

హాలెప్ సంచలనం

వింబుల్డన్ టైటిల్ కైవసం

అమెరికా దిగ్గజం సెరెనా విలియమ్స్‌కు తీవ్ర నిరాశ. తల్లి అయ్యాక తొలి టైటిల్ సాధించాలన్న ఆమె లక్ష్యం నెరవేరలేదు. సెరెనా కలను భగ్నం చేస్తూ రొమేనియా స్టార్ సిమోనా హాలెప్ వింబుల్డన్ విజేతగా నిలిచింది. శనివారం ఏకపక్షంగా సాగిన మహిళల సింగిల్స్ తుది సమరంలో హాలెప్.. సెరెనాను ఓడించింది. హాలెప్‌కు ఇది తొలి వింబుల్డన్. మొత్తం మీద ఆమెకు రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్.



కల తీరే జట్టేదో?

నేడే ప్రపంచకప్ ఫైనల్

ఇంగ్లాండ్ X న్యూజిలాండ్

ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్‌లో ఆఖరి ఘట్టానికి రంగం సిద్ధమైంది. ఆదివారమే అంతిమ సమరం. లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్టు కప్పు కోసం తలపడబోతున్నాయి. లీగ్ దశలో ఈ రెండు జట్లూ ఒడుదొడుకుల్ని అధిగమించి ఫైనల్ వరకు వచ్చాయి. కొన్నేళ్ల పాటు, టోర్నీలో ప్రదర్శన ఆదారంగా చూస్తే ఇంగ్లాండే ఈ మ్యాచ్‌లో ఫేవరెట్. ఆతిథ్య బలం ఆ జట్టుకు మరో సానుకూలత. సెమీస్‌లో స్ఫూర్తిదాయక ప్రదర్శనతో భారత జట్టును ఓడించి ఫైనల్ చేరడం న్యూజిలాండ్ విశ్వాసాన్ని పెంచేదే. రెండు జట్లూ ఇప్పటిదాకా ప్రపంచకప్ గెలవని నేపథ్యంలో ఎవరు నెగ్గినా చరిత్రే. మరి లార్డ్స్ ఎవరికి కలిసొస్తుందో.. 2019 ప్రపంచకప్ ఎవరి చెంతకు చేరుతుందో?

4 ఇంగ్లాండ్‌కిది నాలుగో ఫైనల్. 1979లో వెస్టిండీస్, 1987లో ఆస్ట్రేలియా, 1992లో పాకిస్థాన్ ఆ జట్టుకు కప్పు దక్కకుండా చేశాయి

1 న్యూజిలాండ్ ఇంతకుముందు ఒక్కసారే ఫైనల్ ఆడింది. 2015లో ఆస్ట్రేలియా ఆ జట్టును ఓడించింది.

8 ప్రపంచకప్‌లో ఇప్పటివరకు ఈ రెండు జట్లు ఎనిమిదిసార్లు తలపడ్డాయి. న్యూజిలాండ్ ఆయిదుసార్లు విజయం సాధించగా.. ఇంగ్లాండ్ మూడు మ్యాచ్‌ల్లో గెలిచింది.

✦ ఈ ప్రపంచకప్ లీగ్ దశలో ఇంగ్లాండ్ 119 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది.

...వివరాలు స్పోర్ట్స్‌లో

ప్రయోగ సమయం: సోమవారం తెల్లవారుజామున 2.51 గంటలకు

మామా.. వస్తున్నాం

నేటి అర్ధరాత్రి దాటాక నింగిలోకి చంద్రయాన్-2

శ్రీహరికోట - న్యూస్‌టుడే

భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి చంద్రయాన్-2 ప్రయోగానికి రంగం సిద్ధమైంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత... సోమవారం వేకువజామున 2.51 గంటలకు జీఎస్ఎల్‌వీ- మార్క్ 3 ఎం1 వాహక నౌక ద్వారా చంద్రయాన్ -2ని కక్ష్యలోకి పంపనున్నారు. షార్‌లోని ఇస్రో ప్రకాష్ హాలులో శనివారం సాయంత్రం వరకు రాకెట్ సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఇందులో రాకెట్ ప్రయోగ తేదీ, సమయం అధికారికంగా నిర్ధరించారు. అనంతరం లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (లాబ్)లో సమావేశం రాత్రి పొద్దుపోయే వరకు సాగింది. ఈ సందర్భంగా జీఎస్ఎల్‌వీ ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రయోగానికి ముందుగా జరిగే కౌంట్‌డౌన్ (మిగతా 2లో)

ముప్పన్నెల పతాకంవైపే మొగ్గు

- చంద్రుడిపైకి తీసుకెళ్లాలని నెటిజన్ల సూచన

»2లో

చందమామ అందిన రోజు..!

భలే మంచి చౌక బేరమూ..

- ప్రత్యేక కథనాలు 16, ఆదివారం అనుబంధం పేజీల్లో

నంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోపల రద్దీ

కాసులకు ధోకా లేదు కాలుదూర సందులేదు

ఇదీ రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిస్థితి

రాష్ట్రంలో పరిధికి మించి జరుగుతున్న రిజిస్ట్రేషన్లు

సేవలు అందించడంలో తీవ్ర జాప్యం

తమిళనాడులో ఒక్కో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏడాదిలో సగటున 4,521 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. మహారాష్ట్రలో 4,518, కర్ణాటకలో 7009, కేరళలో ఇంకా తక్కువ సంఖ్యలోనే దస్త్రాలు రిజిస్టర్ అవుతున్నాయి. తెలంగాణలో ఆ సంఖ్య 10,898గా ఉంది. వినియోగదారులతో కార్యాలయాలు కిటకిటలాడుతుండగా సిబ్బంది సరిపడా లేక సేవల్లో జాప్యం జరుగుతోంది. మరోవైపు కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా లేకపోవడంతో ప్రజలు వరండాల్లో, చెట్ల కింద పడిగాపులు పడుతున్నారు. క్షేత్రస్థాయిలో 'ఈనాడు' పరిశీలించిన ప్రతి కార్యాలయంలోనూ ఇదే పరిస్థితి కనిపించింది.

...పూర్తి వివరాలు 2లో

ఆగస్టు చివరి వారంలో

బడ్జెట్ సమావేశాలు!

ఈనాడు, హైదరాబాద్: శాసనసభ పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు ఆగస్టు చివరివారంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. వచ్చే నెల రెండోవారం నాటికి పురపాలక ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి ఆ వెంటనే పూర్తిస్థాయి బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

నీటి కుంట.. బతకాలి పంట

నీటికుంటలో మోటార్లు వేసి పైపుల ద్వారా పంట పొలాలకు నీరందించేందుకు రైతన్న చేస్తున్న జగీరథ యత్నమిది. ఉదయసముద్రం జలాశయం నుంచి చిన్నకాలువ ద్వారా వచ్చిన నీటితో నల్గొండ మండలం రెడ్డికాలనీ సమీపంలో కుంటలా ఏర్పడింది. వర్షాభావ పరిస్థితులు నెలకొనటం.. వ్యవసాయ పనులు ఆలస్యమవుతుండటంతో నీటికుంటను ఆసరాగా చేసుకుని రైతులు పదుల సంఖ్యలో మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. కిలోమీటర్ల దూరంలో ఉన్న తమ పొలాలకు పైపుల ద్వారా నీరందిస్తున్నారు. కుంటలో వేసిన మోటార్లు మునిగిపోకుండా వాటిని డ్రమ్ములకు కట్టి ఉంచారు. ఇలా డ్రమ్ములకు కట్టి ఉంచడం వల్ల మోటార్లకు మరమ్మతు వస్తే వెంటనే వాటిని బయటకు తీయడానికి అవకాశం ఉంటుందని అన్నదాతలు చెప్పారు. -ఈనాడు, నల్గొండ

మిగిలిన వారికి వారంలో

రైతు బంధు సొమ్ము

53 లక్షల మంది రైతుల వివరాలిచ్చిన వ్యవసాయశాఖ

- వీరి ఖాతాల్లో జమ చేయాల్సిన సొమ్ము రూ.6480 కోట్లు
- 33.70 లక్షల మంది ఖాతాల్లో రూ.3430 కోట్లు జమ

ఈనాడు, హైదరాబాద్: రైతుబంధు పథకం కింద మిగిలిన రైతుల ఖాతాల్లో సొమ్ము జమ కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే వారం రోజుల్లో వారి ఖాతాల్లో చేయడానికి అవసరమైన వివరాలను సిద్ధం చేసింది. ఈ పథకం కింద అర్హులైన కర్షకులో మొత్తం 53 లక్షల మంది బ్యాంకు ఖాతా వివరాలను ఇప్పటికే ఖజానా కార్యాలయంలో సమర్పించింది. వీరికి మొత్తం రూ.6,480 కోట్లు జమ చేయాలంది. ఇప్పటివరకూ 33.70 లక్షల మంది ఖాతాల్లో రూ.3430 కోట్లు జమ అయినట్లు వ్యవసాయశాఖ వర్గాలు చెప్పాయి. ...మిగతా 2లో

ఎస్సై పోస్టుల ఫలితాల వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: పోలీసుశాఖలో ఎస్సై పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ పోలీసు నియామక బోర్డు ప్రకటించింది. సివిల్, ఏఆర్, ఎస్ఏఆర్, టీఎస్ఎస్పీ, ఐటీ విభాగాల్లో ఎస్సై పోస్టులకు, ఫైర్ సర్వీసెస్‌లో స్టేషన్ అధికారి, జైళ్ల శాఖలో డిప్యూటీ జైలర్, సహాయ మార్షల్, ఫింగర్ ప్రింట్ బ్యూరోలో ఏఎస్సై ఉద్యోగాల ఫలితాలను వెల్లడించింది. అన్ని విభాగాల్లోనూ అర్హత పొందిన పురుష, మహిళా అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మొత్తం 1272 ఉద్యోగాల్లో 992 పోస్టులకు పురుషులు, 280 పోస్టులకు మహిళలు ఎంపిక య్యారు. విద్యార్హతలు, రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేశామని బోర్డు చైర్మన్ వి.వి.శ్రీనివాసరావు వెల్లడించారు. ...మిగతా 2లో



కాసులకు ఢోకా లేదు కాలుదూర సందులేదు!

- సొంత కార్యాలయాలకూ నోచుకోని రిజిస్ట్రేషన్ శాఖ

ఈనాడు డిజిటల్ - హైదరాబాద్

సాధారణంగా ఒక కార్యాలయ పరిధిలో రోజూ సగటున 30-50 రిజిస్ట్రేషన్లు జరుగాలి. హెచ్ఎండీఏ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మాత్రం రోజుకు 100-120కిపైగా జరుగుతున్నాయి. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా అన్నీ కలిపి 16 లక్షల రిజిస్ట్రేషన్లు జరుగగా.. అందులో 60 శాతం (సుమారు 10 లక్షలు) హెచ్ఎండీఏ పరిధిలోని 42 కార్యాలయాల్లోనే జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సగటున ఏడాదిలో 2.5 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయి.

ఆదాయం ఘనం.. సేవలు పూజ్యం

ఈ ఏడాది ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4,30,000 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆ సంఖ్య 18 లక్షలకు చేరుతుందని ఉన్నతాధికారుల అంచనా. గతేడు రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం రూ.6,600 కోట్లు. అందులో 80 శాతం (దాదాపు రూ.5000 కోట్లు) హెచ్ఎండీఏ పరిధిలోనే లభించింది. ఇంత ఆదాయం వస్తున్నా హెచ్ఎండీఏ పరిధిలో 6 మాత్రమే సొంత భవనాలు ఉండటం, మిగిలినవి అద్దె భవనాల్లోనే కొనసాగుతుండటం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు కలిపి 1,302 పోస్టులు మంజూరవ్వగా.. ప్రస్తుతం 400కుపైచిలుకు ఖాళీలు ఉన్నాయి. ఒక వైపు రిజిస్ట్రేషన్లు నానాటికీ పెరుగుతుండగా.. సిబ్బంది సంఖ్య తగ్గిపోతూ వస్తోంది. ఈ నేపథ్యంలో వినియోగదారులకు సేవలు అందించడంలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుందని అధికారులే అంగీకరిస్తున్నారు.

'జనం తాకిడి. కూర్చోవడానికి కుర్చీలు కూడా లేక వాళ్లు ప్రదర్శించే అసహనంతో ఒక్కోసారి వేగంగా పని పూర్తి చేయాల్సి వస్తోంది. ఈ హడావుడిలో ఒక్కోసారి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించే సమయం కూడా ఉండటం లేదు' అని కొందరు సబ్ రిజిస్ట్రార్లు చెబుతుండగా.. 'మూడు రోజులు తిరిగితే తప్ప రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడం లేదని... మీసేవాసిబ్బందిని అడిగితే వినియోగదారులు వాపోతున్నారు.

ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరండాలో వినియోగదారుల పడిగాపులు

హెచ్ఎండీఏ (హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ) పరిధిలో 42 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రిజిస్ట్రేషన్లలో 60 శాతం వీటి పరిధిలోనే జరుగుతున్నాయి.

ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, గత ఏడాదిలో రిజిస్టరైన దస్త్రాలు, సిబ్బంది వివరాలు

రాష్ట్రం	సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు	రిజిస్టర్ అయిన దస్త్రాలు (లక్షల్లో)	సిబ్బంది
తమిళనాడు	575	26.00	5,500
మహారాష్ట్ర	507	22.91	2,131
కర్ణాటక	252	19.99	1,677
కేరళ	315	8.78	3,250
ఆంధ్రప్రదేశ్	295	17.60	2,481
తెలంగాణ	141	15.34	1,302

నూతన కార్యాలయాలు అవసరమే

–చిరంజీవులు, ఐజీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ

రాష్ట్రంలో 60 శాతం రిజిస్ట్రేషన్లు హెచ్ఎండీఏ పరిధిలోనే జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బంది తీరిక లేకుండా పనిచేస్తున్నా కొన్ని సందర్భాల్లో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. కొత్తగా 158 మంది పోరుగు సేవల సిబ్బందిని నియమించేందుకు ప్రదుర్తం అంగీకరించింది. ప్రస్తుత పరిస్థితుల్లో హెచ్ఎండీఏ పరిధిలో నూతన కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరమైతే ఉంది.

ఈ వృత్తి అదృశ్యమైతే సంతోషిస్తాను!

ఈనాడు 1869 - 2019 మహాత్ముడి 150వ జయంతి వేడుకలు

1921 ఏప్రిల్ 3న గాంధీజీ కాకినాడ పర్యటనకు వచ్చారు. స్థానికంగా జన్మించినవారు, పైడా వెంకటనారాయణ ఇంటిలో బస చేశారు. ఆయనను కలిసేందుకు తండోపతండాలుగా జనం తరలి వచ్చారు. వారిలో కొందరు దూరంగా ఉండటం చూసి ఆశ్చర్యపోయిన గాంధీజీ అరాటియంగా వారు చేస్తున్నవృత్తి చేసేవారని తెలిసింది. వారి కష్టాలను విన్న గాంధీజీ ఆ తర్వాత జరిగిన రెండు మూడు సభల్లో ఇలా ప్రత్యేకంగా ప్రసంగించారు.

ఆంధ్రదేశంలో నాకొక గొప్ప లోపం కనిపిస్తోంది. కొందరు చేళ్లను నమ్ము చూడటానికి వచ్చారు. వారి వృత్తి గురించి విన్నప్పుడు నా పాదాలకింద భూమి కుంగిపోనారంభించింది. ప్రతి స్త్రీ మన సోదరిగా, తల్లిగా భావించకుండా మన కామ తృప్తి కోసం కొందరిని హేయ వృత్తికే పరిమితం చేసి, వారిని అధోగతిపాలు చేయటం సరికాదు. మన స్వతంత్ర ఉద్యమం పవిత్రమైనది. అందులో హింసకే కాదు, అసత్యాలకు, అధర్మకృత్యాలకు కూడా తావు లేదు. ఐబవంటి మనం స్త్రీలను చేళ్లనంటే ఓ జాతికి, వృత్తికి నిలిపి ఉంచటం ఎంతో విచారకరం. ఆంధ్ర నాయకులందరూ ఈ అవచారాన్ని తుడిపి వేయటానికి సిద్ధం కావాలి. అలాగే చేళ్ల వృత్తిని చేస్తునవారు సైతం రాట్నం చేపట్ట కొద్ది పైసలైనా సంపాదించుకోవాలి. మనం దర్మరాజ్యాన్ని, రామ రాజ్యాన్ని కోరుకున్నట్లయితే జాతీయ పవిత్రతతో పాటు వ్యక్తిగత పవిత్రత కూడా అవసరం. మన రాజ్యానికి పునాది ఆత్మగౌరవం కానీ స్వీయ జోగలాలసత్వం కాదు. ఆంధ్ర దేశంలో చేళ్లవృత్తి అనేది అదృశ్యమైనదని తెలిసిన రోజున నేను ఎంతో సంతోషిస్తాను.

– మహాత్మా గాంధీ

1591 మంది ఉపాధ్యాయుల నియామకం

ఈనాడు, హైదరాబాద్: టీఆర్టీ కౌన్సెలింగ్ మొదటి రోజు శనివారం రాష్ట్రవ్యాప్తంగా 1591 మంది స్కూల్ అసిస్టెంట్లకు నియామక ఉత్తర్వులు అందజేశారు. వారు ఈనెల 15 నుంచి పాఠశాలల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. భాషా పండితులు, పీఈటీల కౌన్సెలింగ్ ఆదివారం జరుగనుంది. కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెడుతున్న వారికి మంత్రి జగదీశ్‌రెడ్డి, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్రం బిల్లుతో జల విధ్వంసం

- రాష్ట్రాలన్నీ ఆ బిల్లును వ్యతిరేకించాలి
- మేగసెసె అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్ వినతి
- తెలంగాణ సీఎం కేసీఆర్‌కు లేఖ
- రాష్ట్రంలో జలవనరుల సంరక్షణకు కితాబు

ఈనాడు, హైదరాబాద్: దేశంలోని జలవనరులపై ఆజమాయిషీకి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని మెగసెసే అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్ ఆరోపించారు. త్వరలో నదీ పరీవాహక యాజమాన్య బిల్లును తేనుందని.. ఈ బిల్లు వల్ల పరీవాహక ప్రాంతాలు విధ్వంసానికి గురవుతాయని, రాష్ట్రాల పరిధిలో ఉండే నీటి వనరులపై హక్కులు కేంద్రానికి సంక్రమిస్తాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను రాష్ట్రాలు వ్యతిరేకించి, రాష్ట్రాల పరిధిలోని జల వనరుల సంరక్షణ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు లేఖ రాశారు. కేంద్రం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రాష్ట్రాల హక్కులను పైఖాళీ చేస్తోందని ఆరోపించారు. తాము ప్రతిపాదిస్తున్న వాటర్ సెక్యూరిటీ బిల్లును బలపర్చాలని ఆయన కేసీఆర్‌ను కోరారు. ఆ బిల్లు వలన రాష్ట్రాల ఆధారాలు, నీటి వనరుల స్వేచ్ఛతకు మార్గం ఏర్పడుతాయని తెలిపారు. రెండురోజులుగా తెలంగాణలో పలు జలవనరులను సందర్శించానని, వాటి సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు బాగున్నాయని కితాబు ఇచ్చారు. నీరు నేది ప్రాథమిక హక్కుల్లో ఒకటని, అందుకే రాష్ట్రాలు వాటర్ సెక్యూరిటీ బిల్లుపై శాసనసభల్లో చట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరుతున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఈ బిల్లుపై దృష్టిసారిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఫిలిప్పీన్స్‌లో భూకంపం

- 51 మందికి గాయాలు

మనీలా: ఫిలిప్పీన్స్‌లోని దక్షిణ ప్రాంతంలో శనివారం సంభవించిన భూకంపం విధ్వంసం సృష్టించింది. ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. పలు గృహాలు, చర్చిలు, భవనాలు దెబ్బతిన్నాయి. 51 మంది గాయపడ్డారు. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.8గా నమోదైంది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున 4.42 గంటలకు ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. మొత్తం ఏడుసార్లు భూమి కంపించిందని స్థానిక అధికారులు వెల్లడించారు. భూకంపం కేంద్రం ఈశాన్య తీర ప్రాంతంలోని మిందనావ్ ద్వీపంలో భూమికి 11.8 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వేస్ సెంటర్ వెల్లడించింది.

ఎస్సై పోస్టుల ఫలితాల వెల్లడి

(ముందటి పేజీ తరువాయి)

ఎస్సై పోస్టుల పరీక్షలకు నిర్వహించిన పీఈటీ పరీక్షలు, తుది రాత పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులు తాము పొందిన మార్కుల వివరాలను వ్యక్తిగత లాగిన్‌లో పొందుపరిచినట్లు వివరించారు. అభ్యర్థుల వ్యక్తిత్వం, పూర్తి స్థాయి పరిశీలన, వైద్య పరీక్షలు, కోర్టు తీర్పులకు లోబడి నియామకాలుంటాయని తెలిపారు. పోస్టులు, రిజర్వేషన్ల వారీగా కటాఫ్ మార్కులను వెబ్‌సైట్లో పొందుపరిచామన్నారు. ఎంపిక జాబితాపై అభ్యర్థులకు సందేహాలుంటే ఈనెల 13 నుంచి 15వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా ఆన్‌లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2 వేలు, మిగతా అభ్యర్థులు రూ.3 వేలు ఫీజు చెల్లించాలన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు వివరణలు వ్యక్తిగతంగా ఆన్‌లైన్లో పంపిస్తామని తెలిపారు.

పోస్టు	ఖాళీలు	పురుషులు	మహిళలు
ఎస్సై సివిల్	710	479	231
ఎస్సై ఏఆర్	275	246	29
ఎస్సై ఎస్ఏఆర్	5	5	-
ఎస్సై టీఎస్ఎస్పీ	175	175	-
ఎస్సై 15వ బెటాలియన్	16	16	-
స్టేషన్‌మాస్టర్ ఆఫీసర్	19	19	-
డిప్యూటీ జైలర్	15	15	-
సహాయ మాత్రాన్స్	2	-	2
ఎస్సై ఐటీ	29	19	10
ఏఎస్సై ఎఫ్‌పీటీ	26	18	8
మొత్తం	1272	992	280

పెన్నా, ఎంబసీ సంస్థలకు ఊరట

- ఈడీ చేపట్టిన ఆస్తుల జప్తు రద్దు
- జగన్ అక్రమాస్తుల కేసుల్లో అప్పీలేట్ అథారిటీ ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: జగన్ అక్రమాస్తుల కేసులో ఎస్‌పీఆర్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదుచేసిన కేసుల్లో పెన్నా సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, పయనీర్ హాలిడే రిసార్ట్స్ లిమిటెడ్, ఎంబసీ ప్రాపర్టీ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, దాని యజమాని జితేంద్ర వీర్వాణీలకు ఊరట లభించింది. ఈడీ చేపట్టిన ఆస్తుల జప్తును అప్పీలేట్ అథారిటీ (ఢిల్లీ) రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అప్పటి వై.ఎస్ ప్రభుత్వం పెన్నా ప్రతాప్‌రెడ్డికి చెందిన పెన్నా సిమెంట్స్‌కు, పయనీర్ హాలిడేకు చేకూర్చిన లబ్ధికి రూ.53 కోట్ల పెట్టుబడులను జగన్ కంపెనీల్లో పెట్టారన్న అభియోగంపై ఈడీ ఆస్తుల జప్తు చేపట్టింది. దీనిపై ప్రత్యక్షంగా అథారిటీ లేవని అప్పీలేట్ అథారిటీ పేర్కొంది. వాణిజ్య వ్యాపార కార్యకలాపాలను ఎక్కువకాలం జప్తులో ఉంచరాదని, వీటిపై ఉద్యోగులు ఆధారపడి ఉంటారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలంది. ఆ మేరకు డిపాజిట్లను స్వీకరించవచ్చుంది. యాడికిలోని 231.09 ఎకరాలను ఈడీ తన వద్ద ఉంచుకోరాదని ఆదేశించింది. జప్త్త విలువ రూ.6.69 కోట్ల పిక్స్‌డ్ డిపాజిట్లను తీసుకుని పయనీర్ హోటల్‌లో జప్త్త చేసిన అంతస్తులను అప్పగించాలంటూ ఈడీని ఆదేశించింది. కోర్టులో కేసు తేలేదాకా జప్త్త కొనసాగుతుందని, ఆస్తులను స్వాధీనం చేసుకోరాదని ఈడీని ఆదేశించింది.

హైదరాబాద్, నందా లుల్లో గృహనిర్మాణ మండలిలో కలిసి ఐదూర గ్రూప్ చేపట్టిన హౌసింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన వ్యవహారంలో జప్త్త చేసిన ఎంబసీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు చెందిన రూ.25.05 కోట్లు, దాని యజమాని జితేంద్ర వీర్వాణీలకు చెందిన రూ.19 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను వాపసు ఇవ్వాలని అప్పీలేట్ అథారిటీ జజీవల ఈడీని ఆదేశించింది.

మిగిలిన వారికి వారంలో రైతు బంధు సొమ్ము

(ముందటి పేజీ తరువాయి)

ప్రస్తుత ఖరీఫ్‌లో 40 లక్షల ఎకరాల్లో పంటలు సాగైనట్లు వ్యవసాయశాఖ వెల్లడించింది. బ్యాంకులు పంట రుణాలు మోగంగా ఇవ్వనందున రైతుబంధు కింద అందుతున్న సొమ్ము విత్తనాలు, ఎరువులు, దుక్కులకు ఉపకరిస్తోంది. దాదాపు 20 లక్షల మంది రైతులకు ఇంకా సాయం అందనందున అందోళన చెందుతున్నారు. ప్రతి గ్రామంలో కొందరు భూతాల్లో సొమ్ము జమ అయి మిగతావారికి రాకపోవడంతో తమ పేర్లు అర్హుల జాబితాల్లో నుంచి తొలగించారా అంటూ అందోళనతో చెందుతున్నారని వ్యవసాయాధికారులు 'ఈనాడు'కు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరి భూతాలో సొమ్ము జమ అవుతుందని వారు చెప్పినా రైతులు కార్యాలయాలకు రావడం ఆగడం లేదు. రాష్ట్రంలో 58 లక్షల మంది రైతులున్నట్లు వ్యవసాయశాఖ సర్వేలో గుర్తించారు. వీరిలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు 55 లక్షల మందికి ఇచ్చినట్లు రెవెన్యూ శాఖ వ్యవసాయశాఖకు సమాచారం ఇచ్చింది. వీరిలో 53 లక్షల మంది వివరాలను ఖజానా కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా అందజేసినట్లు వ్యవసాయశాఖ కమిషనర్ రాహుల్ బొజ్జా 'ఈనాడు'కు చెప్పారు. వచ్చేవారం నుంచి మిగిలిన రైతుల భూతాల్లో సొమ్ము జమకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి తెలిపారు.

ద్విచక్ర వాహనానికి ట్రాలీని బిగించి కూలీలను తీసుకెళ్తున్న రైతు

బైక్ ట్రాలీ..

రెంజల్, సూర్యాపేట: ఒకప్పుడు రైతులు.. కూలీలు, ఎరువులను ఎడ్ల బండిపై తరలించేవారు. కాలక్రమేణా సాగులో యాంత్రీకరణ మొదలైంది. నేడు కూలీలను అద్దె ఆటోలు, ట్రాక్టర్లు మాట్టాడుకుని తరలిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ గ్రామ రైతు బాస్కర్‌రెడ్డి ఈ అద్దెల భారం మోయలేక వినూత్న ఆలోచన చేశారు. 4-8 అడుగుల వెడల్పు, పొడవుతో మినీ ట్రాక్టర్ ట్రాలీని తయారు చేయించుకొని దాన్ని తన ద్విచక్రవాహనానికి బిగించారు. అందులో కూలీలు, ఎరువులను పంట పొలానికి తరలిస్తున్నారు. రూ.20 వేల వ్యయంతో ఈ ట్రాలీని తయారు చేయించారు. అందులో ఎనిమిది మంది కూలీలను నాలుగైదు కిలోమీటర్లు సులువుగా తరలిస్తున్నారు.

నేడు ద్వితీయ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పలితాలను ఆదివారం వెల్లడిస్తామని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. పలితాల విడుదల సమయాన్ని మాత్రం ప్రకటించకపోవడం గమనార్హం. విశ్వసనీయ సమాచారం ప్రకారం సాయంత్రం ఉండొచ్చని తెలిసింది. పలితాలను www.eenadu.net , tsbie.cgg.gov.in తదితర వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చు. మార్చి పరీక్షల పలితాల్లో దొర్లిన సాంకేతిక తప్పులు పునరావృతం కాకుండా పలుమార్లు పలితాలను తనిఖీ చేస్తున్నట్లు సమాచారం.

మామా.. వస్తున్నాం

(ముందటి పేజీ తరువాయి)

ప్రక్రియ ఆదివారం ఉదయం 6.51 గంటలకు ప్రారంభం కానుంది. ఇది నిరంతరాయంగా 20 గంటలపాటు కొనసాగినా తరువాత జీఎస్ఎల్‌వీ-మార్క్3 ఎం1 నింగిలోకి దూసుకెళ్లనుంది. చంద్రయాన్-2 ఉపగ్రహంలో రోవర్, ల్యాండర్, ఆర్బిటర్ అనుసంధానం చేశారు. దీని బరువు 3,447 కిలోలు. ఇందులో ప్రొపెల్లర్ బరువు 1179 కిలోలు. ప్రయోగం జరిగిన అయిదు రోజుల తరువాత భూ నియంత్రిత కక్ష్యలోకి చంద్రయాన-2 ఉపగ్రహం ప్రవేశిస్తోంది. అక్కడ నుంచి 3.5 లక్షల కిలోమీటర్ల దూరం చంద్రుని వైపు పయనించనుంది. సెప్టెంబరు 6,7 తేదీల్లో చంద్రునిపై ల్యాండర్ కాలుమోపే అవకాశం ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు చెప్పారు. ఉపగ్రహం చంద్రుని కక్ష్యకు చేరుకున్న తరువాత ఆర్బిటర్ నుంచి ల్యాండర్ విడిపోయి దక్షిణ ధ్రువం దగ్గరగా దిగనుంది. అందులో నుంచి రోవర్ బయటకొచ్చి 300 నుంచి 400 కిలోమీటర్లు మేర పయనిస్తోంది. అక్కడే 14 రోజులపాటు ఉండి చంద్రుడి ఉపరితలాన్ని వివిధ కోణాల్లో పరిశీలించి డేటా, చిత్రాలను 15 నిమిషాల్లో పంపనుంది. చంద్రయాన్-2 పాజెక్టులో పూర్తి స్వదేశీ పరిజ్ఞానం ఉపయోగించారు. ఇందులో ల్యాండర్‌కు విక్రమ్, రోవర్‌కు ప్రజ్ఞాన్‌గా నామకరణం చేశారు. చంద్రయాన-2 ఉపగ్రహం తయారీకి రూ.603 కోట్లు ఖర్చు చేశారు. అలాగే జీఎస్ఎల్‌వీ-మార్క్3ఎం1 వాహక నౌక రూపకల్పనకు రూ.375 కోట్లు వ్యయం చేశారు.

షార్‌లోని రెండో ప్రయోగ వేదికపై సిద్ధంగా ఉన్న జీఎస్ఎల్‌వీ-మార్క్3 వాహకనౌక

ఇస్రో అధిపతి పూజలు

సూళ్లూరుపేటలోని వెంగాళమ్మ ఆలయంలో అమ్మ వారిని శనివారం ఇస్రో అధిపతి డాక్టర్ శివన్ దర్శించుకున్నారు. చంద్రయాన్-2 ప్రయోగం విజయవంతం కావాలని మొక్కుకున్నారు. అనంతరం ఆయన మాట్టాడుతూ ఆదివారం కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు.

ముప్పన్నెల పతాకం వైపే మొగ్గు

దిల్లీ: చంద్రయాన్-2 వ్యోమనౌక నింగిలోకి పయనమవుతున్న వేళ ట్విటర్ వేదికగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో).. నెటిజన్లకు ఒక ప్రశ్న సంధించింది. 'జాబిల్లి ఉపరితలం మీదకు ఏం తీసుకెళితే బాగుంటుంది' అని అడిగింది. ఎక్కువ మంది భారత త్రివర్ణ పతాకం వైపే మొగ్గారు. భారత భౌగోళిక పటాన్ని తీసుకెళ్లాలని ఓ నెటిజన్ సూచించారు. ఒకవేళ అక్కడ మేడో సంపన్నులైన గ్రహాంతర జీవులు ఉంటే.. మన దేశం ఎక్కడ ఉంటుందన్నది వారికి తెలుస్తుందని పేర్కొన్నారు. భారత్ నుంచి మట్టిని అక్కడికి చేరవేయాలని మరికొందరు కోరారు. అయితే ఇది 'గ్రహ రక్షణ' నిబంధనలకు విరుద్ధమని ఇతరులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఇతర గ్రహాలు, చందమామలను వాటి సహజస్థితిలోనే పరిరక్షించాలని ఆ మార్గదర్శకాలు చెబుతున్నాయి. భూమి మీదున్న సూక్ష్మజీవులతో అవి కలుషితం కాకూడదన్నది వారి ఉద్దేశం. డిజిటల్ జెమెరా, చంద్రయాన-2 కోసం పనిచేసిన శాస్త్రవేత్తల పేర్లు, లాల్‌టాప్ ఇలా పలు వస్తువులను మరికొందరు సూచించారు.

'బసవతారకం'లో 3డీ డిజిటల్ మామోగ్రఫీ యంత్రం ప్రారంభం

హైదరాబాద్, సూర్యాపేట: క్యాన్సర్ బాధితులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బసవతారకం ఆసుపత్రి అత్యాధునిక 3డీ డిజిటల్ మామోగ్రఫీ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీనిని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యుల్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం ప్రారంభించారు. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చి సేవలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తామని ఆయన అన్నారు. మామోగ్రామ్ మొబైల్ క్లినిక్ ద్వారా మారుమూల గ్రామాలకు సైతం ఈ ఆసుపత్రి వైద్య సేవలు విస్తరించాయన్నారు. డా.తులసీదేవి పోలవరపు మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా మిల్లీమీటరు పరిమాణంలోని క్యాన్సర్ కణాలను కూడా కూడా కనిపెట్టవచ్చని తెలిపారు. అత్యంత స్పష్టత ఉన్న చిత్రాలను అందించడమే కాకుండా ఇది తక్కువ రేడియేషన్‌తో పనిచేస్తుందన్నారు. ఇంత అధునాతన యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురావడం దేశంలో ఇదే ప్రథమమని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. నాణ్యమైన పరీక్షలతో పాటు బయాప్సీ, వాక్యుమ్ అసిస్టెడ్ బయాప్సీ వంటి ఎన్నో ఆధునిక సదుపాయాలు ఇందులో ఉన్నాయన్నారు.

గ్రహం అనుగ్రహం

14-7-2019 ఆదివారం

శ్రీ వికారి నామ సంవత్సరం ఉత్తరాయణం
వర్షఋతువు; ఆషాఢ మాసం; శుక్ల పక్షం
త్రయోదశి: రా. 1.12 తదుపరి చతుర్దశి
జ్యేష్ఠ నక్షత్రం: సా. 6.44 తదుపరి మూల
అమృత ఘడియలు: ఉ.9.50 నుంచి 11.27 వరకు
వర్జ్యం: రా.2.58 నుంచి 4.37 వరకు
దుర్ముహూర్తం: సా.4.48 నుంచి 5.40 వరకు
రాహుకాలం: మ. 4.30 నుంచి 6.00 వరకు
సూర్యోదయం: ఉ.5-37; సూర్యాస్తమయం: సా.6.32

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
ఒంగోలు	39.8	29.6
విజయవాడ	39.7	27.6
గుంటూరు	39.4	30.1
నల్గొండ	38.0	25.0
తిరుపతి	38.0	24.4
సూర్యాపేట	36.0	29.0
విశాఖపట్నం	35.8	26.2
రామగుండం	35.4	25.8
ఖమ్మం	35.0	32.0
హైదరాబాద్	34.8	23.3
అదిలాబాద్	34.0	25.7
కరీంనగర్	33.5	26.0
హన్మకొండ	33.0	26.0
నిజామాబాద్	31.4	24.3

State Economy Fame NAGARJUNA సమాచారంతో
APPSC TSPSC Gr-2 NEW BATCH
Demo @ 10 a.m. 14-7-2019
Special Batch ECONOMY
NAGARJUNA STUDY CIRCLE
ASHOK NAGAR, HYDERABAD.
040-27604111 / 9989104111

TET EM TM గురుకుల్ టీచర్స్ PAPER I & II TGT, PGT, PET
FREE DEMO : 14-7-2019 10 AM
సబ్జెక్ట్, లాంగ్వేజ్, జనరల్ స్టడీస్/మెథడాలజీ, ఎడ్యుకేషనల్ థియరీస్ & పెడాగజీ
Gurukul మెథడ్స్, మార్క్స్, టైమింగ్ రీడ్స్, లాంగ్వేజ్ స్కిల్స్, క్లాస్ రూమ్ మేనేజ్‌మెంట్, పెడాగజీ స్కిల్స్, కాన్సెప్టులు, ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయిన స్టడీ మెటీరియల్, టెక్నిక్స్ తెలుగు/ఇంగ్లీషులో క్లాసులు, కాన్సెప్టులతో పాటు టెక్నిక్స్ తెలుగు/ఇంగ్లీషులో క్లాసులు
TET + Gurukul Intensive Batch
బాసర బ్రాంచ్ అడ్మిషన్లు కొనసాగుతున్నవి
8686344155 7674883883

ఫైన్ ఇండియా తరలిన అభ్యర్థులకు
A.P/T.S SI & CONSTABLE LONG TERM (EM/TM)
1. SUPER 80 INTENSIVE BATCH 2. GENERAL BATCH
JULY 18th
Hyd: 9700491314

ఉచిత శిక్షణ SC,ST,BC,EBC,OC అర్హులు/ఆసక్తులు FREE DEMO
గ్రూప్-1,2,3, SI, PC 14 నుంచి JULY at 10 am
TET-1,2+SGT LAST DATE ADMISSIONS 31st July 2019
పరీక్షకు అర్హత సాధించిన ప్రతి విద్యార్థికి Express బ్యాచ్ మరియు ఫైనల్ Intensive Coaching (రోజు తప్పకుండా) జరుగుతుంది. సందేహాలకు వ్యక్తిగతముగా నివృత్తి చేయబడును.
VIJETHA STUDY CIRCLE
DILSUK Opp. Bus Depot: 99088 70999, 90334 60999
KPHB: Above Bank of India: 9848262600

S.I. కానిస్టేబుల్ T/M & E/M
STATE 292 Marks 1st
2019 S.I. ఫలితాలలో ప్రతిభావంతులైన S.I. అభ్యర్థులు కొత్తగా బ్యాచ్ మరియు 300కు పైగా S.I. అభ్యర్థులు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.
HT.No.2001173 Narayanaswamy, Sc Hyderabad, S. Karthik Reddy, St Thulasi (M), Khammam.
HIP హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ దిల్‌సుఖ్‌నగర్, Hyd. 9848262600

SI & కానిస్టేబుల్స్
ఇస్రో, బెదురోళ్లకు S.I. ప్రత్యేకాలాలో యూనిక్ స్టైలుదనం, ఆరు నెలల్లోనే పాఠం మొత్తం 1200 పోస్టులకుగాను కనిపిస్తే 2nd S.I. ఉద్యోగాల కంటిలో ఇంటర్నెట్ పరిధిలో ఉన్నారు
పక్క సుధాకర్ సార్ ఆధ్వర్యంలో
LONG TERM BATCHES 22-7-2019
Separate Batches for TM / EM
యూనిక్ స్టడీ సర్కిల్ ఫోన్ నెం. 9989343607, 9989343607

New Batch Starts on 14th July for
ECET Regular / Backlog Subjects
SUB-ENGG. Regular / Weekend Batches
SAIMEDHA Koti, Hyd. 9246212138

S.I. & కానిస్టేబుల్
ఛత్రపతి 15000 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల
Long Term New Batches : 15-07-2019
State 1st & 2nd Ranks in TSLPRB 2016 Results
Separate Batches for TM/EM
iRise Dilsukhnagar, Hyderabad. 9985999335 9985510325
Adding Real To Your Inner Fire

త్వరలో బాజపాలో పలువురి చేరిక: దత్తాత్రేయ

ఇందూరు సిటీ, నూస్‌టుడే: రాష్ట్రంలో ఇతర పార్టీలకు చెందిన కీలక నేతలు త్వరలో బాజపాలో చేరుతారని కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ తెలిపారు. పార్టీ సభ్యత్వ సమీకరణలో భాగంగా ఆయన శనివారం నిజామాబాద్‌కు వచ్చారు. రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్‌తో పాటు పలువురు ఎంపీలు బాజపాలో చేరుతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు దత్తాత్రేయ ఈ విధంగా స్పందించారు. టీఎస్.. పార్టీ నేతలను కలిసినట్లు సమీరాలం ఉందని, ఇతర నేతలు కూడా తమ నాయకులతో మాట్లాడుతున్నారని వెల్లడించారు. తెరాస నుంచి కూడా వస్తారా? అని అడిగిన ప్రశ్నకు దత్తాత్రేయ బదులిస్తూ.. ఆ పార్టీ నుంచి కూడా పలువురు కమలం పార్టీలో చేరుతున్నారని చెప్పారు. తెలంగాణలో భవిష్యత్తు తమ పార్టీదేనని ఆయన ధీమాగా వ్యాఖ్యానించారు.

భాజపా వైపు సోమారపు చూపు?

గోదావరిఖని, నూస్‌టుడే: రామగుండం మాజీ ఎమ్మెల్యే ఆర్టీసీ మాజీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ బాజపా వైపు అడుగులు వేసే అవకాశాలున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇటీవల తెరాసకు రాజీనామా చేసిన ఆయన నగరపాలక ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. తన మద్దతుదారులను కార్పొరేటర్లుగా బరిలో నిలిపి, వారి విజయానికి కృషి చేస్తానని, ఒకవేళ ప్రత్యక్ష ఎన్నికలైతే స్వయంగా మేయర్ స్థానానికి పోటీ చేస్తానని వెల్లడించారు. అయితే ఏ పార్టీలోకి వెళ్లనున్న, దానిపై స్పష్టత ఇవ్వలేదు. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో బాజపా రాష్ట్ర నాయకత్వం సత్యనారాయణను పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అదివారం ఆ పార్టీ ముఖ్యనేతలు ఆయనతో టీటీ కానున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సత్యనారాయణ బాజపాలో చేరాలనుకుంటే కొన్ని షరతులను ఆ పార్టీ నేతల ముందు ప్రస్తావించే అవకాశం ఉందని అంటున్నారు. వాటిపై కమలనాథులు స్పందించే తీరుపైనే ఆయన చేరిక ఆధారపడి ఉంటుందని పలువురు భావిస్తున్నారు. బాజపా ప్రజాప్రతినిధులు తనను ఆహ్వానిస్తున్నారని, పార్టీలో చేరే విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని సత్యనారాయణ వెల్లడించారు. బాజపా రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని 'నూస్‌టుడే'కు తెలిపారు.

ఎన్నాళ్లు.. ఎన్నేళ్లు..

- 15 సంవత్సరాలైనా పూర్తి కాని దేవాదుల
- ఇప్పటికి ఎత్తిపోసిన నీరు 61 టీఎంసీలే
- మరో రెండు దశలు నిర్మిస్తేనే ఆశించిన ఫలితం
- వచ్చే ఏడాదికైనా పనులు పూర్తయ్యేనా?

ఈనాడు - వరంగల్

తెలంగాణలో పలు జిల్లాలకు నీరివ్వాలనే సదుద్దేశంతో చేపట్టిన పథకం దేవాదుల.. దీని నిర్మాణ పనులు ప్రారంభమై 15 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి కాలేదు. మరో రెండు దశలు పూర్తి కావడానికి గడువు పెంచుకుంటూ వెళ్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్నాయిగూడెం మండలంలో గోదావరి నదిపై ప్రారంభమైన దేవాదుల ప్రాజెక్టు పనులను ఈ నెలతో ముగించాల్సి ఉన్నా, పనులు పూర్తికాక ప్యాకేజీల వారీగా గడువును 2020 మార్చి వరకు తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనుల తీరును పరిశీలిస్తే మరో ఏడాదైనా పూర్తయ్యేలా కనిపించడం లేదు.

రెట్టింపైన అంచనా వ్యయం

ఉమ్మడి వరంగల్‌లో పాటు, మెదక్, కరీంనగర్, నల్గొండ ప్రాంతాలకు సాగు నీరిచ్చే ఆత్యంత కీలకమైన దేవాదుల ఎత్తిపోతల రూ.6016 కోట్ల అంచనా వ్యయంతో మొదలుపెట్టినప్పటికీ పనుల నత్తనడక కారణంగా రెండోసారి అంచనాలను 2010లో రూ.9427 కోట్లుగా నిర్ణయించారు. ఇప్పుడు అంచనా వ్యయం ఏకంగా రూ.13,445 కోట్లకు పెరిగింది. దేవాదుల ఎత్తిపోతల ద్వారా 38 టీఎంసీల

దేవాదుల ఇన్‌టేక్ వెల్

నీటిని ఏడాదిలో ఎత్తిపోయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2008లో ప్రాజెక్టు ప్రారంభమైనప్పటి నుంచి గతేడాది వరకు ఎత్తిపోసింది 61.92 టీఎంసీలు మాత్రమే. ఏడాదికి 38 టీఎంసీల నీటిని ఎత్తిపోయాలి కాగా, 2018లో గరిష్ఠంగా 10.478 టీఎంసీలు ఎత్తిపోశారు. తుపాకులగూడెం వద్ద బ్యారేజి నిర్మాణాన్ని ప్రారంభించి మొత్తం 60 టీఎంసీల నీటిని ఎత్తిపోయాలని లక్ష్యం నిర్దేశించినా, పనులే పుంగోగతి లేదు. దేవాదుల ప్రాజెక్టులో కేవలం మొదటిదశ ద్వారా మాత్రమే నీరందుతోంది. ఈ ప్రాజెక్టును నల్గొండ ప్రభావిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం అందించే సత్వర సాగునీటి ప్రయోజన పథకం కింద చేర్చడంతో 25 శాతం నిధులు కేంద్రం నుంచి అందాయి. దీనికితోడ ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.1700 కోట్లు వచ్చాయి. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో నిధులకు కొరత లేదు. అసలు సమస్యల్లా భూసేకరణలో జాప్యమే.

కదలని కీలక దశల పనులు

ప్రాజెక్టులో ప్రధానంగా మూడు దశలు ఉన్నాయి. తొలి దశలో 5.18 టీఎంసీల నీరుతో 77,700 ఎకరాల ఆయకట్టు సాగు చేయాలనే లక్ష్యం దాదాపు నెరవేరింది. రెండో దశ కింద 7.25 టీఎంసీల నీటితో 1.79 లక్షల ఎకరాలు సాగు యోగ్యం కావాల్సి ఉంది. మూడో దశలో 25.75 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 2,41,000 ఎకరాలకు సాగునీటిని అందించాలనేది లక్ష్యం. కీలకమైన రెండు, మూడు దశల్లోని పనులు నెమ్మదించాయి. మొత్తంగా 31,170 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, ఇంకా 3500 ఎకరాల భూసేకరణ మిగిలే ఉంది. ప్రధాన కాలువల నిర్మాణం పూర్తయినా పీడర్ కాలువ, డిస్ట్రిబ్యూటరీ, వంట కాల్వల నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. దేవాదుల ప్రాజెక్టు మూడో దశ కింద చేపడుతున్న సొరంగం పనుల గడువును 2020 మార్చి వరకు పొడిగించారు. సొరంగం మొత్తం 49 కిలోమీటర్ల పొడవు కాగా, ఇంకా 6 కిలోమీటర్ల పనులు మిగిలే ఉన్నాయి.

వచ్చే ఏడాది జులై వరకు పూర్తి

మూడో ప్యాకేజీలోని సొరంగం తవ్వకంలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో పనులు కొంత ఆలస్యమవుతున్నాయి. మరో 3,500 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉంది. మొత్తంగా వచ్చే ఏడాది జులై వరకు దేవాదుల అన్ని దశల్లోని ప్యాకేజీలను పూర్తి చేసి, నీటిని అందిస్తాం.

– ఇంగారయ్య, ముఖ్య ఇంజినీరు, దేవాదుల ఎత్తిపోతల

పేరు: జె.వెంకట్రావు దేవాదుల ప్రాజెక్టు
ప్రారంభం: 2004వ సంవత్సరం
తుది గడువు: జులై 31 2019
తీసుకున్న గడువు: మార్చి 31 2020 వరకు
పనుల పూర్తి అంచనా: మరో ఏడాది

లోక్ అదాలత్‌లలో 29వేల కేసుల పరిష్కారం

ఈనాడు, హైదరాబాద్: జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా 29 వేలకు పైగా కేసులు పరిష్కారమ య్యాయి. ప్రాథమిక విచారణ దశలో 16,793 కేసులుండగా, కోర్టులో పెండింగ్‌లో ఉన్న 12,234 కేసులు పరిష్కారమయ్యాయి. మొత్తం రూ.40.73కోట్ల పరిహారం కక్షిదారులకు అందినట్లు రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సంతోష్‌రెడ్డి తెలిపారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సంజయ్‌కుమార్, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి సలహాలతో లోక్‌అదాలత్ నిర్వహించామన్నారు.

స్వైన్‌ఫ్లూ నిరోధానికి చర్యలేంటి?

- కేంద్ర మార్గదర్శకాల అమలు తీరు చెప్పండి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: స్వైన్‌ఫ్లూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు తక్షణ ఏర్పాట్లు ఏమిటో చెప్పాలంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యాధుల నివారణకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల అమలు తీరుపై ఆగస్టు 2వ తేదీ లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా స్వైన్‌ఫ్లూ, డెంగ్యూకు సంబంధించి సరైన వైద్య చికిత్స అందడంలేదని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు లేవని న్యాయవాది రాపోలు భాస్కర్ రాసిన లేఖను సుమోటో ప్రజాప్రయోజన వ్యాజ్యంగా హైకోర్టు స్వీకరించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్. చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి ఓ నివేదికను హైకోర్టుకు సమర్పించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించడానికి రాష్ట్రం ముంబైకి 2 కేంద్రాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. స్వైన్‌ఫ్లూను గుర్తించే స్థితిలో వైద్యులు, ప్రజలు లేరని, దీనివల్ల ప్రజలు మృత్యువాతపడుతున్నారని తెలిపారు. ప్రైవేటు డాక్టర్లకు కూడా ఏ జబ్బుకు ఎలాంటి లక్షణాలు ఉంటాయో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంజాబ్ వంటి కొన్ని రాష్ట్రాలు సూక్ష్మవ్యూహం ప్రణాళిక తయారు చేసి మలేరియా రాకుండా చూశాయని, అలాంటి విధానాలైనా ఇక్కడ అవసరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నివేదికను పరిశీలించిన ధర్మాసనం వర్షాకాలం ప్రారంభంలో కాస్త జాగ్రత్త జరిగిందని, ఇది ప్రారంభం కాకముందే స్వైన్‌ఫ్లూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు వేటిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోర్టులకు నివేదికలతో సరిపెట్టకుండా కార్యాచరణ చేపట్టాలని సూచించింది. రుతుపవనాలు వచ్చాక ఇలాంటి వ్యాధుల నిరోధానికి తక్షణం చర్యలు తీసుకోవడానికి ఎలాంటి ఏర్పాట్లున్నాయో చెప్పాలంటూ విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది.

ఉరి శిక్షను రద్దు చేయం

- కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి

అమీర్‌పేట, నూస్‌టుడే: దేశంలో ఉరి శిక్షను రద్దు చేయాలనే కాంగ్రెస్ డిమాండ్‌ను పట్టించుకోబోమని, తీవ్ర నేరాల్లో నిందితులకు ఉరిశిక్ష సరైందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ సనత్‌నగర్ నియోజకవర్గం అమీర్‌పేట డివిజన్‌లోని కుమ్మరిబస్తీలో శనివారం ఆయన స్థానికులతో సమావేశమయ్యారు. భాజపా సనత్‌నగర్ నియోజకవర్గం కన్వీనర్ కాసాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలను అరికట్టాలని స్థానిక మహిళలు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఆయన మాట్లాడుతూ.. అత్యంత దారుణమైన నేరాలకు పాల్పడేవారికి ఉరి శిక్ష సరైనదేనన్నారు. ఈ విషయంపై వచ్చే శుక్రవారం పార్లమెంట్‌లో తాను సమాధానం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఉరి శిక్షను అమలు చేయడంలో దాలా సమయం పడుతుండటంతో కేసులను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారులు, మహిళల సంక్షేమానికి అవసరమైతే కొత్త చట్టాలను చేస్తామన్నారు. జమ్ముకశ్మీర్ తదితర సమస్యల పరిష్కారానికి చట్టాల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయన్నారు. ఆయుష్మాన్‌భవ పథకం ద్వారా పేద కుటుంబాలకు రూ.5లక్షల వరకు వైద్య సేవలందించే అవకాశం ఉన్నా.. తెలంగాణ ప్రభుత్వం మాకాలద్దుతోందన్నారు. భాజపా క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ బూర్గుల శ్యామ్‌సుందర్, మైనారిటీ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.ఎస్.లాయక్ అలీ, రాష్ట్ర నాయకులు వై.నర్సింగ్‌రావు, సరళ పాల్గొన్నారు.

మహిళల సమస్యలు వింటున్న కిషన్‌రెడ్డి

'పుర'పోరు తర్వాతే పదవుల పండగ

- సీఎం కేసీఆర్ యోచన
- నేతల పనితీరుపై ఆరా

ఈనాడు, హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికలు, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వంటివి ముగిశాక వచ్చే నెల 15 తర్వాత నియమిత పదవులను భర్తీ చేయాలని తెరాస అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థల ఛైర్మన్లు, మానవ హక్కుల సంఘం, మహిళా కమిషన్, బాలల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్లు తదితర నియమిత పదవులు 40 వరకు ఖాళీగా ఉన్నాయి. దేవాలయ కమిటీలను నియమించాలి. వీటి కోసం తెరాసలో భారీఎత్తున పోటీ ఉంది. ఇప్పటికే కొందరు నేతలు సీఎంను అభ్యర్థించారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు వినతిపత్రాలు ఇస్తున్నారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టికెట్లను ఆశించి పొందలేకపోయిన వారు, ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినవారు సైతం నియమిత పదవులపై ఆశతో ఉన్నారు. ఇటీవల పార్టీ పరిశీలన, విశ్లేషణ విభాగం కోసం ఎంపికలు చేపట్టగా దాదాపు వంద మందికి పైగా పోటీ పడ్డారు.

ఇవి పూర్తయ్యాకే....

రాష్ట్రంలో ప్రస్తుతం తెరాస సభ్యత్వ నమోదు నడుస్తోంది. తర్వాత పార్టీ గ్రామ, డివిజన్, మండల కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆగస్టు మొదటివారంలో పురపాలక ఎన్నికలు జరగనున్నాయి. ఆగస్టు 15 నాటికి ఎన్నికలు ముగిసే అవకాశం ఉంది. ఇవన్నీ పూర్తయిన తర్వాత పార్టీ అధినేత కేసీఆర్ నియమిత పదవులపై దృష్టి సారించనున్నారని తెలుస్తోంది. పార్టీ నేతలు ఎవరేలా పనిచేస్తున్నారనే దానిపై అధిష్ఠానం దృష్టి సారించింది.

అచితూచి అవకాశం

నియమిత పదవుల్లో సీఎం అచితూచి అవకాశాలు ఇవ్వనున్నారని తెలిసింది. వివిధ ఎన్నికలు, సభ్యత్వ నమోదులో కష్టపడి పనిచేసిన వారిని ఎంపిక చేసే వీలుంది. వివిధ అంశాల్లో తమ విధులను సరిగా నిర్వర్తించని వారిపై సీఎం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇద్దరు ప్రభుత్వ సలహాదారులకు మళ్లీ కొనసాగించే అవకాశం ఇవ్వని విషయం తెలిసింది. కొందరు కార్పొరేషన్ ఛైర్మన్లకు సైతం పొడిగింపు ఇవ్వకూడదని భావిస్తున్నట్టు తెలిసింది.

త్రిపుర స్థానిక ఎన్నికల్లో 85 శాతం ఏకగ్రీవాలే

అగర్తల: త్రిపుర స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు 85 శాతం స్థానాలు ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవమయ్యాయి. ఆ స్థానాలన్నీ టిపీ బాజపా కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీ, జిల్లాపరిషత్, పంచాయతీ సమితిల్లోని మొత్తం 6646 సీట్లకుగాను 5,652 స్థానాల్లో కమలంగుర్తే దక్కించుకున్నారు. అయితే, తమ అభ్యర్థులను అధికార బాజపా నేతలు బెదిరించి పోటీ నుంచి తప్పించారని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. మిగిలిన స్థానాలకు ఈ నెల 27న పోలింగ్ జరగనుంది.

Admission Guidence for
MBBS
U.P. SECOND ROUND COUNSELING
REGISTRATION STARTS ON 15.07.19 TO 19.07.19
LOW SCORE / LOW PACKAGE
9515926206/8466696378

ADMISSION GUIDANCE
MBBS
IN UTTARPRADESH
LOW PACKAGE WITH
100% SEAT ASSISTANCE IN BEST COLLEGES
LIMITED SEATS AVAILABLE
Last Date: 18-07-2019
FREE COUNSELING & REGISTRATIONS
79970 18709
99492 06020

Bhoj Reddy Engineering College for Women
Vinaynagar, Santoshnagar Crossroads, Saidabad, Hyderabad - 500 059, Telangana
Admissions to all Management Seats in
B Tech Courses: CSE-36, ECE-54, EEE-18, IT-36
based purely on JEE (Main) Rank, EAMCET Rank & Intermediate (10+2) Marks
No donation, No capitation fee, No broker commission. Only fee fixed by government
Application form and detailed notification may be obtained from the college free of cost or may be downloaded from www.brecw.ac.in.
Applications must be submitted in college office by 5 pm on 17th July 2019

VIGNAN Institute of Pharmaceutical Sciences
EAMCET CODE: VGNP
Approved by AICTE & Pharmacy Council of India-New Delhi & Affiliated to JNTU Hyderabad
Deshmukhi, Yadadri, Bhuvanagiri (Dt), Hyd, T.S.
Admissions To "B" Category Seats (2019-20)

VGNP Vignan Institute of Pharmaceutical Sciences	B.Pharm	B.Pharm
	Intake	60
	'B' Cat	18

Separate application forms and Instructions to candidates can be downloaded from the college website: www.vignanpharmacy.com/eat (or VGNP (Fee Rs. 55,000/-) Filed - in - application form along with copies of relevant certificates and registration Fee Rs. 2000/- (Not refundable) by D.D can be submitted in person in the college on any working day between 11 am to 4pm on or before 25-07-2019.
Admissions will be made as per the orders of Telangana Govt.
Help Line: 98663 99736

Bojjam Narasimhulu Pharmacy College for Women
Vinaynagar, Santoshnagar Crossroads, Saidabad, Hyderabad – 500 059, Telangana
Admissions to all Management Seats in
B Pharmacy – 22 Seats
based purely on TSEAMCET Rank & Intermediate (10+2) Marks
(No Donation, No Capitation Fee, No Development Fund)
Application form and detailed notification may be obtained from the college free of cost or downloaded from college website www.bnpcw.ac.in.
Applications must be submitted by 5 pm on or before 23rd July 2019.

Hyderabad Karnataka Education Society's
Dr. Maalakaraddy, Homoeopathic Medical College & Hospital, Kalaburagi(Gulbarga)-585105. Karnataka.
Applications are invited for Ist BHMS Admissions for Management & NRI Quota Seats 2019-20 in fixed format Available in Website
ELIGIBILITY: NEET QUALIFIED.
Selection on the basis of Merit Last date for submission of Application on or before 29th July-2019 By mail or Post
For Details Contact : 9008439939, 9448128400
Website: hmp.hkes.edu.in, E-Mail:hkeshmcglb@gmail.com / principaldmhmck@hkes.edu.in
President, H.K.E. Society, Kalaburagi.

NBA CSE & ECE
VIGNAN'S
Institute of Management & Technology for Women
EAMCET CODE: VMTW
Approved by AICTE, New Delhi & Affiliated to JNTU Hyderabad
Kondapur (Village), Ghatkesar (Mandal), Medchal (Dist) - 501 301
Admissions To "B" Category Seats (2019-20)

B.TECH	CSE	ECE	IT
INTAKE	180	120	60
" B" CAT	54	36	18

Application form can be downloaded from http://www.vmtw.in/bseats.php The applicants may directly fill the form and submit it on-line. Alternately the form can be downloaded and submitted in person. All applicants shall pay Rs. 2000/- (Non-Refundable) in the form of DD drawn in favor of Vignan institute of management and technology for women payable at Hyderabad along with copies of relevant certificates on or before 25-07-2019 during 11A.M. to 4P.M. The tuition fee is Rs. 70,000/-.
Admissions will be made as per the orders of Telangana Govt.
Help Line: 9652 910002/3

డిస్కంలకే సౌర విద్యుత్తు బాధ్యత

- కేంద్రం యోచన
- ఇంతకాలం టీఎస్ రెడ్కో నిర్వహణ
- సంస్థలు, ప్రభుత్వ భవనాలకిక రాయితీలు లేనట్టే
- త్వరలో కేంద్రం ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్ : ఇళ్లు, కార్యాలయాల భవనాలపై (రూఫ్‌టాప్) సౌరవిద్యుత్ పథకం అమలు బాధ్యత లను ఈ ఏడాది నుంచి దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇంతకాలం ఈ పథకం కింద ఇచ్చే రాయితీల కోసం తెలంగాణ రాష్ట్ర ఫునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో)కు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ ఏడాది డిస్కంల ద్వారా దరఖాస్తులు తీసుకుని రాయితీలు ఇవ్వాలని కేంద్రం యోచిస్తోంది. దీనిపై త్వరలో స్పష్టమైన మార్గదర్శకాలు రానున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. మే 15 నుంచి ఈ పథకం కింద రాయితీల పంపిణీ జరగడం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి రాయితీలు ఎంత ఇస్తారనేది కేంద్రం ఇంకా నిర్ణయించలేదు. ప్రభుత్వ భవనాలు, సంస్థల భవనాలపై ఏర్పాటు చేసే సౌరవిద్యుత్ పలకాలకు రాయితీలను ఈ ఏడాది నుంచి కేంద్రం పూర్తిగా నిలిపివేసింది. వీటిని పునరుద్ధరించాలని ఇటీవల తెలంగాణ ఇంధన శాఖ కేంద్ర ప్రభుత్వాన్ని తాజాగా కోరింది. ఇందుకు కేంద్రం సానుకూలంగా స్పందించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సౌరవిద్యుత్‌ను ఏర్పాటుచేసుకునే ప్రభుత్వ శాఖల కోసం టీఎస్ రెడ్కో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇళ్ల కిలోవాట్ సౌరవిద్యుత్తు ఉత్పత్తికి సౌర పలకాలను ఏర్పాటు చేయడానికి ప్రైవేటు కంపెనీలు ఎంత మొత్తం ఆశిస్తున్నాయో తెలుసుకునేందుకు టెండర్లు పిలిచేందుకు టీఎస్ రెడ్కో ఏర్పాట్లు చేస్తోంది.

పెట్టుబడి లేకుండా...

ప్రభుత్వ సంస్థల భవనాలపై ఏర్పాటుచేసే సౌరవిద్యుత్‌కు రాయితీలు లేనందువల్ల రెండు విధానాల్లో ఈ పలకాలు ఏర్పాటు చేసేందుకు టీఎస్‌రెడ్కో టెండర్లు పిలవనుంది. ప్రభుత్వ సంస్థ నేరుగా సొంతంగా వ్యయం భరిస్తే ప్రైవేటు కంపెనీ ఈ పలకాలను ఏర్పాటుచేస్తుంది. ఒకవేళ అప్పుడికప్పుడు వ్యయం భరించడానికి ప్రభుత్వ సంస్థల వద్ద నిధులు లేకపోతే సౌర పలకాల సంస్థలే పూర్తి ఉచితంగా పలకాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇలా ఏర్పాటుచేసే రూఫ్‌టాప్ సౌరపలకాలకు కిలోవాట్‌కు ఎంత వ్యయం అవుతుందో తెలియడానికి టెండర్లు పిలుస్తున్నట్లు రెడ్కో వివరించింది. మరోవైపు సొంతంగా వ్యయం భరించలేని ప్రభుత్వ సంస్థల భవనాలపై పలకాలను ప్రైవేటు కంపెనీలు సొంత ఖర్చుతో ఏర్పాటుచేస్తే.. అక్కడ ఉత్పత్తి చేసే సౌరవిద్యుత్‌కు యూనిట్‌కు ఎంత దర(ధార్లీ) తీసుకుంటారో తెలుపుతూ ఆ సంస్థలు టెండర్లు దాఖలు చేయాలి. ఇలా టెండరులో తెలిపిన యూనిట్ ధర పాతికేళ్ల పాటు మారదు. అదే దరకి ఈ సౌరవిద్యుత్‌ను ఆ ప్రభుత్వ సంస్థకు ప్రైవేటు కంపెనీ ఇస్తుంది. దీనివల్ల విద్యుత్ ఛార్జీలు పెరుగుతూనే వెంట వెంట ఉండదు. పైగా యూనిట్ సౌరవిద్యుత్ రూ.3 నుంచి 4 వరకే వచ్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం సాధారణ కరెంటు బిల్లు నెలవారీ వినియోగం 500 యూనిట్లకు దాటితే యూనిట్‌కు రూ.10 వరకూ చెల్లించాల్సి వస్తోంది. ఈ ధరల వల్ల కరెంటు బిల్లులు భారీగా పెరిగిపోయి డిస్కంలకు ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించలేక పోతున్నాయి. అత్యధిక ప్రభుత్వ కార్యాలయాల సగటు నెలవారీ వినియోగం 500 యూనిట్లకు పైనే ఉంటోంది. రూఫ్‌టాప్ సౌరవిద్యుత్ ఏర్పాటు చేసుకుంటే వాటి కరెంటు ఛార్జీలు సగానికి సగం తగ్గుతాయని రెడ్కో వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.. ఇప్పటికే ఇలా ఏర్పాటుచేసుకున్న కొన్ని ప్రభుత్వ భవనాలకు కరెంటు బిల్లు ఏటా రూ. లక్షల్లో ఆదా అవుతోంది.

వ్యక్తిగత సమాచార భద్రతకు చిప్ పాస్‌పోర్ట్‌లు

అమీర్‌పేట, నూస్‌టుడే: పాస్‌పోర్ట్‌లలో పొందుపరిచే వ్యక్తిగత సమాచార భద్రతకు ఇక నుంచి చిప్ పాస్‌పోర్ట్ (ఈ-పాస్‌పోర్ట్)లను జారీ చేయనున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడించారు. బేగంపేటలోని సేవాకేంద్రంలో పాత్రికేయుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మేళాను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ఏడాది లేదా వచ్చే ఏడాది ప్రమాణాల్లోనే చిప్ పాస్‌పోర్ట్‌ల జారీ ప్రక్రియ మొదలవుతుందన్నారు. అంతర్జాలంలో నకిలీ వెబ్‌సైట్లు పుట్టుకొస్తున్నాయని పేటీపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సాధారణ పాస్‌పోర్ట్ జారీకి రూ.1500, తత్కాల్‌కి రూ.3500లను ఛార్జీ వసూళ్లామని, నకిలీ వెబ్‌సైట్లలో సాధారణ పాస్‌పోర్ట్‌కు రూ.4 నుంచి రూ.5వేలు వసూలు చేస్తున్నారన్నారు. నకిలీ వెబ్‌సైట్లలో పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే వారి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే అవకాశం ఉందన్నారు. ప్రవాసుల పాస్‌పోర్ట్‌ల వ్యవహారాలపై తమకు హిర్యాదులందుతున్నాయన్నారు. విదేశాల్లో భర్త చేతుల్లో హింసకు గురవుతున్న మహిళలు, వారి తరఫు బంధువుల నుంచి ఎక్కువగా హిర్యాదులు వస్తున్నాయన్నారు. కేసులు నమోదై, ఎఫ్‌ఐఆర్‌లతో వచ్చేవారి హిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తూ, సిరిసిల్ల పాస్‌పోర్ట్‌లను సస్పెండ్‌చేస్తున్నామని చెప్పారు. అభ్యర్థులంతా జిల్లా పాస్‌పోర్ట్ అధికారి బందుభూషణ్ లింక, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు వేణుగోపాలనాయుడు పాల్గొన్నారు.

విమానం ఆలస్యం.. ప్రయాణికుల ఆగ్రహం

దిల్లీ: ముంబయి నుంచి దుర్గాపూర్ వెళ్లాల్సి ఉన్న స్పైస్‌జెట్ విమానం ఆలస్యం కావడంతో ప్రయాణికులు శనివారం ఉదయం ఆగ్రహం వ్యక్తం చేయడం తీవ్ర గందరగోళానికి కారణమైంది. వాస్తవానికి శుక్రవారం ఉదయం 7.45 గంటలకు ముంబయి- దుర్గాపూర్ సర్వీసు రద్దయిపోయిన నేపథ్యంలో ఆ ప్రయాణికులను కూడా శనివారం వెళ్లే విమానంలోకి చేడుస్తుండటంతో గందరగోళం మరింత తీవ్రమైంది. సాంకేతిక లోపం పేరుతో తరచూ విమాన సర్వీసులు ఆలస్యం అవుతున్నాయనీ.. ఇది అసౌకర్యానికి కారణమవుతోందని పేర్కొంటూ ఓ ప్రయాణికుడు ట్వీట్ చేశాడు. స్పైస్‌జెట్‌పై తగిన చర్యలు చేపట్టాలంటూ సంబంధిత అధికారులను అభ్యర్థించారు. శనివారం తెల్లవారుజామున దిల్లీ విమానాశ్రయంలోని ఓ వాష్‌రూంలో పడి ఉన్న పాస్‌బుక్ కాస్పు భయాందోళనలకు కారణమైంది. బాంబు కావచ్చన్న అనుమానంతో నిపుణుల బృందం వచ్చి పరిశీలించగా అది ఓ కిలో బరువున్న బంగారం బిస్కెట్ అని తేలింది. దానిని కస్టమ్స్

ఈనాడు

అమ్మ కడుపు చల్లగా...

తల్లి వరసయ్యే పెద్దమ్మ, పిన్నమ్మ సరే- తోడబుట్టిన చెల్లెల్ని తనకు పిల్లనిచ్చిన అత్తగారినీ సైతం చెల్లెమ్మ, అత్తమ్మ అని పిలవడం జాతీయతకు చెందిన గొప్ప సంస్కార విశేషం. అంతెందుకు, అపరిచితురాలిని సైతం ఆప్యాయంగా పలకరించాలంటే తెలుగువాడి నోట తోసుకొచ్చే మాట- అమ్మా అని! ఆ పదం ఆత్మీయతకు చిరునామా. ఉదాత్తతకు శాశ్వత బీమా. పరాయి స్త్రీలు ఎదురైతే ప్రహస్తుడికే అక్కో, చెల్లెలో కాదు, అమ్మ గుర్తొస్తుంది. 'కన్యదాయికి అన్యకాంతలను అడ్డంపైన మాతృభావన నేనే మరలిపోయేవాడు' అంది భాగవతం- అమ్మడి అందరికన్నా పైస్థాయి కనుక. 'ఇతరులే దైవములెందరున్న జననీ! ఏపాటి నీ ముందటన్' అంటోంది అవధాన కవిత. 'మాతృదేవోభవ' అంది భారతీయత. 'భగవంతుడు అన్నిచోట్లా ఉండే వీలులేక తనకు బదులుగా అమ్మలను సృష్టించాడు' అంది ఆర్ష సామెత. 'ఈ దేశాన్ని దృష్టిలో పెట్టుకొని చూస్తే నాకు అద్దిరే స్త్రీలు కనపడుతున్నారు' అన్నారో సందర్భంలో కృష్ణశాస్త్రి. 'ఒకరు రవీంద్రనాథ్ టాగూర్, రెండోవారు మదనమోహన మాలవీయ' అంటూ శ్రోతలను అయోమయానికి గురిచేశారు. అదేమంటే, 'ఈ దేశానికి విద్యాబుద్ధులు నేర్పించేది, ఈ జాతి సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించేదీ స్త్రీలేగా' అన్నారాయన తేలిగ్గా. చమత్కారంతో మన దృష్టిని ఆకట్టుకొని, స్త్రీ ఔన్నత్యాన్ని అరుంధతీ నక్షత్రం స్థాయిలో వేలెత్తి చూపాలని ఆయన ఆలోచన. ఆయన భావనలో స్త్రీ అంటే- అమ్మ! అమ్మంటే వ్యక్తి కానే కాదు- ఇంటి మర్యాద, జాతి సంప్రదాయం, దేశ పరంపర. 'సంతతి తను బాధించిన, సుంతయు శపియింపబోర సురుచిర దయతో' అక్కున చేర్చుకోవడం అమ్మదనం. ఈ జీవలక్షణాన్నే సమీక్షిస్తూ శంకర భగవత్పాదులు 'దుర్మార్గులైన పుత్రులు ఉంటారే గాని, లోకంలో దుర్మార్గులైన తల్లులు ఉండరు' అని తీర్పు చెప్పారు- 'అపరాధ క్షమాపణ స్తోత్రం'లో.

చిన్నప్పుడు తినకుండా శ్రమపెట్టినా, పెద్దయ్యాక పెట్టకుండా హింసపెట్టినా పల్లెత్తు మాట అనదు తల్లి. ఎవరినీ అనవన్నకోపోవడం అమ్మ లక్షణం అన్నాడు పోతన. కృష్ణుడి ఆగడాలు భరించలేక గోపాంగనలు యశోదమ్మకు పిర్యాదు చేశారు. 'ఓయమ్మ! నీ కుమారుడు మా ఇండ్లను పాలు పెరుగు మనసీడమ్మా, పోయెదము ఎఱ్ఱడికైనను' అంటూ తగాదాకొచ్చారు. యశోద ఊరుకుంటుందా! 'అన్యమెరుగడు తనయంత అడుచుండు మంచిదాడేతడు ఎగ్గులు మానరమ్మ' అంటూ వారిపైనే రుసరుసలాడింది. ద్వాపరయుగం నాటి యశోద దాకా ఎందుకు? ఈ రోజుల్లో నాన్నలు కోప్పడుతుంటే వారించేది, పిల్లలపై ఈగ వాలకుండా చూసుకొనేది- అమ్మలేగా! వాళ్ల్లుం అమ్మల జీవలక్షణం. వళ్లం అంటే లేగదూడ. పుట్టుగానే దేహమంతటా మావి అలముకొని జుగుప్సావహంగా ఉంటుంది. ఆ మకిలి అంతటినీ గోమాత తన నాలుకతో స్వయంగా శుభ్రం చేస్తుంది. వళ్లం మీద గోవు చూపించే కరుణ రసార్ద్రమైన గుండెతడినే వాళ్ల్లయ్యం అంటారు. 'దివిని అమృతము కలదో లేదో తెల్పజాల! అమ్మభజనను మాటకు ఇలను అర్థమె అమ్మ' అన్న కవిసాక్ష్య ప్రత్యక్షర సత్యం. 'అమ్మ పదమునందు అమరియుండును సుమ్ము దివిని భువిని లేని తియ్యదనము' అన్నది నండూరి రామకృష్ణమాచార్యుల మాట మాత్రమే కాదు, బిడ్డలందరి మనసులోని తేనె ఊట. ఈ లోకంలో తల్లిని తూచగా గాలుగు ధాన్యదనమ్ములు లేనె లేవు' అని కవులు తీర్మానించింది అందుకే! అమ్మంటే గర్భకుహరపు కారుచీకట్లలో భరోసా దీపం; పెరిగే వయసులో ఆసరాకు ఆత్మీయతకు నిలువెత్తు రూపం. 'నాస్తి మాతృ సమప్రియా' అని భారతం శాంతిపర్వంలో వ్యాసమహర్షి చెప్పిన మాట దానికి అక్షరరూపం. 'త్యాగ యోగమునకు యాచఱ్గత్తులో మాతకన్న గొప్ప మాట లేదు' అంటే, అమ్మ మనిషి కాదు... దైవం!

రెండు పెదవులు కలిసినప్పుడు తీపిగా ఎప్పుడనిపిస్తుందంటే 'అమ్మా' అని పిలిచినప్పుడు! శివసాగర్ వంటి విప్లవకవి నోట సైతం 'నెలబాలుని చనుబాలతో పెంచి పెద్ద చేసినావు... అమ్మా! నాకు కన్నందుకు విప్లవాభివందనాలు' అంటూ భావతీవ్రతతోపాటు మార్దవాన్ని సైతం తనలో కలగలుపుకోవడం ఆ పదానికి మాత్రమే సాధ్యం. 'కవిత్వానికి అలంబనే అమ్మ' అనేది చాలామంది కవుల భావన. 'పుణ్యముల తల్లి! నీ పాలపుష్ట కతన కవన బాలిక నా జిహ్వా నవతరించె' అన్నారు మహాకవి జాషువా తన 'కన్నతల్లి' ఖండకావ్యంలో. ఉప్పుమూటలా బిడ్డను వీపున మోస్తూ- ముంగిట తెల్లని ముగ్గులు వేస్తూ- ఏడేళ్లో తీయని కూనిరాగాలు తీస్తూ అమ్మలు నేర్పే అఖిరుచులేగా 'పెద్దయ్యాక కవుల నోట రాణించే కవిత్వాలు! 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అంటూ ఎలుగెత్తి ఆలపించిన ఆదికవి మొదలు- 'ఈ లోకమనే గుడి చేరగ తొలివాకిలి అమ్మ' అంటూ తీపిగానాలు చేసే అవధాన కవుల వరకు- అందుకేగా అమ్మదనానికి పల్లకీలు పట్టేది! విచిత రంగాల విజేతలో స్ఫురణాగా గోచరించే తల్లుల ప్రభావాన్ని స్పష్టంగా గుర్తించాడు కాబట్టే 'ఈ ప్రపంచంలో గొప్పవారంతా తమ తమ తల్లుల లక్షణాలను పూజిస్తేవుచ్చుకొన్నవారే' అని తేల్చి చెప్పాడొక ప్రసిద్ధ తత్వవేత్త. అమ్మ పేరుతో మనం జరుపుకోవలసింది ఏదో ఒక 'దినం' కాదు- నిత్య పూజోత్సవం. 'అమ్మ ఒకవైపు, దేవతలందా ఒకవైపు, సరితూచమంటే నేను ఒరిగేను అమ్మవైపు' అన్న సినారె మాట- రోజూ చేయవలసిన ప్రతిజ్ఞ. అమ్మను గౌరవించనవారు ఈ ప్రపంచాన్ని గౌరవించలేదు. నిజానికి అమ్మ గురించి ఎంత రాస్తే ఘోర్తయ్యేను, ఎంత చెబితే ఆమె రుణం తీరేను?

రోదసిలో కాసుల వేట

వినువీధుల్లో వాణిజ్యావకాశాలు ★ సమీప భవిష్యత్తులో పర్యాటక యాత్రలు

ముదిరాజ్: 28/ 5.3/ MBBS/ MD/ DM Gastro, 8 Cr. ప్రాపర్టి వైపర్టి గల అమ్మాయికి 1st/ 2nd PG చేసిన డాక్టర్ వరుడు కావలెను. Any (Caste SC/ ST తప్ప) డాక్టర్ మాత్రమే. సంప్ర. 8185043702 (జైశ్రీ) (A)

★ ★ ★

కాపు 21Y/ 35Y/ 5'4"/ డిల్లీ/ కాస్ట్ నోబార్ మంచి కుటుంబానికి చెందిన జాబ్/ బిజినెస్ తగిన వరుడు కావలెను, జైశ్రీ ✆ 9966508874 (A)

దొంబర/ 28/ 5'4" / B.Tech/ తెలుపు/ Govt. సర్వే ఇంజినీర్/ 70,000/- PM/ అందమైన వధువుకు Any OC/ BC కులాలకు చెందిన Govt. వరుడు కావలెను. HYD సిటీ వారికి మొదటి ప్రాధాన్యత. ✆ 7780135625. (A)

ముదిరాజ్ 1984, 5'4" B.Com Comp Pvt జాబ్ గల వధువుకి తగిన వరుడు కావలెను ✆ 7330854793 (A)

కమ్మ (క్రిస్టియన్) 1991 City B.Tech, S.W.E చెల్లెలిపెళ్లి వధువుకు వరుడు కావలెను (HYD (or) USA) ✆ 8897453091 (A)

బ్రాహ్మణ్ 1991, 5'4" Qly:- ఇంటర్ చెల్లెలిపెళ్లి వధువుకు వరుడు కావలెను ✆ 8374861909 (A)

కాపు 1987, 5'4" Qly:- MBA Pvt జాబ్ Sal 22000/- చెల్లెలిపెళ్లి వధువుకు వరుడు కావలెను ✆ 8897436027 (A)

బ్రాహ్మణ్ 1988, 5'4" B.Sc (Comp) Pvt జాబ్ 15000/-PM అందమైన అమ్మాయికి వరుడు కావలెను అమ్మాయికి లేదు ✆ 9440184507 (A)

రెడ్డి 1988, 5'5" Qly:- B.Tech Pvt జాబ్ 40,000/- PM గల వధువుకి వరుడు కావలెను అమ్మాయికి సి అర్బాయలకి సంబంధాలు చూడవలసిన ✆ 7330943970 (A)

మాల హిందు 24/5'3" B.Tech (Civil) ఇరిగేషన్ AE Govt జాబ్ 70,000/- Any S/W or Govt వరుడు కావలెను. నో బ్రోకర్లు. ✆ 9642845018 (A)

గంపుత్త (పిన్న) 25/5'4" B.Tech MS, USA S/W Job USA 5-L P/M వరుడుకు B.Tech, M.Tech/ MS USA/ Hyd. వరుడు కావ. 8897091964 (నో బ్రోకర్లు). (A)

IInd Match Reddy CND Govt జాబ్ 42/ 5'4" B.A BEd టీచర్ 50,000/- P.M No- Issues వధువుకి వరుడు కావలెను. ✆ 7981959384 (A)

★ ★ ★

వివాహ వేదిక

Free Registration (Online/ Whatsapp/ Phone Call) 50,000 సంబంధాలు కలిగిన ఎత్తైన సర్వ 97016 59125 www.jeelakarrabellam.com

20 సంలకు అనుభవం కల్గిన బ్రాహ్మణ వివాహ వేదిక శ్రీ సత్యసాయి వివాహ వేదిక 9849414098, 040-66317515, satyasaivivahavedika.com (A).

P. Supriyareddy, Rich Reddy Boys & Girls, India & Abroad Matches, All Emp/ Govt/ Pvt/ SWE/ Doc's/ Business/ Divorcees from all Regions. Contact: Srinagar Colony, Hyd. Ph: 040-23644820, 23645762, Email: palletisupriyareddy@gmail.com (A)

మాదిగ మాల వధువు వరుల సంబంధాలకై సంప్రదిం For Quick Marriage ★ Suresh ✆ 7702622508/ Blue Trend. Matrimonial (P) Ltd. (A)

శుభం గ్రేట్ మ్యాజిమోనీ గ్రెట్ వధువరులకై కేటీ, విదేశీ, 1వ, 2వ, వాడ ఇంజినీర్, PG, డిల్లీ బిజినెస్ సంబంధ్ సంప్రదిం బుర్ర శ్రీనివాస్ గ్రెట్ Hyd ✆ 9247257445 - 9246214511 (A)

మరుమ-యాదవ వివాహ సంబంధాలు విదేశీ, డాక్టర్, ఇంజినీర్ 2వ వివాహ సంబంధాలు సం॥ kurumapellipandiri.com 9395649499/ 9393001666 Hyd. (A)

★ ★ ★

గమనిక

పెళ్ళిపందిరి ప్రకటనలకు ప్రతి స్పందనచేయుముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిం దిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, అదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకు టున్న క్లెయిమ్‌లకుతో మరియు మీరు చేసుకునే అర్థిక లావ

ఆయన యూనిఫాం వేసి, లాఠీ పట్టాడో - పోలీస్ అనే పదం కొత్త లీవీ ఒలకబోస్తుంది. 'అక్కమొగుడు' చూశాక 'ఇలాంటి బావ మనకూ ఉండాలి' అని మరదళ్లకు మొక్కాలనిపిస్తుంది. 'గోరింటాకు' గుర్తొస్తే 'అన్న'దనంలోని ఆప్యాయత వర్షంలా కురుస్తుంది. ఇవన్నీ రాజశేఖర్ వల్లే సాధ్యమయ్యాయి. యాంగ్రీ యంగ్‌మ్యాన్ ఇమేజ్‌తో వెండి తెరపై తనదైన ఓ ముద్ర వేసిన రాజశేఖరుడు 'కల్కి'గా అవతారమెత్తాడు. ఈ సందర్భంగా 'హాయ్' పలకరిస్తే...

నిద్ర మాత్రలు వేసుకున్నా



● రాజేఖర్ కుటుంబానికి మంచి రోజులు వచ్చినట్టేనా?

(నవ్వుతూ) మొన్నే కొత్తింట్లోకి అడుగుపెట్టాం. మా అమ్మాయిలు కథానాయికలుగా మారారు. జీవిత 'మా' ఎన్నికల్లో గెలిచింది. నా సినిమా 'కల్కి'కి మంచి ఆదరణ లభిస్తోంది. మీరన్నట్టు ఇవన్నీ మంచి శకునాలే. ఇన్ని ఆనందాల మధ్యా ఓ లోటు ఉంది. అదే.. 'అమ్మ' గతేడాది మమ్మల్ని వదిలి వెళ్లిపోయింది. ఇవన్నీ చూస్తే తను ఎంత సంతోషించేదో. అమ్మ ఫొటోకి దండం పెట్టుకుంటున్నప్పుడల్లా కన్నీరు ఆగదు లేదు. అప్పట్లో సినిమాలు పోయి, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్మేశాం. అమ్మ చాలా బాధపడింది. 'సావిత్రిలాంటి వాళ్లు బాగా బతికి, చివరికి అప్పులపాలైపోయారు. వాళ్ల చివరి దశ చాలా దారుణంగా గడిచింది. మీకు అలా కాకూడదు' అని హెచ్చరిస్తుండేది. ఇప్పుడు తనుంటే కచ్చితంగా ఆనందించేది.

● 'గరుడవేగ', 'కల్కి'... ఈ సినిమాలతో మళ్లీ మీరు ఫామ్‌లోకి వచ్చినట్టు అనిపిస్తోందా?

నేను ఎదురుచూస్తున్న రోజులు వచ్చాయి. నా తొలి సినిమా 'వందేమాతరం'కి ఎంత కష్టపడ్డానో.. ప్రతీ సినిమాకీ అలానే కష్టపడుతూ ఉంటా. పలితాలు అన్నిసార్లూ మనకు అనుకూలంగా రాకపోవొచ్చు. 'గరుడవేగ' నుంచి మళ్లీ నా టైమ్ మొదలైంది. 'కల్కి' సినిమా విషయంలో చాలా టెన్షన్ పడ్డాను. విడుదలకు ముందు ఈ సినిమాని కొంతమందికి చూపించాం. 'బాగుంది..' అన్నారంతే. 'అదేంటి? అంత సింపుల్‌గా అనేశారు. ఈ సినిమా పోయిందా' అని భయం వేసింది. జీవిత, మా పిల్లలు ధైర్యం చెప్పారు. విడుదలకు ముందు రోజు నిద్రమాత్రల డోసు ఎక్కువ వేసుకుని పడుకుండి పోయాను. పొద్దున్న పిల్లలు, జీవిత బలవంతంగా లేపారు. 'సినిమా హిట్టయ్యిందు' అనే శుభవార్త చెప్పారు.

● ఇన్ని సినిమాలు చేశారు. అందులో ఎన్నో హిట్టయ్యాయి. అయినా సరే.. విడుదలకు ముందు ఈ టెన్షన్ తప్పదా?

సినిమావాళ్ల జీవితం బాణంలా చూసుకెళ్తూనే ఉండాలి. ప్రతీసారి ఈ ఒత్తిడి తప్పదు. పెద్ద పెద్ద దర్శకులతో పనిచేస్తున్నప్పుడు ఇలానే భయపడుతూ ఉండేవాడ్ని. సెట్లో చాలా సీనియర్‌గా ఉంటాను. నాకంటే పెద్ద నటులతో పనిచేస్తున్నప్పుడే కాస్త ఒత్తిడికి గురయ్యేవాడ్ని. నాకు బాగా గుర్తు. 'మమతల కోవెల' కోసం సుహాసినితో కలసి నటించాలి. 'సుహాసిని చాలా గొప్ప నటి. నువ్వు కాస్త తగ్గినా తేలిపోతావ్' అని ముత్తాలా సుబ్బయ్యగారు భయపెట్టారు. నేను కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని నటించాను. షస్ట్ కాపీ చూసిన వెంటనే సుహాసిని నా దగ్గరకు వచ్చి 'మీరు చాలా బాగా నటించారు.. నేనే మీ దగ్గర కాస్త జాగ్రత్తగా ఉండాలి' అని చెప్పింది.

● 'కల్కి'లో సన్నగా కనిపిస్తున్నారు. బరువు తగ్గారా?

ఈ సినిమాలో పోలీస్ దుస్తుల్లో కనిపించాలి కదా! యూనిఫాం అనగానే అటెన్షన్ మొదలైపోతుంది. యూనిఫాం వేసుకున్నప్పుడు పొట్ట కనిపిస్తే నేను ఓడిపోయినట్టే లెక్క. వ్యాయామం ఎక్కువ చేశాను. విందు, వినోదాలకు దూరంగా గడిపాను. ఆహారం పరిమితంగా తీసుకున్నా. అందుకే సన్నగా మారిపోయా.

● 'అంబళం' సినిమా విడుదలైనప్పుడు యువతరం పోలీస్ శాఖపై ప్రేమ పెంచుకుంది. ఆ సినిమా చూస్తున్నప్పుడే, యూనిఫాం వేసుకున్నప్పుడే 'నేనూ పోలీస్ అయితే బాగుండేద' అనిపించిందా?

నిజానికి నేను పోలీస్ ఆఫీసరవ్వే అవుదామనుకున్నా. మా నాన్న పెద్ద పోలీస్ ఆఫీసర్. ఆయనకు నన్ను డాక్టరని చేయాలని ఉండేది. 'అదేంటి నాన్న పోలీస్ ఆఫీసర్ కొడుకు పోలీస్ అవ్వాలి కదా' అనేవాడ్ని. 'పోలీస్ అయితే కొంతమందికే రక్షించగలవు. డాక్టర్ అయితే అందరినీ రక్షిస్తావు' అని సర్దిచెప్పేవారు. ఓసారి నాన్నగారికి ప్రమాదం జరిగింది. అప్పుడు 'ఓ పోలీస్‌కి డాక్టరే కావాలాడు చూశావా' అంటూ నన్ను ప్రోత్సహించారు.

● డాక్టర్ వృత్తిని పక్కనపెట్టి యాక్టర్ అయ్యానన్న బాధ లేదా?

నేను డాక్టర్ వృత్తిని ఎప్పుడూ వదలలేదు. ఇప్పటికీ వైద్యానికి సంబంధించిన పుస్తకాలు సేకరిస్తూనే ఉంటా. వాటిని అధ్యయనం చేస్తుంటా. నాతో పాటు ఎంబీబీఎస్ చేసిన స్నేహితులంతా కలసి ఓ వాట్సప్ గ్రూప్‌ని కొనసాగిస్తున్నాం. మా మధ్య ఎప్పుడూ మెడిసిన్‌కి సంబంధించిన విషయాలే చర్చకు వస్తుంటాయి. మా అమ్మాయి శివానీ ఎలాగూ ఎంబీబీఎస్ చేస్తోంది. శివాత్మిక మనసూ ఇటువైపు మళ్లింది. కచివ్వత్తులో వైద్యం మరింత జరీడైపోతుంది. చిన్న చిన్న ఆరోగ్య ఇబ్బందులు వస్తే, మనమే పరిష్కరించుకోవాలి. ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు వైద్యం గురించి కనీస అవగాహన కలిగించేలా సజ్జెక్టులు తయారు చేయాలి. మనకొచ్చిన రోగం ఏమిటి? దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? అనే విషయాలైనా తెలుస్తాయి. డాక్టర్లు ఏం చెబుతున్నారనేది అర్థమైపోతుంది.

నాకు ఓటమంటే భయం. చిన్నప్పుడు స్పోర్ట్స్‌లో అస్సలు కనిపించేవాడ్ని కాదు. ఓడిపోతే ఎక్కడ ఎగతాళి చేస్తారో అనే భయం. 'ఒరేయ్.. కాలేజీ ఛాంపియన్ కంటే నువ్వే బాగా పరుగెడుతున్నావ్. ఈసారి స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనాలి' అని స్నేహితులు బలవంతం చేయడంతో ఇంటర్‌లో కాస్త ధైర్యం చేశా. ఆ ఏడాది స్పోర్ట్స్‌లో నేనే ఛాంపియన్‌గా నిలిచా.

విలన్ పాత్రలు చేయాలని నాకూ ఉంది. ఎవ్వరూ మంచి పాత్రలతో రావడం లేదు. రొటీన్ విలన్ పాత్రలు చేయడం కంటే ఖాళీగా ఉండటం నయం.

● 'ఏం చెప్తిరి ఏం చెప్తిరి' అంటూ 'గబ్బర్‌సింగ్'లో మీ డైలాగ్ డెలివరీని పేరడీ చేశారు. 'కల్కి'లో అదే డైలాగ్‌ని మీరూ వాడారు. ఈ ఆలోచన ఎవరిది?

దర్శకుడిదే. నిజానికి 'గబ్బర్‌సింగ్' సినిమాని నేను చూడలేదు. 'మిమ్మల్ని పేరడీ చేశారు' అని చెప్పేసరికి ఆ సన్నివేశం చూశాను. చాలా బాధపడ్డాను. తర్వాత మరిచిపోయాను. ప్రశాంత్ వర్మ స్క్రిప్టు ఇచ్చినప్పుడు 'ఏం చెప్తిరి ఏం చెప్తిరి' అనే డైలాగ్ చదివి... 'ఈ డైలాగ్ బాగుంది కదా జీవిత' అన్నాను. 'అది మిమ్మల్ని ఏడిపించడానికి 'గబ్బర్ సింగ్'లో వాడిన డైలాగే' అని జీవిత గుర్తు చేసింది. టీజర్‌లో 'ఏం చెప్తిరి' డైలాగ్ చూసి కొంతమంది పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ తిడుతూ ట్రోల్ చేయడం మొదలెట్టారు. ఎందుకొచ్చిన గొడవ అనిపించి ఆ సీన్‌ని సినిమాలోంచి తీసేద్దామనుకున్నాం. ప్రశాంత్ వర్మ 'ఈ సీన్ బాగుంటుంది.. ప్రేక్షకులు బాగా ఆస్వాదిస్తారు' అని చెప్పేసరికి ఉంచాల్సివచ్చింది. అంతే తప్ప పవన్ కల్యాణ్‌పై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి కోపం లేదు. నటుడిగా ఆయనంటే నాకు చాలా ఇష్టం.

● చాలా మంది తమ ఇంట్లోంచి కథానాయికల్ని రానిస్తారు. మీరేమో శివానిని కథానాయికగా చేయడానికి కారణం ఏమిటి?

ముందు నేనూ వద్దనుకున్నాను. 'చూడండి సినిమా పీల్స్ వేరు. ఇక్కడ అవకాశం రావడం సులభమే. నిలదొక్కుకోవడం కష్టం. సినిమాలు లేకపోయినా మరో వృత్తి ఎంచుకోగలం అనుకున్నప్పుడే ఈ రంగంలోకి రండి. షూన్ బీ రెడీ చేసుకోండి' అని చెప్పాను. వాళ్లు నా మాట అర్థం చేసుకున్నారు. శివానీ, శివాత్మిక ఇద్దరూ ప్రతిభావంతులే.

● మీకెప్పుడూ దర్శకత్వం చేయాలన్న ఆలోచన రాలేదా?

'ఓం' సినిమా చేస్తున్నప్పుడు దర్శకుడిగా ఉపేంద్ర స్టైల్ చూసి 'నేను డైరెక్టర్ అవ్వాలి' అని బలంగా అనుకున్నాను. 'ఎవడైతే నాకేంటి' సినిమాకి కథ, స్క్రీన్‌ప్లే నావే. అప్పట్లో 'రచయితలకు కోట్లకు కోట్లు ఎందుకు ఇచ్చేస్తారు' అనిపించేది. నేనూ రాయడం మొదలెట్టాక వాళ్ల కష్టం తెలిసొచ్చింది. 'ఇక నాకు నటుడిగా సినిమాలు రావు' అనుకున్నప్పుడు దర్శకత్వం గురించి ఆలోచిస్తానేమో.

నాకు రాజకీయాలంటే ఇష్టమే. నన్ను చూసి జీవితా ఇష్టం పెంచుకుంది. జీవితకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇస్తామని చాలామంది ముందుకొచ్చారు. తనే ఆసక్తి చూపించలేదు. నాకు కుటుంబం అంటే ఇష్టం. వాళ్లతో కలసి ఉండటం ఇష్టం. సెట్లో కంటే.. నేను నా భార్య, పిల్లలతోనే ఎక్కువ గడిపాను అని గర్వంగా చెప్పుకొంటాను. జీవిత ఎమ్మెల్యేనో, ఎంపీనో అయిపోతే తన నియోజక వర్గం చుట్టూ తిరగాల్సివస్తుంది. అందరూ కలసి సరదాగా ఉండే క్షణాలు తగ్గిపోతాయని నా స్వార్థం.

– మహమ్మద్ అన్వర్, ఫొటో : మధు

నాలుగేళ్లు 23 సర్జరీలు

విక్రమ్ నటిస్తున్నాడు... అని ఎవ్వరూ అనరు... ఎందుకంటే అతను ప్రతి పాత్రలోనూ జీవిస్తాడంతే! 'సేతు'లో పిచ్చివాడైనా... 'శివపుత్రుడు'లో అమాయకుడైనా... 'అపరిచితుడు'లా అదరగొట్టినా... అది విక్రమ్‌కే సాధ్యం. చిత్రాలతోనే కాదు.. శరీరంపైనా చిత్రవిచిత్ర ప్రయోగాలు చేసి.. సినిమా, సినిమాకు దేహకృతిని మార్చుకోగల సామర్థ్యం అతని సొంతం. అతనికి హీరో అయ్యేంత కొడుకున్నాడంటే చాలామంది నమ్మరు. అలా తన కొడుకే తనకు పోటీ అయ్యాడని చెప్పే విక్రమ్ 'హాయ్'తో చాలా విషయాలు పంచుకున్నాడు. కుమారుడు ధృవ్ నటిస్తున్న 'ఆదిత్య వర్మ'(అర్జున్‌రెడ్డి రీమేక్), తన 'మిస్టర్ కేకే' విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో... తన సినీ, జీవిత ప్రయాణంలోని కొన్ని సన్నివేశాలను వివరించాడు.

● ఇప్పుడు ప్రతి సినిమాకు ప్రయోగాలు చేస్తున్నారు. మరి చిన్నతనంలో...?

వైవిధ్యంగా, చిన్నంగా, మరింత సహజంగా నటించాలన్న తపన అప్పటిది కాదు. చిన్నతనంలోనే చిగురించింది. అప్పట్లోనే నాటకాలంటే ఇష్టం. వాటిలోనే ప్రయోగాలు చేసేవాడిని. నేను మూడో తరగతి చదివేటప్పుడు... స్కూల్‌లో ఓ నాటకం వేశారు. అందులో ఒక బానిస అమ్మాయి పాత్రకు నన్ను ఎంపిక చేశారు. డైలాగులేం ఉండవు. గుంపులో ఒకరిగా అలా నిల్చోవాలి అంతే! అలా అమ్మాయి వేషం నేను వేసిన మొదటి పాత్ర. అప్పట్నుంచే సినిమాలంటే మహా పిచ్చి. ఆ ఆలోచనలనే ఇప్పుడు ఆచరణలో పెడుతున్నా.

● ఎవానొక సందర్భంలో సినిమాల నుంచి వెళ్లిపోదామనుకున్నారట?

కెరీర్ ఆరంభంలో ప్రభుదేవా, అబ్బాస్, వినీత్‌లకు డబ్బింగ్ చెప్పా. నాకేమో నటనపై ఆసక్తి. ఎంత ప్రయత్నించినా అవకాశాలు వచ్చేవికావు. నేను హీరో అయ్యాకా కొన్ని సినిమాలకు డబ్బింగ్ చెప్పాల్సి వచ్చింది. నా జీవితాన్ని 'సేతు'కు ముందు.. 'సేతు' తర్వాత అని విభజించవచ్చు. పదేళ్లకుపైగా విజయం కోసం వేచిచూశా. 'సేతు'లో నటించేటప్పుడు ఇదే నా చివరి సినిమా అని అనుకున్నా. ఇందులో గుండు గీయించుకుని నటిస్తున్నప్పుడు 'నా జీవితం మారనుంది' అని బలంగా విశ్వసించా. ఆ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో ఇప్పటికీ పరుగులు తీస్తున్నా.

నాన్నను చూసే నాన్న, వినోద్‌రాజ్(డైరక్టర్) మంచి నటుడు. అమ్మ, రాజేశ్వరి. వాళ్లది ప్రేమ వివాహం. నాన్న విలన్, తండ్రి పాత్రలు పోషించారు. విజయ్ నటించిన 'గిల్లి' (ఒక్కడు రీమేక్)లో త్రిషకు తండ్రిగా నటించారు. ఎక్కువగా పోలీసు పాత్రలు చేశారు. నిజానికి ఆయన్ను చూసే నాకు నటనపై చిన్నతనంలో ఆసక్తి పెరిగింది. పోలీసు అధికారిగా ఆయనకన్నా గొప్ప పాత్ర పోషించాలని ఎదురుచూశా. హరి దర్శకత్వంలో 'సామి'తో (తెలుగులో 'లక్ష్మీ నరసింహ'గా రీమేక్ అయ్యింది) ఆ ఛాలెంజ్ నెరవేరింది.

● మీ జీవితంలో మరిచిపోలేని వ్యక్తులెవరు?

దర్శకుడు బాలా పేరునే చెబుతా. ఎందుకంటే నన్ను ఓ ఆణిముత్యంలా మార్చిన వ్యక్తి ఆయన. 'సేతు' వంటి చిత్రాన్ని ఇచ్చి కెరీర్‌ని నిలబెట్టారు. అదేవిధంగా 'శివపుత్రుడు' (పితామగన్)తో మరో బ్లాక్‌బస్టర్‌ని ఇచ్చారు. అందులో నేను మాట్లాడను. నా గురించి ప్రేక్షకులు, అభిమానులు ఎంతో గొప్పగా మాట్లాడుకునేలా చేసిన వ్యక్తి బాలా. ఇక నన్ను చూసి బాలానే ఆశ్చర్యపోయేలా చేసిన వ్యక్తి దర్శకుడు శంకర్. 'అపరిచితుడు' చూసి 'ఇంత యాక్టింగ్ స్కోప్ ఉందా. రియల్లీ గ్రేట్' అని మెచ్చుకున్నారు. నటుడిగా నాలో మరో కోణాన్ని చూపించిన వ్యక్తి ఆయన. 'బలాంటి సినిమాలో నేను నటించానంటే ఇప్పటికీ ఊహించుకోలేకపోతున్నా. ఇక మణిరత్నం నా కలల దర్శకుడు. త్వరలోనే ఆయన దర్శకత్వంలోనూ మళ్లీ నటించనున్నా. వచ్చేనెలలో చిత్రీకరణ మొదలుకానుంది.

● ప్రతి సినిమాకు శరీరకృతిని మార్చుకున్నారు. ఎలా సాధ్యమవుతోంది?

తొలుత 'సేతు' సినిమాకు అలా చేశా. ఆ పాత్రకు సన్నబడాలని.. ఒక చపాతి, ఉడికించిన గుడ్డు, క్యారెట్ జ్యూస్ తీసుకునేవాడిని. షూటింగ్‌స్పాట్‌కు ఎనిమిది కిలోమీటర్లు నడిచేవాడిని. ఇదంతా కాకుండా రోజూ వ్యాయామం చేస్తా. ఇక 'ఐ' సమయంలో అయితే ఒక గుడ్డు, ఆరుటిదూట జ్యూస్ తీసుకునేవాడిని. కెలోరీల గురించి పట్టించుకునే వాడిని కాదు. అయితే నా కుటుంబీకులు నన్ను చూసి చాలా భయపడిపోయారు. కొన్ని అనారోగ్య సమస్యలూ వచ్చాయి. సినిమాలో నటించడం కన్నా ఆ పాత్రగా మారాలన్నదే నా తపన. అందుకే అలా మారగలుగుతున్నా.

అదో పీడకల నేను కాలేజీ చదివే రోజుల్లో... ఒక రోజు ఫ్రెండ్ బైక్‌పై వెళ్తున్నా. ఒక ట్రక్కు మమ్మల్ని ఢీకొంది. అంతే స్పృహ తప్పిపడిపోయా. ఫ్రెండ్ పక్కన పడిపోయాడు. కళ్లు తెరిచే సరికే ఆసుపత్రిలో ఉన్నా. ప్రమాదంలో నా కుడి కాలు బాగా దెబ్బతింది. కాలు తీసేయాలని చెప్పారు. అమ్మ ఒప్పుకోలేదు. మంచి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించింది. నాలుగేళ్లు 23 శస్త్రచికిత్సలు.. భరించలేకపోయాను. నటుడు కావాలనే నా కోరిక ఇక తీరదనుకున్నా. నా మీద నాకున్న నమ్మకం... అమ్మ ప్రేమ... అన్నీ కలిసి మళ్లీ నన్ను నడిపించాయి.

● మీ అబ్బాయి ధృవ్ కెరంగేట్రం ఎంతవరకు వచ్చింది?

'అర్జున్ రెడ్డి' రీమేక్ 'ఆదిత్య వర్మ'లో నటిస్తున్న విషయం మీకు తెలుసు. సినిమా చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే విడుదల చేయనున్నాం. బాలా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో తెలుగు నుంచి తమిళానికి కొన్ని మార్పులు చేశాం. ఆ సినిమాను ఆపేశామని అందరికీ తెలుసు. ఇప్పుడు కొత్త వెర్షన్‌లో.. నటన పరమైన మార్పులు చేసి, తెలుగులో ఉన్నట్టుగానే రూపొందించాం. ఇక.. నేను వైవిధ్యమైన నటనకు ప్రాధాన్యమిచ్చే నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నా. ధృవ్ ఆలోచనలు అలాగే ఉన్నాయి.

● ఇంటా, బయట మీకు పోటీ మొదలైందా?

అవును. నాకు అసలైన పోటీ ఇప్పుడే మొదలైంది. 'నాన్నా నీ సినిమా ట్రైలర్‌కు ఎన్ని వ్యూస్ వచ్చాయి.. 11 మిలియన్లా?.. నా సినిమాకు 12 మిలియన్ వ్యూస్ వచ్చాయి' అని పోటీపడుతున్నాడు ధృవ్. అంతేనా.. ఫొటోగ్రఫీ, జిమ్, స్విమ్మింగ్‌తో పాటు పెంపుడు జంతువులకు సమయం కేటాయించడం.. అన్నింట్లో నాకు పోటీనే. జిమ్‌లో అయితే.. 'సర్ ఇప్పుడే ధృవ్ వచ్చివెళ్లారు. టు అవర్స్ వర్కవుట్ చేశారు. కిందకు వెళ్లి షటిల్ ఆడారు'.. అంతా మీలాగే ఉన్నారు సార్ అంటున్నారు. బహుశా దీన్నే పెళ్లి కాంపిటేషన్ అంటారేమో!

– బి.ఉదయ్‌కుమార్, చెన్నై

ఆ ఊరినంతా చల్లని తల్లిలా చూసుకునే రాజ్యలక్ష్మీదేవి... తన కన్న కొడుకు దగ్గరికొచ్చేసరికి నిర్దాక్షిణ్యంగా మారిపోతుంది. కనీసం 'భోంచేశావా' అని కూడా అడగదు. భర్తకీ - అత్తగారికీ మధ్య నలిగిపోతూ, కోడలు వచ్చి కన్నీరు పెట్టుకుంటే 'వాడు నీ భర్త కావడం కన్నా ముందు నా పేగు తెంచుకుని పుట్టిన బిడ్డని మర్చిపోకు. బాధ్యతలు తెలియని మనుషులకు బంధాలు, అనుబంధాలు రెండూ అనవసరమే. వాడి పేరు నా ముందు ప్రస్తావించకు' అంటుంది కోపంగా!

కొడుకుని దూరంగా పెట్టే తల్లిగా అలనాటి మేటి నటి 'కళాభినేత్రి' వాణిశ్రీ, అవమాన భారంతో రగిలే కొడుకుగా భరణి, ఈ ఇద్దరికీ సర్దిచెప్పలేక తల్లడిల్లే కోడలిగా ప్రమోదిని నటించిన సరికొత్త ధారావాహిక 'ప్రేమనగర్' రేపటి నుంచి ప్రతి రోజూ సాయంత్రం గం.6.30లకు ఈటీవీలో ప్రసారం కాబోతోంది.

ప్రఖ్యాత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ ధారావాహికను నిర్మిస్తోంది. ఆనాడు అక్కినేని నటించిన 'ప్రేమ్‌నగర్' చరిత్ర సృష్టించింది. 'ప్రేమ - అభిమానం - అనురాగం కలబోసుకున్న ప్రతి ఇల్లూ ఓ ప్రేమనగరమే' అని చాటి చెబుతూ అందమైన ప్రేమకథగా రూపుదిద్దుకుంది వర ముళ్లపూడి దర్శకత్వం వహించిన ఈ డైలీ సీరియల్.

పాత కొత్తల వారధి ప్రేమనగర్

అభరుచి ఉన్న అన్నపూర్ణ సంస్థ ప్రతినిధులు నాగార్జున అక్కినేని, సుప్రియ 'ప్రేమనగర్' సీరియల్ నిర్మాణం గురించి తమ అంతరంగాన్ని ఈనాడు సినిమాతో ఇలా పంచుకున్నారు.

తొలిసారి ఈటీవీతో కలసి అన్నపూర్ణ సంస్థ పనిచేస్తోంది. ఈ ప్రయాణం ఎలా మొదలైంది? ఎలా సాగుతోంది?

ఈటీవీతో మా సంస్థకున్న అనుబంధం ఎప్పటిదో. కాకపోతే కలసి పనిచేయడం ఇదే తొలిసారి. ఈటీవీ తెలుగు ప్రేక్షకుల హృదయాలతో పెనవేసుకుపోయింది. అన్నపూర్ణ సంస్థ సీరియళ్లు చేస్తున్నా, ఇప్పటివరకూ ఒక్క సీరియల్ కూడా ఈటీవీలో ప్రసారం కాకపోవడం లోటుగా ఉండేది. అది 'ప్రేమనగర్'తో తీరిపోయింది. ఈ సీరియల్‌తో అన్నపూర్ణ సంస్థ మరోమెట్టు ఎక్కినట్టు అనిపించింది.

'ప్రేమనగర్' అనే ధారావాహికకు బీజం ఎక్కడ పడింది?

ఈటీవీ కోసం ఓ సీరియల్ చేద్దామని ఏడెనిమిదేళ్ల నుంచీ అనుకుంటున్నాం. ఈటీవీకి మహిళా ప్రేక్షకులు, కుటుంబ ప్రేక్షకులే లక్షలాది మంది అభిమానులున్నారు. వాళ్లందరినీ ఆకట్టుకునే కథ దొరికినప్పుడే ఈ ప్రాజెక్టు సాకారం అవుతుందని మాకు తెలుసు. ఈటీవీ ప్రేక్షకుల అభిరుచికి, ఈటీవీ స్థాయికి తగ్గ కథ దొరింది. అదే 'ప్రేమనగర్'. తాతగారి సూపర్ హిట్ చిత్రం పేరును సీరియల్‌కి టైటిల్‌గా తీసుకున్నాం. అందులో నటించిన మహా నటి వాణిశ్రీగారిని బుల్లి తెరకు తీసుకురాగలిగాం. ఓ పాత ప్రపంచాన్ని, కొత్త ప్రపంచానికి వారధిగా చేయడానికి వారధిలా కనిపించారు వాణిశ్రీ. ఇవన్నీ 'ఈటీవీ' కోసమే కుదిరాయేమో అనిపిస్తోంది.

చాలా ఏళ్లుగా నటనకు దూరంగా ఉన్న వాణిశ్రీని ధారావాహిక కోసం ఎలా ఒప్పించారు?

'ఈ పాత్రకు వాణిశ్రీగారైతే బాగుంటుంది' అని ఈటీవీ బృందం చెప్పినప్పుడు 'ఇది కుదిరే పనేనా' అనిపించింది. పైగా అంతటి సీనియర్ నటిని ఇబ్బంది పెట్టినట్టు అవుతుందేమో అనిపించింది. ఆమె ఇప్పటి వాతావరణానికి అలవాటు పడగలరా? ఆమె అలవాట్లతో మనం సర్దుకుపోగలమా? అంటూ ఎన్నో సందేహాలు. ఇన్ని ప్రశ్నల మధ్య వాణిశ్రీగారిని సంప్రదించాం. కానీ ఆమె స్పందన చూసి భయాలన్నీ పటాపంచలైపోయాయి. 'ఈ వయసులో నా దగ్గరకు ఓ పాత్ర వచ్చింది. దాన్ని అందిపుచ్చుకోవాలి. పైగా ఈటీవీ, అన్నపూర్ణలాంటి సంస్థల్లో పనిచేసే అవకాశం వస్తే వదులుకోకూడదు' అని ఆమె అంటుంటే మాకే కొత్త ఉత్సాహం వచ్చింది. కాస్ట్యూమ్స్, జుత్తులతో, మేకప్.. ఇవన్నీ ఆమె తనకు తానుగానే ఎంపిక చేసుకున్నారు. వాణిశ్రీ అంటే గ్లామర్ క్వీన్. ఇప్పటి ప్రేక్షకులకూ అలానే కనిపించాలన్న తపన ఆమెది. వాణిశ్రీ కట్టుకున్న చీరలు, వేసుకున్న నగలకు అప్పట్లో క్రేజ్ ఉండేది. 'ప్రేమనగర్'లో ఆమె కట్టుకున్న చీరల గురించి కూడా అంతే ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు.

అప్పటి 'ప్రేమనగర్'కి ఇప్పటి 'ప్రేమనగర్'కి సంబంధం ఏమిటి?

నిజానికి ఆ సినిమాకీ, ఈ కథకీ ఎలాంటి సంబంధం లేదు. 'ప్రేమనగర్' అనేది ఇంటి పేరు. 'ప్రేమనగర్' రాజ్యలక్ష్మీదేవిగా వాణిశ్రీ నటించారు. ఓ ఊరికి పెద్ద దిక్కు. ఆ ఊర్లో ఆమె మాటే వేదం. కానీ ఇంట్లో పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ఊరంతటినీ ఒక్కతాటిపై నడిపించగలిగే రాజ్యలక్ష్మీ దేవి, ఇంట్లో మాత్రం నిశ్శబ్దంగా ఉండిపోతుంది. అందుకు కారణాలేంటి? ఆ ఇంటి పరిస్థితులేంటి? అనేది ఆసక్తికరం. బుల్లితెరపై పాపులర్ అయిన నటీనటుల్ని ఎంచుకున్నాం. పొలాచ్చిలో షూటింగ్ చేశాం. రిచ్‌నెస్‌కి అన్నపూర్ణ స్టూడియోస్ పెట్టింది పేరు. అప్పటి 'ప్రేమ్‌నగర్' ఎంత రిచ్‌గా ఉంటుందో, ఇప్పటి 'ప్రేమనగర్' కూడా అంతే విలాసవంతంగా కనిపిస్తుంది. రూపాయి ఖర్చు పెట్టాల్సిన చోట.. పది రూపాయలు ఖర్చు పెట్టాం. 'ప్రేమ్‌నగర్' సినిమాతో ఓ తరానికి చాలా జ్ఞాపకాలున్నాయి. ఇప్పటికీ ఆ సినిమా గురించి చాలా మందికి తెలుసు. ఈ రెండు తరాలకు కావల్సిన అంశాలన్నీ పొందుపరుస్తూ, పాత కొత్తల వారధిగా 'ప్రేమనగర్'ని సృష్టించాం.

అగ్ర నిర్మాణ సంస్థలు ధారావాహికల నిర్మాణం చేయడం వల్ల బుల్లి తెరకు ఎలాంటి మేలు జరుగుతుంది?

పదిహేనేళ్ల క్రితమే 'రాబోయే రోజులన్నీ బుల్లి తెరవే' అని తాతగారు అంచనా వేయగలిగారు. 'ప్రేక్షకులు థియేటర్లలోనే ఉండరు. టీవీల ముందూ కూర్చున్నారు. వాళ్లనీ ఆకట్టుకోగలగాలి' అనేది మావయ్య నాగార్జున మాట. సినిమా పరిశ్రమలో ఉపాధికి ఎలాంటి గ్యారెంటీ లేదు. సీరియల్ అలా కాదు.. నిరంతరమూ ఉపాధి కల్పిస్తుంది. రోజుకు సగటున రెండొందలమందికి అన్నం పెట్టగలుగుతున్నాం. ఒకరో తారీఖు వస్తే.. టంచనుగా జీతాలిస్తున్నాం. ఇంతకంటే గొప్ప తృప్తి ఏముంటుంది? అగ్ర నిర్మాణ సంస్థలు, స్టూడియోలూ బుల్లి తెరపై దృష్టి సారించడం వల్ల నాణ్యమైన ధారావాహికలు వస్తాయి. ప్రమాణాలూ పెరుగుతాయి.

ధారావాహికలకు కథ వస్తువు విషయంలో ఇంకెన్ని జాగ్రత్తలు తీసుకోవాలి?

టీవీ సీరియళ్లలో హింస ఎక్కువవుతోందని, ఆడవాళ్లని విలన్లుగా చూపిస్తారని రకరకాలుగా అంటుంటారు. ఇలాంటి కథా వస్తువులకు ఈటీవీ, అన్నపూర్ణ సంస్థలు రెండూ దూరమే. 'జనాలు ఏవే చూస్తున్నారు కథా' అనుకుని అలాంటి కథలనే ఎంచుకోకూడదు. మెల్లమెల్లగా మార్పును తీసుకురావాలి. ఎలాంటి ధారావాహికలకు ఎక్కువ స్పందన వస్తుందో, ఏ వర్గం ఎలాంటి కథల్ని అక్కున చేర్చుకుంటుందో దానాన్నకు సులభంగా తెలిసిపోతుంటుంది. కంటెంట్ విషయంలో వాళ్లే కింగ్ మేకర్స్.

నిర్మాణ రంగంలోనే ఉంటారా? సృజనాత్మక విషయాల్లోనూ మీరు సలహాలు ఇస్తుంటారా?

నా పని తెర వెనుకే. కాకపోతే సలహాలు ఇవ్వడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాను.

'గూఢచారి'లో నటించారు కదా? మళ్లీ మేకప్ ఎప్పుడు వేసుకుంటారు?

నాకూ మంచి పాత్రలు వస్తే చేయాలనే ఉంది. కానీ 'గూఢచారి' తరహాలోనే వరుసగా పోలీస్ పాత్రలు వస్తున్నాయి. చేసిన పాత్రలే చేయడం నాకు ఇష్టం లేదు.

నాగార్జున

ఎన్నో ఏళ్ల కల నెరవేరింది

తెలుగులో టీవీ ఛానల్ అంటే నాకు ముందుగా 'ఈటీవీ'నే గుర్తొస్తుంది. వార్తలు తెలుసుకోవాలన్నా, ఎలాంటి ఆసక్తుల లేని వినోద కార్యక్రమాలు చూడాలన్నా 'ఈటీవీ' మీట నొక్కాల్సిందే. అన్నపూర్ణ సంస్థ బుల్లి తెరపై అడుగు పెట్టినప్పటి నుంచీ 'ఈటీవీ'తో కలసి ఓ సీరియల్ చేయాలని అనుకునేవాణ్ణి. ఆ కల అప్పటికీ నెరవేరింది. పైగా నాకిష్టమైన నటి వాణిశ్రీగారిని ఇన్నేళ్ల తరవాత తెర ముందుకు తీసుకురాగలిగాం. ఏఎన్నార్-వాణిశ్రీ.. సూపర్ హిట్ కాంబినేషన్. 'జోడీ అంటే అలా ఉండాలి' అని అప్పట్లో ప్రేక్షకులు అనుకునేవారు. ఇప్పటికీ వాళ్ల సినిమాలొస్తే.. ఎవ్వరూ వదల్లేరు. చాలా గొప్ప నటి. ఆమెతో 'అల్లరి అల్లుడు'లో నటించాను. ఇద్దరం కలిసి స్టెప్పులు కూడా వేశాం. నన్ను ప్రేమగా 'చినబాబూ' అని పిలుస్తుండేవారు. 'వాణిశ్రీ ముక్కుసూటి మనిషి, వ్యక్తిత్వం ఉన్న అమ్మాయి. ఒక్క మాట కూడా పడదు' అంటూ నాన్నగారు చెబుతుండేవారు. ఈ లక్షణాలు ఆమెలో నాకు పుష్కలంగా కనిపించాయి. ఈ సీరియల్ తెరకెక్కిస్తున్నప్పుడు 'మన్మథుడు 2' షూటింగ్‌తో బిజీగా ఉన్నాను. అందుకే సెట్‌కి వెళ్లడం కుదర్లేదు. కానీ ఈ సీరియల్‌ని ఆమె ముందుండి నడిపించగలరని నా విశ్వాసం. అదే నిజమౌతుంది కూడా. వినోదాత్మక చిత్రాలంటే నాకిష్టం. అందుకే అదే ఎంచుకుంటాను. సీరియళ్లూ అలానే ఉండాలన్నది నా ఆలోచన. ప్రేక్షకుల్ని ఎక్కువగా ఏడిపించకూడదు. 'ప్రేమనగర్' అలాంటి సీరియల్. ఈ కథ నాకు బాగా నచ్చింది. కొన్ని చిన్న చిన్న సలహాలు ఇచ్చానంతే. సీరియల్ అనేది ట్రెండ్‌కి తగ్గట్టుగా ఉండాలి. ప్రేక్షకుల అభిరుచిని తెలుసుకుంటూ కథని మార్చుకుంటూ వెళ్లాలి. కొత్త పాత్రలు వస్తుండాలి. అప్పుడే జనరంజకంగా తయారవుతుంది. 'ప్రేమనగర్' ఇంటిళ్లిపాదినీ తప్పకుండా అలరిస్తుంది. ఈటీవీతో మరిన్ని ధారావాహికలు చేయాలని ఉంది. అన్నపూర్ణ - ఈటీవీ అనుబంధం ముమ్మడూ ఇలానే కొనసాగాలి".

ఈనాడు సినిమా

గ్యాంగ్ సిద్ధం

నాని

ఎనిమిదేళ్ల పాప నుంచి... ఎనభయ్యేళ్ల బామ్మ వరకు మొత్తం ఐదుగురితో కూడిన గ్యాంగ్ అది. ఆ గ్యాంగ్‌కి ఓ కుర్రాడు లీడర్. ఆతని కథేంటి, తన గ్యాంగ్ కోసం ఏం చేశాడో తెలియాలంటే 'గ్యాంగ్‌లీడర్' చూడాల్సిందే. నాని కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. కార్తికేయ ముఖ్య భూమిక పోషిస్తున్నారు. విక్రమ్ కె కుమార్ దర్శకుడు. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, మోహన్ (సీవీఎం) నిర్మిస్తున్నారు. ఆగస్టు 30న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకి సంబంధించిన ముందస్తు లుక్‌ని శనివారం సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేశారు. 'మేం కలిశాం... సిద్ధంగా ఉన్నాం. మేమంతా ఒక గ్యాంగ్. నేను గ్యాంగ్ లీడర్‌ని' అంటూ ట్వీట్ చేశారు నాని. ఈ నెల 15న పస్టలుక్‌ని, 18న తొలి పాటని, 24న టీజర్‌ని విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. ప్రియాంక, లక్ష్మి, శరణ్య, అనీష్ కురువిల్లా, ప్రియదర్శి, రమూ బాబు, వెన్నెల కిషోర్, జైత్ర, సత్య తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుద్ రవిచందర్, ఛాయాగ్రహణం: మిరోస్లా కుబా బ్రోజెక్, మాటలు: వెంకీ, డార్లింగ్ స్వామి.

'పెళ్లిచూపులు'లా ఆదరణ పొందుతోంది

యష్ రంగినేని, మధుర శ్రీధర్

"స్వచ్ఛమైన ఒక ప్రేమకథని నిజాయతీగా తెరపైకి తీసుకొచ్చాం. ప్రేక్షకులూ నిజాయతీగా ఆదరిస్తున్నారు. మా 'పెళ్లిచూపులు' చిత్రం లాగే 'దొరసాని' కూడా ప్రేక్షకాదరణ పొందుతోంది" అన్నారు నిర్మాతలు మధుర శ్రీధర్‌రెడ్డి, యష్ రంగినేని. ఇటీవలే 'దొరసాని'ని నిర్మించారు. ఈ సినిమాతో దర్శకుడు కె.వి.ఆర్. మహేంద్ర, నాయకా నాయికలు ఆనంద్ దేవరకొండ, శివాత్మిక పరిచయమయ్యారు. చిత్రానికి లభిస్తున్న ఆదరణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు శ్రీధర్‌రెడ్డి, యష్ రంగినేని. వాళ్లు మాట్లాడుతూ "తెలంగాణలో 1980ల్లో జరిగిన కొన్ని సంఘటనల స్ఫూర్తితో తెరకెక్కించిన చిత్రమిది. మనుషుల్ని పెరుగుతున్నాయి. పతాక దృశ్యాలకి మంచి స్పందన లభిస్తోంది. 1980ల వాతావరణానికి దర్శకుడు అద్దం పట్టారు. శివాత్మిక, ఆనంద్ దేవరకొండ నటనకు ప్రశంసలు వస్తున్నాయి. మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి. ఒక చిత్రం కొత్తనటులు, కొత్త దర్శకుడితో చేస్తాం. ఆనంద్ దేవరకొండతో మరో చిత్రం చేస్తాం" అన్నారు. "దొరసాని'లో తహసీల్దార్‌గా నటించా" అన్నారు యష్ రంగినేని.

ప్రియాంక అగస్టిన్

అందం ప్రత్యేకం

శ్రీకాంత్ కీలక పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎర్రచీర'. బేబి సాయి తేజస్వి, కారుణ్య చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సత్య సుమన్‌బాబు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. హారర్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న కుటుంబ కథా చిత్రమిది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కథానాయిక ప్రియాంక అగస్టిన్, రమూబాబు, విష్ణు వెంకట్ తదితరులపై ప్రత్యేకగీతాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "కథాబలమున్న చిత్రమిది. కమల్ కామరాజు, అజయ్, శ్రీరామ్, అలీ తదితరుల పాత్రలు కూడా కథలో కీలకం. అగస్టిన్‌పై తెరకెక్కిస్తున్న అందమైన గీతం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. చేజింగ్, కామెడీ సన్నివేశాలు ఆకట్టుకునేలా ఉంటాయి. త్వరలోనే పతాక సన్నివేశాల్ని పూర్తి చేస్తాం. సెప్టెంబరు 20న చిత్రాన్ని విడుదల చేస్తాం" అన్నారు. ఈ చిత్రానికి మాటలు: గోపీ విమలపుత్ర, ఛాయాగ్రహణం: చందు, కళ: సుబాష్ - నాని.

సభా నటేష్

రామ్‌ని మూడుసార్లు కొట్టాను

"ఇస్మార్ట్ శంకర్'లో పక్కా తెలంగాణ అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో నా స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానన్న నమ్మకం ఉంద"ని చెప్పింది సభా నటేష్. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. పూరి జగన్నాథ్ దర్శకుడు. గురువారం విడుదల కానుంది. ఈ సందర్భంగా సభా నటేష్ శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడింది.

"తెలుగులో నా తొలి చిత్రం 'నన్ను దోచుకుందువటే..' మంచి గుర్తింపు తీసుకొచ్చింది. దాంతో పోలిస్తే ఇస్మార్ట్ శంకర్'లోని దాంధి పాత్ర విభిన్నంగా సాగుతుంది. పక్కా తెలంగాణ అమ్మాయిగా కనిపిస్తా. ఈ పాత్ర కోసం తెలంగాణ భాషని నేర్చుకున్నా. 'చలికే.. నీలాంటోళ్లని మస్తుగా చూస్తున్నా' లాంటి సరదా సంభాషణలు చాలా ఉన్నాయి. అయితే నేను నేర్చుకున్న తెలుగు డబ్బింగ్ చెప్పడానికి సరిపోదు. అందుకే ఈ సినిమా కోసం డబ్బింగ్ చెప్పలేకపోయాను.

● కథ ప్రకారం చాందిని.. శంకర్‌తో ప్రేమలో పడుతుంది. ఆ పిచ్చి ప్రేమతో కోపాన్ని ఆపుకోలేక తరచూ శంకర్‌ని కొడుతుంది. ఇట్లా రామ్‌ని మూడుసార్లు కొడతా. ఈ సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నప్పుడు నేను చాలా కంగారు పడ్డాను. కానీ రామ్ మాత్రం 'పర్వాలేదు.. కొట్టు' అని ప్రోత్సహించారు. పూరి సినిమాలో నటించడం ఓ వరం లాంటిది. నేనూ నిధి అగర్వాల్ కలిసి నటించిన సన్నివేశం ఒక్కటీ లేదు. ఓ పాటలో మాత్రం తనతో కలసి డ్యాన్స్ చేశానంతే".

● "నిజ జీవితంలోనూ నేను అల్లరి పిల్లనే. కాలేజీలో నా అల్లరికి తట్టుకోలేక మా నాన్నగారికి నామీద పిర్యాదు కూడా చేశారు. ప్రస్తుతం రవితేజతో 'డిస్కోరాజా'లో నటిస్తున్నాను. ఇంకో రెండు పెద్ద సంస్థలు తీసే తెలుగు చిత్రాల్లో నటించేందుకు చర్చలు సాగుతున్నాయి. తమిళంలో ఒక చిత్రంలో నటించే అవకాశం ఉంది".

సినిమా తీసి చూడు.. పెళ్లి చేసి చూడు

వివేక్ కూచిభొట్ల

సమంత ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'ఓ బేబీ'. నందిని రెడ్డి దర్శకురాలు. డి.సురేష్‌బాబు, దాసుస్, వివేక్ కూచిభొట్ల, తాటి సునీత నిర్మాతలు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈ స్ఫూర్తితో మరో మూడు చిత్రాలు నిర్మిస్తున్నట్టు వివేక్ కూచిభొట్ల, సునీత తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివేక్ మాట్లాడుతూ "ఓ బేబీ' ఆమెరికా, దుబాయ్‌లోనూ మంచి మనుభంధుకుంటోంది. చైనా, జపాన్, థియత్రాల్లో, కొరియా భాషలతో పాటు తమిళ, మలయాళ భాషల్లోనూ అనువదిస్తున్నాం. మళ్లీ మా నలుగురు నిర్మాతలం కలిసి చిత్రాల్ని నిర్మించాలని నిర్ణయించాం. మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి. 'బడి' అనే క్రైమ్ కామెడీతో పాటు ఓ జపనీస్ నవల ఆధారంగా మరో చిత్రాన్ని తెరకెక్కిస్తాం. అక్టోబర్ నుంచి మొదలవుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సినిమా నిర్మాణం కష్టం. సినిమా తీయడం, పెళ్లి చేయడం రెండూ ఒక్కటే" అన్నారు.

కంగన బహిష్కరణకు మద్దతు

కంగనా రనౌత్

కంగనా రనౌత్ తన వ్యవహార శైలితో మరోసారి వార్తల్లో నిలిచింది. 'జడ్జిమెంటల్ హై క్యా' ప్రచార కార్యక్రమంలో కంగన ఓ విలేకరిపై మండిపడింది. తన గత చిత్రం 'మణికర్ణిక'కి ఆ విలేకరి నెగటివ్ రివ్యూ ఇవ్వడంతో కంగన ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ఎంటర్‌టైన్‌మెంట్ జర్నలిస్ట్స్ గిల్డ్ స్పందిస్తూ.. కంగన క్షమాపణ చెప్పకపోతే ఆమెకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను బహిష్కరిస్తామని హెచ్చరించింది. కానీ కంగన క్షమాపణ చెప్పకపోవడంతో వివాదం ముదురుతోంది. ఇప్పుడు ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా సంస్థ ఎంటర్‌టైన్‌మెంట్ జర్నలిస్ట్స్ గిల్డ్‌కు మద్దతుగా నిలిచింది. "కంగన ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామ"ంటూ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా తెలిపింది.

ఆకలి... వేయట్లేదా!

మనలో కొంతమంది ఆకలి లేదని అంటుంటారు. ఆకలి మందగించడానికి చాలా కారణాలుంటాయి. అనారోగ్యకరమైన అలవాట్లూ ఒక కారణంగా చెప్పొచ్చు. కొన్ని చిట్కాలతో దీన్ని అధిగమించవచ్చు. అవేంటో చూద్దామా

తక్కువగా... ఎక్కువసార్లు

- భోజనం చేసే సమయానికి ఆకలి వేయకపోతే ఓ పని చేయండి. అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనాలను తీసుకుంటారు కదా... ఈ మూడు పూటల ఆహారాన్ని కొద్ది మోతాదులో అయిదారు సార్లు తినేలా ప్రణాళిక వేసుకోవాలి. ఒకవేళ ఆకలి పెరుగుతోంటే తినే మొత్తాన్ని కొద్దికొద్దిగా పెంచుకోవాలి. అంతేతప్ప పొట్ట మాడ్చుకోకూడదు.

ఆహారానికీ ఓ సమయం

- ఆహారాన్ని నిర్ణీత వేళల్లో తీసుకోకపోతే అది మీ ఆకలిపై ప్రభావాన్ని చూపుతుంది. ఏ సమయాల్లో ఆహారం తీసుకోవాలో ఓ ప్రణాళికను రూపొందించుకోండి. ఎన్ని పనులున్నా సరే... దాన్ని తప్పకుండా పాటించేందుకు ప్రయత్నించండి. అవసరం అనుకుంటే ఫోనులో రిమైండర్స్‌ను ఏర్పాటు చేసుకోండి. ఇది మీరు ఆహారం సరైన సమయానికి తీసుకునేలా చూస్తుంది. కొన్నిరోజులు ఇలా చేస్తే క్రమంగా అలవాటు అవుతుంది. ఆ వేళకు తినేయగలుగుతారు.

నచ్చింది తినేసేయండి...

- అవును... ఈ చిట్కా చక్కగా పనిచేస్తుంది. ఇష్టమైన ఆహారపదార్థాలను ఎంచుకోవడం వల్ల వాటిని తినాలని అనిపిస్తుంది. మీకు ఆకలయ్యే వరకు మీ ఇష్టమైన పదార్థాలను మీరు తీసుకునే ఆహారంలో చేర్చుకోవడం మరిచిపోవద్దు. మీకు అందుబాటులో పండ్లు, డ్రైఫ్రూట్స్ పెటుకుంటే కుదిరినప్పుడల్లా తినొచ్చు. ప్రయత్నించి చూడండి మరి.

బంగారం-వెండి

13న ముగింపు-క్రితం

	ముగింపు	క్రితం
హైదరాబాద్		
బంగారం (24క్యా)	35,750	35,600
ఆర్నమెంట్	33,400	33,280
వెండి (కిలో)	38,800	39,040
విజయవాడ		
బంగారం (24క్యా)	34,500	35,670
ఆర్నమెంట్	31,950	33,050
వెండి (కిలో)	39,500	39,300
ప్రొద్దుటూరు		
బంగారం (24క్యా)	34,450	34,400
ఆర్నమెంట్	31,920	31,650
వెండి (కిలో)	39,200	39,000
రాజమహేంద్రవరం		
బంగారం (24క్యా)	35,760	35,630
ఆర్నమెంట్	33,160	32,960
వెండి (కిలో)	39,300	39,100
విశాఖపట్నం		
బంగారం (24క్యా)	35,460	35,460
ఆర్నమెంట్	32,980	32,980
వెండి (కిలో)	38,500	38,500
తమిళనాడు		
బంగారం ఆర్నమెంట్ (గ్రా)	3,316	3,296
వెండి (గ్రా)	41.30	41.00

(రూ. లలో)

వసుంధర

ఓ బేబీ... ఈ సినిమా గడిచినంతసేపు సమంత కనిపిస్తే... ఆ సినిమా వెనుక నిర్మాణం నుంచి దర్శకత్వం వరకూ... సెట్ డిజైనింగ్, ఆర్ట్ డిజైనింగ్, దుస్తుల ఎంపిక... ఇలా ప్రతి విభాగంలో మహిళలు పనిచేశారు. ఇంతకీ వాళ్లెవరూ, ఏమేం చేశారో తెలుసుకుందామా...

ఓ బేబీస్!!

కథ ఎలా తెలిసిందంటే... - తాటి సురీత, నిర్మాత

నేను 2016లో ముంబయిలో ఓ కొరియా సంస్థకు కన్సల్టెంట్‌గా పనిచేశా. ఆ సమయంలో క్రాస్‌పిక్చర్స్ సీతపో దాస్ అనే వ్యక్తి నాకు ఓ స్నేహితుడి ద్వారా పరిచయం అయ్యారు. ఆయన కొన్ని కథలు ఇచ్చి... 'వీటిని సినిమాగా తీస్తే బాగుతాయి' అని చెప్పారు. అన్నింట్లో నన్ను ఆకట్టుకుంది మిస్‌గానీ సినిమా. అప్పటికే ఆ సినిమా అప్పుడే విజయవంతం కావడంతో ఆ హక్కులు తీసుకున్నా. మర్నాడు ఏదో పనిపై మళ్లీ ముంబయి వెళ్తుంటే ఆ విమానంలో నా ముందు సీట్లో సమంత. తనైతేనే దీనికి న్యాయం చేయగలదని అనిపించి తన నంబర్ తీసుకుని ట్రైలర్ పంపించా. తను అంగీకరిస్తూనే నందినిరెడ్డి ఈ సినిమా తీస్తే బాగుంటుందని సూచించింది. నేను రబ్బు పెట్టడంతోపాటు సురేష్‌బాబునీ సంప్రదించా. అలా సినిమా మొదలైంది. మా స్వస్థలం విజయవాడ అయినా ముప్పై ఏళ్ల క్రితమే మేం అమెరికాలో స్థిరపడ్డాం. అక్కడే ఎంబీఏ పూర్తి చేశా. మా తాతగారు ఆరవైఏళ్లే వాణీ ఫిల్మ్స్ పేరుతో సినిమా పంపిణీదారుగా ఉన్నారు. సినిమాపై ఆసక్తితోనే న్యూయార్క్ యూనివర్సిటీలో చేరి 24 ఫ్రేమ్స్ గురించి తెలుసుకున్నా. ఇక్కడకు వచ్చాక కొన్నాళ్లు సురేష్‌బాబు దగ్గర పనిచేశా. తరువాత సొంతంగా గురు ఫిల్మ్స్ పేరుతో ఆరు సినిమాలను నిర్మించా. ఓ బేబీ మాత్రం మరువురాని అనుభూతి.

అన్నీ భిన్నంగా ఉండేలా... - జయశ్రీ లక్ష్మీనారాయన్, ప్రొడక్షన్ ఆర్ట్ డిజైనర్

కథ విన్నాక సన్నివేశాలు ఉండే సమయం తెలుసుకుని, ఎలా డిజైన్ చేయాలో ఆలోచించా. ముందు నా ఐడియాలను కాగితంమీద పెట్టి, అందుకు తగ్గట్టుగా పనిచేశా. ఆరవైఏళ్ల అమ్మమ్మ, ఇరవై రెండేళ్ల పడుచుపిల్ల... రెండు విభిన్న పాత్రలు ఈ సినిమాని నడిపిస్తాయి. దానికి తగినట్టుగా ఆ వాతావరణాన్ని తీర్చిదిద్దా. బేబక్క, చక్కెత్తం తెలిసేలా రెట్రో తరహాలో లేత రంగుల్ని ఎంచుకున్నా. సమంత పాత్రకోసం ముదురు రంగులు, ఆమెలోని సంతోషం, ఆశ్చర్యం కలబోసేందుకు పరిసరాల్ని డిజైన్ చేశా. ఒకప్పటి రోజుల్ని గుర్తు తెచ్చే కాలేజీ క్యాంటీన్, చంటి ఇల్లు, బేబక్క వాడే వస్తువులు భిన్నంగా ఎంచుకున్నా. క్యాంటీన్‌లో బల్లలు, గడియారం... అన్నీ ప్రత్యేక శ్రద్ధతో ఉండేలా చూసుకున్నా. మలయాళంలో నేను చేసిన థ్రిల్లర్ సినిమా చూసిన నందిని తనతో కలిసి పనిచేయని అడిగింది. ఇది నా మొదటి తెలుగు సినిమా. ఇప్పటివరకూ బాలీవుడ్, కోలీవుడ్, తమిళ పరిశ్రమల్లో పనిచేసిన అనుభవం ఉంది. చెన్నైలోని ఎంవోపీ వైష్ణవ మహిళా కళాశాలలో ఎంఏ బ్రాడ్‌కాస్టింగ్ కమ్యూనికేషన్ పూర్తి చేశా. ఓ అర్ట్ డైరెక్టర్ దగ్గర ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం రావడంతో సినిమా రంగంలోకి అడుగుపెట్టా. ఇది నాకు మంచి అవకాశంగా భావించా.

ఓ బేబీ కథ చర్చిస్తున్నప్పుడే ఇది మహిళా ప్రాధాన్యం ఉన్న సినిమా అని అర్థమైంది. అయితే ప్రతి విభాగంలో అమ్మాయిలు ఉండాలని తీసుకోలేదు. ప్రతిభ ఉన్న వారిని ఎంచుకున్నాం. తీరా చూస్తే అంతా మహిళలే కలిసి ఈ సినిమాను రూపొందించారు. సునీత కథ తెల్పి... సమంత చేస్తే బాగుంటుందని చెప్పింది. సమంత నన్ను సూచించింది. నేను మలయాళంలో వచ్చిన థ్రిల్లర్ సినిమాకి పెద్ద అభిమానిని. దానికి ఆర్ట్‌డైరెక్టర్‌గా పనిచేసిన జయశ్రీ కోసం చాలా రోజులుగా ప్రయత్నించా. ఇప్పుడు ఆమెతో పనిచేయగలిగా. ఆమె చంద్రికను సెట్ డిజైనర్‌గా ఎంచుకుంది. సహ నిర్మాతల్లో ఒకరైన వివేక్ కూచిబొట్ల తరవున దివ్యా విజయ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించింది. నా ఆసిస్టెంట్ స్వప్నిక, ఆసిస్టెంట్ కెమెరా ఉమన్‌గా ప్రియాంక పనిచేశారు. ఇలా ప్రతి విభాగంలోనూ ఓ మహిళ కీలకంగా వ్యవహరించింది. మా కష్టానికి తెరపై సమంత, లక్ష్మి నటన కే అద్భుతం. ఈ రంగంలో అమ్మాయిలకు అవకాశాలు తక్కువ. మాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అంతా కసిగా, పట్టుదలగా పనిచేశాం. ఓ దర్శకురాలిగా... పనిలో మగ, ఆడ అనే తేడా కన్నా ఎంత బాగా పని జరిగింది అనేదే నాకు ముఖ్యం. ఈ మహిళలంతా చెప్పింది చెప్పినట్టు అర్థం చేసుకున్నారు. ఈ సినిమా విజయం ఈ రంగంలోకి రావాలనుకునే మరెంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తినిస్తుందని భావిస్తున్నా.

నటిస్తూనే! - స్వప్నిక, సహ దర్శకురాలు

నేను ఈ సినిమాకి ఆసోసియేట్ డైరెక్టర్‌గా, కాస్ట్యూమ్ డిపార్ట్‌మెంట్, యాక్షన్ కంటిన్యుటీ వర్క్‌లను చూసుకున్నా. రాజా రవీంద్ర... మనసయనని కొట్టే ఓ పాత్రలోనూ నటించా. మొదటి నుంచీ నాకు నిర్మాణ రంగం అంటే ఆసక్తి. మాది గుంటూరు. విజయవాడ సిద్ధార్థ కాలేజీలో ఇంజినీరింగ్ చేశా. ఇప్పటివరకూ ముప్పై ఐదు సినిమాలకు పనిచేశా. నా ఆసక్తిని గమనించిన నందిని ఇందులో నందిని అవకాశం ఇచ్చారు.

అంతా అమ్మాయిలే చేస్తారని ఊహించలేదు - నందినీరెడ్డి, దర్శకురాలు!

ఇంటర్న్‌షిప్‌తో సినిమాల్లోకి... - పద్మప్రియ, సెట్ డిజైనర్

నేను చదివింది ఆర్కిటెక్చర్. మహానటి కోసం ఆర్కిటెక్ట్‌లను వెతుకుతున్నారని తెలిసి ప్రయత్నించా. అవకాశం వచ్చింది. ఓ ఇంటర్న్, అసిస్టెంట్ డిజైన్ చేయడం కన్నా, సెట్ డిజైనర్‌గా సినిమాల్లో చేయడం సవాలే. ప్రొడక్షన్ ఆర్ట్ డిజైనర్‌ల ఆలోచనలకు అనుగుణంగా... సెట్‌లను తీర్చిదిద్దడం చెప్పినంత సులువు కాదు. మహానటిలో మొదటి ఆరునెలలు ఇంటర్న్‌గా పనిచేసి ఆ తరువాత నుంచి పారితోషికం అందుకున్నా. ఇప్పుడు ఓ బేబీ చేశా. సినిమా ఏదైనా కథ, పాత్రలతోపాటు దాని చుట్టూ ఉండే వాతావరణమూ ఆకట్టుకునేలా ఉండాలి. దీమల మండు నుంచి డోర్ కర్టెన్‌ల వరకూ ప్రతిదీ జాగ్రత్తగా ఎంపిక చేసుకోవే బాధ్యతలన్నీ సెట్ డిజైనరవే. మహానటి, ఓ బేబీ ఈ రెండింట్లో పాత కాలం నాటి అంశాలను చేరుస్తూ సెట్టు డిజైనింగ్ చేయడం నాకు కొత్తగా అనిపించింది. మాది హైదరాబాదే. నాన్న రమేశ్‌చంద్రబాబు వ్యాపారం చేస్తారు. అమ్మ జ్యోతి గృహిణి. ప్రస్తుతం వైజయంతీ మూవీస్ బ్యానర్‌లో ఓ చిత్రం చేస్తున్నా.

రెండోసారి మహిళా బృందంతో...

నేను, శిల్పి మహానటికి కాస్ట్యూమ్ ఆసిస్టెంట్‌గా పనిచేశాం. మా ఇద్దరికీ అక్కడే పరిచయం అయ్యింది. ఆ తరువాత ఇద్దరం కలిసి ఓ వెబ్ సిరీస్‌కి, ఆపై విజేత, దేవదాస్ వంటి సినిమాలకు పనిచేశాం. ఇప్పుడు ఓ బేబీలో ఒక్క సమంతకి తప్ప సినిమా మొత్తానికి మేం దుస్తుల్ని డిజైన్ చేశాం.

నాన్న స్ఫూర్తితో... - దివ్యావిజయ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

ఈ సినిమాకు పంచ్ సేకరణ నుంచి ప్రమోషన్స్ వరకూ ప్రతి పనిలోనూ భాగమయ్యా. కొరియా సినిమాను ఇక్కడి వాతావరణానికి అనుగుణంగా తీయడంలో అంతా వందశాతం కష్టపడ్డాం. ప్రత్యేకంగా రాజేంద్రప్రసాద్, లక్ష్మీ క్యాంటీన్ ఏర్పాటులో ఎక్కడా రాజీ పడలేదు. గ్లాస్‌పెయింటింగ్ దగ్గర నుంచి గాజుగ్లాసుల్లోని క్యాండిల్ ఏర్పాటు వరకూ అన్నీ ప్రత్యేకంగా ఉండేలా చూసుకున్నాం. సమంత పాడే పాట కోసం స్టేజి ఏర్పాటు... ఇలా ప్రతిదీ అనుకున్నవి అనుకున్నట్టు వచ్చేలా జాగ్రత్తపడ్డాం. ఇది నా రెండో సినిమా. మొదటిది రంగస్థలం. నాన్న విజయ్ స్టంట్‌మాస్టర్. ఆయన స్ఫూర్తితోనే నాకు సినిమా నిర్మాణంపై ఆసక్తి పెరిగింది. ఇంజినీరింగ్ చదివి, అమెరికాలో ఎంబీఏ పూర్తి చేశా. ఆస్ట్రేలియాలో కొన్నాళ్లు పనిచేసినా ఏదో అసంతృప్తి. నాకు అనువైన రంగం సినిమా అని అనిపించింది. అందుకే ఇటు వచ్చేశా.

మొక్కలకు స్మార్ట్ వైద్యం

ఇంట్లో మొక్కలు పెంచే వారికి వాటి సంరక్షణ గురించి వివిధ రకాల పాఠాలు చెబుతుంది ఈ ప్లాంట్ మానిటర్. మొక్కలకు సమయం ప్రకారం ఏమేం అందివ్వాలి, మొక్క ఎంత ఆరోగ్యంగా ఉందనే విషయాలు వివరిస్తుంది. ఫోనులో దీనికి సంబంధించిన యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. మొక్కలు పెంచుతున్న కుండీలో ఈ మానిటర్‌ని ఉంచితే మట్టిలోని తేమ శాతం, బయటి ఉష్ణోగ్రత, మొక్కకు ఎంత మేర సూర్యరశ్మి అవసరం అనేవి సెన్సార్లు నమోదు చేస్తాయి. ఈ సమాచారం ఫోనులో వస్తుంది. దాని ఆధారంగా సంరక్షణ చర్యలు తీసుకోవచ్చు. దాదాపు ఐదు వేల మొక్కలకు సంబంధించిన వివరాలు ఈ యాప్‌లో ఉంటాయి. ఆ సూచనల ఆధారంగా పీటికి ఏవేవి, ఎంత మొత్తంలో అవసరమనేది తెలుస్తుంది. కుండీలో మట్టి సారం తగ్గితే సెన్సార్లు పోనుకు హెచ్చరికలు పంపిస్తాయి. ఏ జాతి మొక్కలకు ఎటువంటి మట్టి అవసరం, వాటికి వేయాల్సిన పోషకాలకు సంబంధించిన సమాచారమూ తెలుసుకోవచ్చు. మొక్కలు సరిగా పెరగకపోతే కారణాలనూ విశ్లేషించి సూచనలిస్తుంది పరికరం. ఆండ్రాయిడ్, ఐఓఎస్ సాఫ్ట్‌వేర్లతో, బ్లూటూత్ ఆధారంగానూ పని చేస్తుంది. ఇది ఆన్‌లైన్లోనూ దొరుకుతుంది.

❖❖❖❖❖❖❖

ఒత్తిడా... ఖాళీగా కూర్చోండి!

విపరీతంగా ఒత్తిడి ఉన్నా పట్టించుకోకుండా పనులు చేస్తూనే ఉంటారు కొందరు. అదే పద్ధతుంటున్నారు మానసిక నిపుణులు. కాసేపు ఏ పనీ చేయకుండా ఖాళీగా కూర్చోమని చెబుతున్నారు. నెదర్లాండ్స్‌లో ఇదే అనుసరిస్తారుట. ఈ పద్ధతిని నిర్గిన్ అని పిలుస్తారు. అంటే ఏ పనీ చేయకుండా ఖాళీగా కూర్చుని కాసేపు పరిసరాలను గమనిస్తూ, ఆ కొన్ని క్షణాలను ఆస్వాదించడం. కుదిరితే కిటికీ దగ్గర కూర్చొని కాసేపు బయటకు చూసినా చాలు... ఒత్తిడి చాలామటుకు తగ్గుతుందట. ఖాళీగా కూర్చుండటం పనులలేవు అవుతాయనే రంగారు వద్దు. ఖాళీగా ఉన్నా మెదడు పనితీరు ఆగదు. సమస్య ఉంటే పరిష్కారం ఆలోచిస్తుంది. కొత్త ఆలోచనలు వస్తాయి. సృజనాత్మకతా సొంతమవుతుంది. వాస్తవానికి ఖాళీగా కూర్చోవడం చెప్పినంత సులువు కాకపోయినా కొంత సమయం పెట్టుకుని తరువాత యథావిధిగా పనులు చేయొచ్చు.

థైరాయిడ్‌కు మత్స్యాసనం

థైరాయిడ్ సమస్య... ఈ రోజుల్లో చాలామందిని ఇబ్బంది పెడుతోంది. రెండురకాలుగా వేధించే ఈ సమస్యను అదుపులో ఉంచాలంటే... జాగ్రత్తలు తీసుకుంటూనే కొన్ని ఆసనాలు వేయాలి.

టీనేజీలోనే కాదు... మెనోపాజ్ దశలోనూ థైరాయిడ్ సమస్య ఇబ్బంది పెడుతుంది. దీన్ని అదుపులో ఉంచాలంటే మొదట పది నిమిషాలు వార్మప్, స్ట్రెచెస్ చేయాలి. తరువాత పది నిమిషాల చొప్పున సూర్య నమస్కారాలు, కూర్చొని, పడుకొని చేసే ఆసనాలు... పది నేనుకు నిమిషాలు యోగనిద్ర, ఐదు నిమిషాలు ప్రాణాయామాలకు కేటాయించాలి. గాయిటర్ సమస్యతో బాధపడేవారు సర్వాంగాసనం, జలంధర బంధం చేయకూడదు. ఇవి కాకుండా... ఈ ఆసనాలూ వేయాలి.

మత్స్యాసనం: కాళ్లు చాపి కూర్చోవాలి. రెండు అర చేతులను పిరుదుల కింద ఉంచి, మోచేతులను వెనుక నేలకు ఆనించాలి. తలను వెనక్కి వాల్చి రాతిని పైకి లేపాలి. ఇలా వీలైనంతసేపు ఉండాలి.



జలంధర బంధం: యోగా మ్యాట్‌పై పద్మాసనంలో కూర్చొని వెన్నును నిటారుగా ఉంచి చేతులను మోకాళ్లపై పెట్టాలి. శ్వాసను బంధించి, చుబుకాన్ని ఛాతీకి నొక్కిపెట్టి వీలైనంతసేపు అలాగే ఉండాలి. ఆనంతరం తలపైకెత్తి గాలి పీల్చాలి. కొద్దిసేపు విరామం తరువాత మరో రెండుసార్లు ఇలాగే చేయాల్సి ఉంటుంది.

ఉష్ట్రాసనం: మోకాళ్ల మీద నిల్చొని నడుము వెనుక చేతులు కట్టుకుని వెనక్కి వంగాలి. ఇది తేలికే కానీ... పూర్తిస్థాయిలో ఈ ఆసనం వేయాలంటే మోకాళ్లపై నిల్చొని వెనక్కి వంగి, రెండు చేతులతో పాదాలను పట్టుకొని, తలను వెనక్కి వాల్చే ప్రయత్నం చేయాలి.

– ప్రార్థనా పవేల్
బోధి యోగా అకాడమీ

శంఖ ముద్ర: ఒక బొటనవేలిని రెండో చేతి గుప్పెట్లో మూసి మొదటి చేతి చూపుడు వేలు రెండో చేతి బొటనవేలుకు తాకించాలి. మొదటి చెయ్యి, మిగిలిన మూడు వేళ్లు చూపుడు వేలు పక్కన రెండో చేతి పిడికిలిని ఆనించాలి.

ముద్దులొలికే చిన్నారులు.. ముచ్చటైన యూనిఫాంలో!

అమ్మాయిలైతే రెండు జడలు, అబ్బాయిలైతే నీటూగా దువ్విన జుట్టు, నెక్‌టై, నడుముకో బెల్టు, భుజాలకు చిట్టిపొట్టి బ్యాగ్, వీటన్నింటినీ మరింత హైలైట్ చేసే ఇస్త్రీ నలగని యూనిఫాం.. స్కూలుకెళ్లే చిన్నారుల అందమైన ఆహార్యం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. సహజంగానే ఎంతో ముద్దొచ్చే మన పిల్లలు ఇక స్కూల్ డ్రెస్ వేసుకుంటే వాళ్ల ఎట్టిర్ అందిపోవాల్సిందే! ఇలా ముచ్చటైన యూనిఫాంలో ముస్తాబై అకట్టుకునే చిన్నారులు మీ ఇంట్లోనూ ఉన్నారా? అయితే వాలిని అదే ఎట్టిర్‌లో ఫొటోల్లో బంధించండి. వాటిని వసుంధర.నెట్ వేదికగా పంచుకోండి. ఉత్తమ ఫొటోకి చక్కటి బహుమతి అందుకోండి.

మరిన్ని వివరాల కోసం
www.vasundhara.net
సందర్శించండి

91212 92740

మనచారా తాగేద్దాం!

మిరియాలేసి మరగబెడితే ఔషధ రసం మునక్కాడలేసి గరం చేస్తే శృంగార రసం ఏమాటకామాట... రెండు టమాటాలు వేస్తే ఆసమ్ రసం. కాసిన్ని నీళ్లు.. ఇంత చింతపండు.. అంత ఉప్పు... ఇన్ని ఉల్లిపాయలు.. అన్ని ఆవాలు.. తాలింపులోకి కలవేపాకు.. చివరగా తత్వాలు పాడేటప్పుడు తంబురా శ్రుతిలా కొత్తిమీర.. చారు కాచడానికివే మూల వస్తువులు. అదనంగా ఒక్కో వస్తువు చేర్చే కొద్దీ చారు కొత్త రుచికి దారితీస్తుంది. ఒక్కో ప్రాంతానికీ వెళ్లే కొద్దీ కొంగొత్త రూపంతో స్వాగతిస్తుంది. ఆ సంగతులు మన'చారా' ఆస్వాదించండి.. మరిగేకొద్దీ రుచన్న విషయం మరవకండి..

కావాల్సినవి: క్యాబేజీ తురుము- కప్పు, క్యారెట్ ముక్కలు- పావుకప్పు, పచ్చిమిర్చి- మూడు, పుట్టగొడుగులు- పావుకప్పు, చికెన్ - పావుకిలో, ఎగ్ నూడుల్స్- 150గ్రా, ఉల్లిపాయముక్కలు- అరకప్పు, అల్లం- చిన్నది, వెల్లుల్లి పలుకలు- చెంచా, కారం- చెంచా, ఉప్పు- రుచికి తగినంత, నిమ్మరసం- రెండు చెంచాలు, నూనె- తగినంత, కొత్తిమీర- రెండు కాడలు

తయారీ: ముందుగా నూడుల్స్‌ని ఉడికించుకుని నీళ్లు వార్చి పక్కన పెట్టుకోవాలి. ఒక పాన్‌లో నూనె పోసి వేడి చేసుకుని ఉల్లిపాయ ముక్కలుని వేయించుకోవాలి. ఇందులో అల్లం, వెల్లుల్లిని సన్నగా తరిగి వేసి వేయించుకోవాలి. ఇప్పుడు పచ్చిమిర్చి, పుట్టగొడుగులు, క్యాబేజీ తురుము, క్యారెట్ తురుము వేసి వేయించుకుని ఇందులో సన్నగా తరిగిన చికెన్ ముక్కలు వేసి అవి వేగి, రంగుమారే సమయానికి నీళ్లు వేసుకోవాలి. కారం, ఉప్పు, ఉడికించిన నూడుల్స్, చివరగా నిమ్మరసం వేసి మరిగించుకుని కొత్తిమీరతో అలంకరించుకోవాలి.

కావాల్సినవి: కందిపప్పు- కప్పు, పసుపు, ఉప్పు- రుచికి తగినంత, ఆవాలు- పావుచెంచా, జీలకర్ర- అరచెంచా, లవంగాలు- రెండు, దాల్చినచెక్క- ఒకటి, పచ్చిమిర్చి- ఒకటి, వెల్లుల్లి రేకలు- నాలుగు, కరివేపాకు- రెండురెబ్బలు, బెల్లం- కొద్దిగా, నెయ్యి- కొద్దిగా.

తయారీ: ముందుగా కందిపప్పుని పసుపు, ఉప్పు, కాసిని నీళ్లు వేసి కుక్కర్‌లో ఉడికించుకోవాలి. చల్లారిన తర్వాత పప్పుని మెత్తగా మెదుపుకోవాలి. పాన్‌లో నెయ్యి వేసుకుని వేడెక్కాక ఆవాలు, లవంగాలు, దాల్చినచెక్క, యాలక్కాయ వేసి చిటపటలాడేంత వరకూ వేయించుకోవాలి. ఇందులోనే బెల్లం కూడా వేసి కరిగేంత వరకూ ఉండాలి. అప్పుడు కరివేపాకు, పచ్చిమిర్చి.. మెదిపి సిద్ధంగా పెట్టుకున్న కందిపప్పు, తగినన్ని నీళ్లు వేసి బాగా కలుపుకోవాలి. దీన్నే పెసరపప్పుతో కూడా చేసుకోవచ్చు.

కావాల్సినవి: నల్లీ జోక్స్- నాలుగు, ఉల్లిపాయ ముక్కలు- కప్పు, అల్లంవెల్లుల్లి పేస్ట్- రెండు చెంచాలు, పసుపు, ఉప్పు- రుచికి తగినంత, అవనూనె- నాలుగు చెంచాలు, బిర్యానీ ఆకులు- రెండు, దాల్చినచెక్క- రెండు, టమాటా- ఒకటి, జీలకర్ర- చెంచా, యాలకులు- రెండు, లవంగాలు- ఐదు, జాజికాయపొడి- చిటికెడు, మిరియాలు- అరచెంచా, ధనియాలపొడి- పావుచెంచా, కారం- చెంచా

తయారీ: కుక్కర్‌లో నల్లీజోక్స్, ఉల్లిపాయముక్కలు, పసుపు, ఉప్పు, అవనూనె, అల్లంవెల్లుల్లి పేస్ట్, గ్లాసున్నర నీళ్లు వేసుకుని మూతపెట్టేయాలి. దిన్నమంట మీద నలభై నిమిషాల పాటు ఉడికించుకోవాలి. మిక్సీలో జీలకర్ర, మిరియాలు, లవంగాలు, యాలకులు, అల్లంవెల్లుల్లిపేస్ట్, ఉల్లిపాయముక్కలు, దాల్చినచెక్క, జాజికాయపొడి వేసి చిటన్నింటిని రెండు చెంచాల నీళ్ల పోసి మెత్తగా పేస్టులా చేసుకోవాలి. ఒక కడాయిలో మిగిలిన అవనూనె వేసి వేడెక్కాక బిర్యానీ ఆకులు, కాసిని ఉల్లిపాయముక్కలు వేసి వేగాక.. మిక్సీలో రుబ్బి పెట్టుకున్న మసాలా మిశ్రమాన్ని వేసి దోరగా వేయించుకోవాలి. దీనికి టమాటా ముక్కలు, కారం, పసుపు, ధనియాలపొడి, ఉప్పు వేసి మరోసారి వేయించుకోవాలి. ఇప్పుడు కుక్కర్‌లో ఉడికించి పెట్టుకున్న నల్లీజోక్స్ మిశ్రమాన్ని, తగినన్ని నీళ్లను కూడా దీనికి జోడించి.. మరిగించుకొని చివరగా కొత్తిమీరతో అలంకరించుకోవాలి.

కావాల్సినవి: టమాటాలు- మూడు, నూనె- నాలుగు చెంచాలు, ఆవాలు- అరచెంచా, మినపప్పు- చెంచా, కరివేపాకు- రెండు రెబ్బలు, ఎండుమిర్చి- రెండు, వెల్లుల్లి రేకలు- నాలుగు, ఉల్లిపాయ- ఒకటి, చింతపండు గుజ్జు- అరకప్పు, పసుపు- అరచెంచా, ఉప్పు- రుచికి తగినంత, బెల్లం- కొద్దిగా, పచ్చిమిర్చి- రెండు, నీళ్లు- కప్పు, రసంపొడి- రెండు చెంచాలు, కొత్తిమీర- కొద్దిగా.

తయారీ: కడాయిలో నూనె పోసుకుని వేడెక్కాక ఆవాలు, మినపప్పు, కరివేపాకు, ఎండుమిర్చి, దంచిన వెల్లుల్లి వేసి తాలింపు చేసుకోవాలి. ఈ తాలింపులో ఉల్లిపాయలు ముక్కలు వేసి వేగాక... సన్నగా తరిగిన టమాటా ముక్కలు వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. ఇప్పుడు చింతపండు రసం, పసుపు, బెల్లంతోపాటు తగినంత ఉప్పు, తగినన్ని నీళ్లు, పచ్చిమిర్చి వేసి పావుగంట పాటు మరిగించుకుని చివరగా రసంపొడి, కొత్తిమీర వేసి దించాలి.

కావాల్సినవి:
కాయగూరలు ఉడికించిన నీళ్లు- రెండున్నకప్పులు, నూనె- రెండు చెంచాలు, ఎర్రకందిపప్పు- అరకప్పు, అన్నం- పావుకప్పు, క్యారెట్ ముక్కలు- పావుకప్పు, కొత్తిమీర కాడలు- నాలుగు, టమాటా ముక్కలు- పావుకప్పు, ఉల్లిపాయముక్కలు- అరకప్పు, సన్నగా తరిగిన వెల్లుల్లి పలుకలు- ఒకటిన్నర చెంచా, లవంగం- ఒకటి, బిర్యానీఆకు- ఒకటి, దాల్చిన చెక్క- ఒకటి, పసుపు- పావుచెంచా, కారం- పావుచెంచా, జీలకర్రపొడి- పావుచెంచా, ధనియాలపొడి- పావుచెంచా, మిరియాలపొడి- పావుచెంచా, కొబ్బరిపాలు- అరలీటరు.

తయారీ: బియ్యం, కందిపప్పుని కలిపి కడిగి ఓ ఐదు నిమిషాలపాటు పక్కన పెట్టుకోవాలి. కుక్కర్‌లో కొద్దిగా నూనె పోసుకుని వేడెక్కాక ఉల్లిపాయముక్కలు వేసి వేయించుకోవాలి. వెల్లుల్లి ముక్కలు వేసి మరో అరనిమిషం పాటు వేయించుకోవాలి. దీంట్లో కొబ్బరిపాలు తప్పించి మిగిలిన అన్నింటిని వేసి ఉడికించుకోవాలి. కుక్కర్ మూత తీసిన తర్వాత అన్నింటిని దీనికి కొబ్బరిపాలు కూడా కలిపి మిక్సీలో వేసి మెత్తగా సూప్‌లా చేసుకోవాలి.

కావాల్సినవి: టమాటా- ఒకటి, చింతపండు- నిమ్మకాయంత, నీళ్లు- రెండు కప్పులు, ఉప్పు- రుచికి తగినంత, రసంపొడి- చెంచా, కరివేపాకు- ఒక రెబ్బ, కొత్తిమీర- రెండు కాడలు, ఆవాలు- అరచెంచా, నూనె- అరచెంచా, ఇంగువ - కొద్దిగా, వెల్లుల్లిరేకలు- రెండు, ఎండుమిర్చి- ఒకటి, జీలకర్ర- అరచెంచా, మిరియాలు- అరచెంచా.

తయారీ: రోట్లో వెల్లుల్లి, ఎండుమిర్చి, జీలకర్ర, మిరియాలు వేసి కర్రాపర్రాగా దంచి పెట్టుకోవాలి. చింతపండుని రెండు కప్పుల నీళ్లలో నానబెట్టుకోవాలి. ఒక పాన్‌లో నూనె పోసి వేడి చేసుకుని ఆవాలు, కరివేపాకు, ఇంగువ వేసి చిటపటలాడుతున్నప్పుడు.. ముందుగా దంచి పెట్టుకున్న మిరియాలపొడి మిశ్రమాన్ని వేసుకోవాలి. అవి వేగాక అందులో టమాటా ముక్కలు, రసంపొడి, ఉప్పు, చింతపండు రసం వేసి మరిగించుకొని చివరిగా కొత్తిమీర వేసుకోవాలి.

తియ్యని పులావ్

తింటుంటే మసాలాఘాటు నసాలానికి అంటాలి. అది కదా పులావ్ అంటే! కాబూలీ పులావ్ ఇందుకు ఇన్నంగా ఉంటుంది. ఎండుద్రాక్షలు, బాదంపప్పులు, పిస్తా పలుకులు, నారింజ తొనలు, క్యారెట్ ముక్కలు వేసి చేసే కాబూలీ పులావ్ అష్టనిస్తాన్ జాతీయ వంటకం..

కాబూలీ పులావ్ అంటే పార్సీ భాషలో అద్భుతమైన అన్నం అని అర్థం. దీన్ని మటన్, ఎండుద్రాక్ష, బాదం, పిస్తా పలుకులు దండిగా పోసి చేస్తారు.

కావాల్సినవి: బాస్మతిబియ్యం- రెండు కప్పులు, ఉప్పు- రుచికి తగినంత, యాలకులపొడి- పావుచెంచా, జీలకర్రపొడి- పావుచెంచా, కుంకుమపువ్వు- కొద్దిగా , క్యారెట్ తురుము- పావుకప్పు, ఎండుద్రాక్ష- పావుకప్పు, నూనె- తగినంత, పంచదార- రెండు చెంచాలు, ఉప్పు- తగినంత

తయారీ: బాస్మతి బియ్యాన్ని అరగంటపాటు నానబెట్టి ఉంచుకోవాలి. వెడల్పాటి పాన్‌లో నీళ్లు, తగినంత ఉప్పు వేసి మరిగించుకోవాలి. ఇందులో బాస్మతిబియ్యాన్ని పోసి ఓ పదినిమిషాలు ఉడికించుకుంటే చాలు. నీళ్లను వడకట్టి అన్నాన్ని పక్కన ఉంచాలి. మందపాటి పాత్ర లేదా కుక్కర్ తీసుకుని నూనె పోసి వేడిచేసుకోవాలి. అందులో క్యారెట్ తురుము, పంచదార, ఎండుద్రాక్షలు వేసి వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అల్యూమినియం పాయిల్ తీసుకుని అందులో వేయించిన క్యారెట్, ఎండుద్రాక్షలని ఉంచి పాయిల్‌ని మూసేయాలి. మిగిలిన నూనెను పక్కన పెట్టుకోవాలి. క్యారెట్లు వేయించుకున్న కుక్కర్‌ని పొయ్యిమీద నేరుగా కాకుండా ఒక పెనం పెట్టి దానిపై తక్కువ మంటమీద ఉంచాలి. ఇందులో ఉడికించిన బాస్మతి బియ్యాన్ని వేసి అందులో ఓ పక్కగా అల్యూమినియం పాయిల్‌ని ఉంచాలి. అన్నంపైన పైన యాలకుల పొడి, జీలకర్రపొడి చల్లి.. మిగిలిన నూనెను కూడా వేసుకోవాలి. కుక్కర్ మూత పెట్టకుండా పావుగంటపాటు ఉడికించుకోవాలి. పాయిల్‌లోని క్యారెట్, ఎండుద్రాక్షలు, కుంకుమపువ్వు అన్నంలో కలుపుకుంటే కాబూలీ పులావ్ రెడీ.

వంకాయ ఆవకాయ!

కావాల్సినవి: ముదురు వంకాయలు- 500గ్రా, చింతపండు- 150గ్రా, ఉప్పు- 100గ్రా, కారం- 250గ్రా, వెల్లుల్లి- 100గ్రా, మెంతిపిండి- చెంచా, పసుపు- తగినంత, ఇంగువ- తగినంత, పోపు దినుసులు, నూనె- పావుకిలో **తయారీ:** చింతపండులో వేడినీళ్లు పోసి అరగంటపాటు నానబెట్టి ఉంచుకోవాలి. వంకాయలను కడిగి శుభ్రం చేసి, తడి లేకుండా తుడుచుకోవాలి. వీటిని అంగుళం పొడవు ఉండేట్టుగా ముక్కలు కోసుకుని ఒక గిన్నెలో వేసి వెంటనే ఉప్పు కలిపి మూత పెట్టేయాలి. ఇప్పుడు చింతపండులో, పసుపు, కారం వేసుకుని మెత్తగా రుబ్బి ముక్కల్లో వేసుకోవాలి. ఆపై దంచిన వెల్లుల్లి, మెంతిపిండి కూడా కలుపుకోవాలి. చివరిగా ఇంగువ వేసి తాలింపు పెట్టుకుని అది చల్లారిన తర్వాత వంకాయ ముక్కల్లో కలుపుకోవాలి. తడి తగలకుండా ఉంటే ఈ పచ్చడి ఏడాది వరకూ నిల్వ ఉంటుంది.

–వాసిరెడ్డి విజయలక్ష్మి

తేదీ ఫిక్స్ చేయండి!

మిగిలిపోయిన ఇడ్లీపిండి... మర్చిపోయిన కూర... దాచిపెట్టిన దారు... ఇలా ఫ్రిజ్‌లోంచి తీసేకొద్దీ బయటకు వస్తూనే ఉంటాయి. సాస్‌లు, పొడులు ఒకటేంటి అన్నీ ఫ్రిజ్‌లోనే దాచి ఉంచితాం కదా.. మనమంతా! ఒక్కోసారి ఇలా చాలా కాలం తర్వాత బయటపడిన వాటిని తయారీదారులు. ఈ డయల్ స్టోరేజ్ పాత్రలన్నైన మూతలకి నెల, తేదీ నమోదు చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. పదార్థాలని దాచిపెట్టిన తర్వాత అని ఎంత కాలం వరకూ నిల్వ ఉంటాయో చూసుకుని మూతపై ఉండే డయల్‌ని తిప్పి తేదీ, నెల నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డబ్బాని చూసినప్పుడు ఇది వాడాలి లేకపోతే పాడయిపోతాయి అనే ఆలోచన రాగానే తీసి వాడతాం కాబట్టి వృథాని అరికట్టవచ్చు.

సుప్రీంకు మరో ఐదుగురు ఎమ్మెల్యేలు

- తమ రాజీనామాలను స్వీకరు అంగీకరించేలా చూడాలని విన్నపం
- రిసార్టుల్లోనే ఎమ్మెల్యేలు
- మంతనాల్లో కాంగ్రెస్ అగ్రనేతలు
- కర్ణాటకంలో బుజ్జగింపుల పర్వం

ఈనాడు డిజిటల్ - బెంగళూరు

కర్ణాటకలో మరో ఐదుగురు ఎమ్మెల్యేలు తమ రాజీనామాలను ఆమోదించేలా స్పీకరను అదేశించమని కోరుతూ శనివారం సుప్రీంకోర్టు మెట్టెక్కారు. ఈనెల 6న రాజీనామా చేసిన ఎమ్మెల్యేలలో పది మంది సుప్రీంకోర్టును ఆశ్రయించి మంగళవారం తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. మిగిలిన వారిలో డాక్టర్ సుధాకర్, ఎం.టి.బి.నాగరాజు, రోషన్‌బేగ్, మునిరత్న, ఆనంద్‌సింగ్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సాయంతో శనివారం పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారాన చేపట్టే విచారణతోనే తమ విన్నపాన్ని కూడా పరిశీలించి, రాజీనామాలు అంగీకరించేలా చూడాలని కోరారు.

అనర్హత వేటు భయం?

రాజీనామా చేసిన వారలో ఇద్దరిపై మాత్రం అనర్హత వేటు తప్పేలా లేదు. ఆ విషయాన్ని స్పష్టం చేసేలా స్పీకర్ రమేశ్ కుమార్ శనివారం సుప్రీంకోర్టుకు ఓ అఫిడవిట్ దాఖలు చేశారు. "గోకాక్ ఎమ్మెల్యే రమేశ్ జార్కిహొళి, అథణి ఎమ్మెల్యే మహేశ్ కుమటహళ్లిపై ఏజిపిన రిలీగేషన్ పార్టీ ఫిర్యాదు చేసింది. వీరికి నోటీసులు ఇచ్చిన తర్వాత విచారణ కూడా జరిపాం. ఇక వీరిపై తీర్పు మాత్రమే మిగిలి ఉంది" అని స్పీకర్ సుప్రీంకోర్టుకు వివరించారు. మరో వైపు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు సోమవారం నాటి ఆసెంబ్లీ సమావేశాల్లో తమకు ప్రతిపక్ష ఆసనాల్లో కూర్చునే అవకాశం కల్పించాలని స్పీకర్‌కు విన్నవించారు.

శనివారం షిర్డీ సాయిబాబా దర్శనానికి వెళుతున్న కర్ణాటక అసంతృప్త నేతలు.. ఆలయ ట్రస్టు ప్రతినిధుల సత్కారం అందుకుంటున్న రమేశ్ జార్కిహొళి

దారికొస్తున్న ఎమ్మెల్యేలు

విశ్వాసపరీక్షకు సిద్ధమైన కాంగ్రెస్- జనతాదళ్ మిత్రపక్షాల నేతలు తమ సంఖ్యా బలాన్ని పెంచుకునేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒకరిద్దరితో కాంగ్రెస్ నేతలు చేసిన మంతనాలు వల ప్రదం అయ్యేలా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. హోసకోట ఎమ్మెల్యే- మంత్రి ఎం.టి.బి.నాగరాజుతో కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, డాక్టర్ జి.పరమేశ్వర్, శివకుమార్ దాదాపు ఐదు గంటల పాటు బెంగళూరులో సుదీర్ఘ మంతనాలు సాగించారు. తన రాజీనామాపై పునఃపరిశీలన చేస్తానని ఎమ్మెల్యే చెప్పటం మిత్రపక్షాలకు ఊరటనిచ్చింది. సీనియర్ నేత రామలింగారెడ్డితోనూ పార్టీ నేతలు సాగిస్తున్న చర్చలు ఫలిస్తున్నట్టే కనిపించాయి. ఈనెల 15న స్పీకర్ విచారణకు ఆయన హాజరు కావాల్సి ఉండగా, ఆ తర్వాత తన నిర్ణయం ప్రకటిస్తానన్నారు. తాను ఆసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని చెప్పటం మిత్రపక్షాలకు ఊరటనిస్తోంది. ఆయన దారికి వస్తే నగరానికి చెందిన మరో ముగ్గురు ఎమ్మెల్యేలు మనసు మార్చుకున్నట్లేనని కాంగ్రెస్ భావిస్తోంది. మరో వైపు ప్రతిపక్షం భాజపా కూడా 'ఆపరేషన్ రివర్స్'కు బలి కాకుండా నగర శివారులోని రిసార్టులో రక్షణ కల్పించింది. జనతాదళ్ ఎమ్మెల్యేలు సైతం ఈనెల 15 వరకు రిసార్టుల్లోనే ఉండేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో కేవలం 40 మంది మాత్రమే రిసార్టుల్లో ఉండగా రాజీనామా చేసిన ఐదుగురు ఎమ్మెల్యేలతో పాటు మరో 20 మంది తమ నియోజకవర్గాలనే ఉండిపోవటం గమనార్హం. ఊరి యలోనే విశ్రమించిన పది మంది ఎమ్మెల్యేలు శనివారం షిర్డీ దేవాలయం సందర్శించి తిరిగి హోటళ్లకు చేరుకున్నారు.

సోమవారంనాడే విశ్వాస పరీక్షకు సిద్ధం కావాలని భాజపా డిమాండ్

రాజీనామాలు ఆమోదించాలంటూ శాసనసభ్యుల వినతి నేపథ్యంలో మంగళవారం సుప్రీంకోర్టు తీర్పు వెలడికానుంది. సోమవారం కుమారస్వామి విశ్వాస పరీక్షకు సిద్ధం కావాలని భాజపా డిమాండ్ చేసింది. ఈ పరిణామాల తర్వాతే మా కార్యాచరణ ఏమిటో వెల్లడిస్తామని పార్టీ అధ్యక్షుడు యడ్యూరప్ప ప్రకటించారు.

బడ్జెట్ బిల్లు పైనే వెంగ

ముఖ్యమంత్రి కుమారస్వామి ఇప్పటికే విశ్వాస పరీక్షకు సిద్ధమయ్యారు. ఆ పరీక్ష ఎప్పుడో స్పీకర్ గడువు ఇవ్వలేదు. పీఠానికి త్వరగా విశ్వాస పరీక్ష నెగ్గాలనేది ముఖ్య మంత్రి ఎత్తుగడ. అన్నింటికీ మించి గత ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన 2019-20 బడ్జెట్‌కు లిఖిత పూర్వక ఆమోదం మాత్రమే లభించింది. ఈ బడ్జెట్ సభామోదానికి ముఖ్యమంత్రి నాలుగు నెలల సమయాన్ని కోరారు. ఆ గడువు ఈనెల 30న ముగియనుంది. ప్రస్తుత శాసనసభ సమావేశాలు 26తో ముగిసిపోతాయి. ఆర్థిక బిల్లుకు సభ్యుల మద్దతు లభించకపోతే ప్రభుత్వ పతనం అయిం. రానున్న సోమవారం నుంచి సభలో చోటు చేసుకునే ప్రతి సంఘటనా కీలకమే.

సభలో బలాబలాలు

మొత్తం స్థానాలు :	224
భాజపా : 105+2 (స్వతంత్రుల మద్దతు):	107
కాంగ్రెస్ : 78-13 (రాజీనామాలు):	65
జనతాదళ్: 37-3 (రాజీనామాలు):	34
బీఎస్‌పీ (మైత్రి కూటమికి మద్దతు):	1
స్పీకర్ (కాంగ్రెస్):	1
మేజిక్ నంబరు :	105

ముసాయిదా పురపాలక చట్టానికి న్యాయశాఖ ఆమోదం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నూతన పురపాలక చట్టం ముసాయిదాకు శనివారం న్యాయశాఖ ఆమోదం తెలిపింది. పురపాలనలో సంస్కరణల కోసం ఉద్దేశించిన ఈ చట్టాన్ని ప్రభుత్వం శాసనసభలో బిల్లు రూపంలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. గురువారం దీనిని న్యాయశాఖ పరిశీలనకు పంపగా.. అది కాసేపు పరిశీలించి, ఆమోదం తెలిపారు. ముసాయిదాను సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని నిర్ణయించారు.

జాతీయ క్రీడా విశ్వవిద్యాలయంలో.. రాష్ట్ర గిరిజన విద్యార్థికి ప్రవేశం

ఈనాడు, హైదరాబాద్: మణిపూర్ రాష్ట్రం ఇంఫాల్‌లోని జాతీయ క్రీడా విశ్వవిద్యాలయంలో బాలానగర్ తెండాలా గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన హరిలాల్ రమావత్ ప్రవేశం పొందాడు. తెలంగాణ నుంచి ఈ యూనివర్సిటీలో ప్రవేశం పొందిన తొలి విద్యార్థిగా రికార్డు సాధించాడు. ఇక్కడి డిగ్రీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో జాతీయస్థాయిలో మూడో ర్యాంకు శ్రమించి సాధించాడు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని గిరిజన గ్రామానికి చెందిన హరిలాల్ తండ్రి దిన్యూగుడు. తల్లి కూలిపని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. హరిలాల్ కనబరిచిన ప్రతిభ పట్ల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ నుంచి ఆరుగురు ఎస్సై పోస్టులకు ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: పోలీసుశాఖలో ఎస్సై పోస్టులకు ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ తీసుకున్న అభ్యర్థులే ఆరుగురు ఎంపికయ్యారని ఎస్సీ సంక్షేమశాఖ డైరెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు. తెలంగాణ ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు దాదాపు 750 మంది వివిధ పోస్టులకు ఎంపికయ్యారని పేర్కొన్నారు.

తెలంగాణ పరిపాలనలో.. సాంకేతిక పరిజ్ఞానం భేష్

అభినందించిన బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో పరిపాలన మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు బిగ్‌డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ), మిషన్ లెర్నింగ్, బ్లాక్‌చైన్ టెక్నాలజీ వినియోగంపై బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం సంతోషం వ్యక్తం చేసింది. నీతి ఆయోగ్ సంహతో మేరకు బంగ్లాదేశ్ ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి మహ్మద్ అజీజుల్ ఆలం నేతృత్వంలోని 12 మంది అధికారుల బృందం రెండ్రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా శనివారం ఈసీఐఎల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావుతో భేటీ అయింది. పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ఈసీఐఎల్ డైరెక్టర్ వారికి వివరించారు. బంజారాహిల్స్‌లోని మీసేవ కేంద్రాన్ని ప్రతినిధి బృందం పరిశీలించింది. ప్రజలకు అందుతున్న సేవల వివరాల్లో తెలుసుకుంది. అనంతరం తెలంగాణ టీహబ్‌నూ సందర్శించింది.

పురపాలికల్లో 20% టికెట్లు మైనారిటీలకు ఇవ్వాలి

తెదేపా మైనారిటీ విభాగం తీర్మానం

ఈనాడు, హైదరాబాద్ : పురపాలక ఎన్నికల్లో 20 శాతం టికెట్లను మైనారిటీలకు ఇవ్వాలని తెలుగుదేశం మైనారిటీ విభాగం కోరింది. ఈ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తాజుద్దీన్ అధ్యక్షతన శనివారం ఎన్టీఆర్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. తెలంగాణలో మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడాలని నిర్ణయించినట్లు తాజుద్దీన్ చెప్పారు. మైనారిటీలకు ఉపాధి కోసం బ్యాంకులతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. మైనారిటీ నేతలు మహ్మద్ జఫ్రీ, తాహేర్, సయ్యద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ విద్యను రద్దు చేయాలి'

సదస్సులో మాట్లాడుతున్న మురళి

ఈనాడు, హైదరాబాద్: దేశంలో ప్రైవేట్ విద్యను పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర అధ్యక్ష విభాగం సంచాలకుడు ఆకునూరి మురళి అన్నారు. అప్పుడే ప్రభుత్వ విద్య ద్వారా అందరికీ సమాన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, అందుకు మరో పోరాటం అవసరమన్నారు. తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యా విధానం- కస్తూరి రంగన్ కమిటీ సిఫారుసులు అనే అంశంపై శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. మద్యప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆచార్యుడు బుర్రా రమేష్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో అత్యవసర సంక్షోభం ఉందని నివేదిక ఆంగీకరించిందని, అయితే విద్యా సంక్షోభమే ఉందన్నారు. కార్యక్రమంలో ఆధ్యాపకుడు ఎడమ శ్రీనివాసరెడ్డి, టీపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కె.వేణుగోపాల్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెయ్యి కళాశాలలకు స్వయంప్రతిపత్తి హోదా

- ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం
- యూజీసీ సభ్యుడు ఆచార్య గోపాలరెడ్డి

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం 1000 కళాశాలలను స్వయం ప్రతిపత్తి (ఆటానమస్) విద్యాసంస్థలుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని యూజీసీ సభ్యుడు ఆచార్య జి.గోపాలరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(వీబీఐటీ)కి యూజీసీ స్వయంప్రతిపత్తి హోదా ప్రదానత్రాన్ని కళాశాల వైస్చైర్మన్ గొంతు రాఘవ గోపాలరెడ్డి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 46 వేల కళాశాలలు ఉండగా 800 కళాశాలలకు మాత్రమే స్వయంప్రతిపత్తి హోదా ఉందని చెప్పారు. తెలంగాణలో 26 కళాశాలలకు మాత్రమే ఉందని, అందులో వీబీఐటీ ఒకటని తెలిపారు. దేశంలో భవిష్యత్తు అంతా స్వయంప్రతిపత్తి విద్యాసంస్థలదేనని పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానంలోనూ అనుబంధ కళాశాలలనేవి ఉండవని ప్రతిపాదించారని ఆయన గుర్తుచేశారు. కళాశాలలు స్వయంప్రతిపత్తి వైపు వెళ్తే పరిశోధనలు కూడా పెరుగుతాయని చెప్పారు. వచ్చే నిలలో స్వయంప్రతిపత్తి కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించి స్వయంప్రతిపత్తి హోదాపై వారి అభిప్రాయాలను స్వీకరిస్తామన్నారు. జేఎన్‌టీయూహెచ్ మాజీ ఉపకులపతి ఆచార్య డీఎన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాపకులు సాంకేతికతను వినియోగించి బోధన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వీబీఐటీ కార్యదర్శి మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న గోపాలరెడ్డి. పక్కన మనోహర్‌రెడ్డి, డీఎన్‌రెడ్డి, గొంతురాఘవ

19 నుంచి డీఫార్మసీలో ప్రవేశానికి కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాలల్లో డీఫార్మసీలో ప్రవేశానికి ఈనెల 19వ తేదీ నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇంటర్ మార్కులు ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటికే రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) ర్యాంకులు కేటాయించింది. వారికి కౌన్సెలింగ్ జరిపి సీట్లు కేటాయిస్తామని, మరింత సమాచారాన్ని ఈనెల 17 నుంచి తెలుసుకోవచ్చని డీఫార్మసీ ప్రవేశాల కమిటీ కన్వీనర్ నవీన్ మిత్తల్ తెలిపారు. సగం సీట్లు ఎంపీసీ, సగం సీట్లు బైపీసీ విద్యార్థులకు కేటాయిస్తామని వివరించారు.

కౌన్సెలింగ్ కాలపట్టిక ఇదీ...

- జులై 19: ఆన్‌లైన్ ద్వారా ప్రాథమిక సమాచారం నింపడం, ప్రాసెసింగ్ రుసుం చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుకింగ్ చేసుకోవడం
- జులై 20 : ధ్రువపత్రాల పరిశీలన
- జులై 20-21వ తేదీ వరకు: అప్షన్లు ఇచ్చుకోవడం
- జులై 22: సీట్ల కేటాయింపు
- జులై 22-24వ తేదీ వరకు: వెబ్‌సైట్ నుంచి రుసుం చెల్లింపు, స్వయంగా హాజరు, కళాశాలల్లో చేరడం.

యూజీసీ నెట్ ఫలితాల విడుదల

ఈనాడు, దిల్లీ: యూజీసీ నెట్-జూన్ 2019 ఫలితాలు విడుదలయ్యాయి. జూన్ 20, 26 తేదీల్లో దేశవ్యాప్తంగా ఉన్న 237 నగరాల్లో నిర్వహించిన నెట్ పరీక్ష ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. 81 సబ్జెక్టుల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 9.42 లక్షలమంది అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోగా 6.81 లక్షల మంది హాజరయ్యారు. అందులో జనరల్ స్టాండర్డ్ ప్రొఫెషనల్ పోస్టులకు 50,945 మంది అర్హత సాధించారు.

తెరాసను గద్దె దించేది కాంగ్రెస్సే: ఉత్తమ్

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: తెరాసను గద్దె దించేది కాంగ్రెస్సేనని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో శనివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లక్ష్మీ లాటరీ పద్ధతిలో రాష్ట్రంలో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన భాజపా ఊహల్లో బతుకుతోందన్నారు. రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తి కాంగ్రెస్సేనన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. రాష్ట్రంలో 130 పురపాలికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగిస్తుందని దీమా వ్యక్తం చేశారు.

'పాత చట్టం ప్రకారమే పుర ఎన్నికలు జరపాలి'

హైదరాబాద్, న్యూస్‌టుడే: ప్రస్తుతం అమలులో ఉన్న మున్సిపల్ చట్టం ప్రకారమే పురపాలక ఎన్నికలు నిర్వహించాలని టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ వైస్చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం అవలంబిస్తున్న విధానంపై శశిధర్‌రెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో శనివారం కమిటీ సభ్యులు సమావేశమై చర్చించారు.

పథక రచన ఒకరిది.. చంపింది ముగ్గురు

- రూ.22 కోట్లు ఇవ్వలేదన్న కోపం
- రాంప్రసాద్ హత్యకేసులో పలు అంశాలు వెలుగులోకి

ఈనాడు, హైదరాబాద్: విజయవాడకు చెందిన స్టీల్ వ్యాపారి రాంప్రసాద్‌ను ఎవరు చంపారనే అంశంపై పంజాగుట్ట పోలీసులు స్పష్టతకు వచ్చారు. రాంప్రసాద్‌ను హత్య చేసేందుకు అతని కంపెనీలోని భాగస్వామి పథకం రచిస్తే.. ముగ్గురు రాంప్రసాద్‌పై కత్తులతో దాడి చేసి చంపేశారు. వీరితో పాటు మరో ఆరుగురు పాల్గొన్నారు. ఈ కేసులో ఇప్పటివరకూ హతుడు రాంప్రసాద్ వ్యాపార భాగస్వామి కోగంటి సత్యం, శ్యామ్, బోటూ, ప్రసాద్, ఆనంద్, ప్రసాద్, రాము, ప్రీతమ్ సహా మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వీరు చెప్పిన అంశాల ఆధారంగా పదుల సంఖ్యలో సాక్ష్యధారాలు సేకరించారు. వీటికి బలం చేకూర్చేలా సమగ్ర సాంకేతిక ఆధారాలను గుర్తించారు.

హత్య జరిగిన రోజు పంజాగుట్టలోని రాంప్రసాద్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఈ పది మంది ఉన్నారని తెలుసుకున్నారు. ఒక నిందితుడు పరారీలో ఉండటంతో అతన్ని పట్టుకున్నాక.. హత్య కేసులో ప్రమేయం ఉన్న నిందితుల అరెస్టు ప్రకటించనున్నారు. మరోవైపు నిందితుల నేర చరిత్రను తెలుసుకునేందుకు పంజాగుట్ట పోలీసులు శనివారం రాత్రి విజయవాడకు వెళ్లినట్లు తెలిసింది. ఇక మృతుడి భార్య వైదేహి తన భర్తను కోగంటి సత్యం చంపించాడంటూ పోలీసులకు తెలిపారు. సత్యం అనుచరుడు శ్యామ్‌ను తన భర్త బాగా చూసుకునేవారని, అతని ఇంట్లో శుభకార్యానికి రూ.5 లక్షలు ఇచ్చారని వివరించారు.

ఆర్థిక లావాదేవీలు.. తీవ్ర వేధింపులు

రాంప్రసాద్ హత్యకేసులో పంజాగుట్ట పోలీసులు విజయవాడ, హైదరాబాద్‌లలో 63 మంది నుంచి సాక్ష్యధారాలను సేకరించారు. హతుడు రాంప్రసాద్ కుటుంబసభ్యులు, ఆడిన కారు డ్రైవర్ రమేశ్ వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీలు, తీవ్ర వేధింపులే రాంప్రసాద్ హత్యకు ప్రధాన కారణాలని నిర్ధరణకి వచ్చారు. రాంప్రసాద్ తనను తీవ్రంగా వేధిస్తున్నారని, పోలీస్ అధికారులతో పోన్లు చేయించి రాత్రివేళల్లో రాజాలకు రమ్మంటూ వేధిస్తున్నారని ఆయన భాగస్వామి కక్ష పెంచుకున్నాడని తెలుసుకున్నారు. రాంప్రసాద్, కోగంటి సత్యంల మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలు.. విభేదాలను రేపినట్లు గుర్తించారు. ముఖ్యంగా తనకు రూ.22 కోట్లు ఇవ్వాలంటూ రాంప్రసాద్‌ను ఆతని వ్యాపార భాగస్వామి కొద్దినెలల నుంచి ఒత్తిడి చేస్తున్నాడని పోలీసులు తెలుసుకున్నారు. మీరే నాకు రూ.50 కోట్లు ఇవ్వాలంటూ రాంప్రసాద్ అతనికి లెఖ్ఖలు చూపించారని, అప్పటి నుంచి ఇద్దరి మధ్య వైరం పెరిగిందని పోలీసులు గుర్తించారు. వీటి కారణంగానే రాంప్రసాద్‌ను చంపాలంటూ భాగస్వామి పథకం రచించాడని తెలుసుకున్నారు. పథకాన్ని అమలు చేసేందుకు ఆయన అనుచరుల్లతో పాటు నేరచరిత్ర లేని కొత్త వ్యక్తులను ప్రణాళికలో భాగం చేశారని పోలీసులు ఆధారాలు సేకరించారు. "రాంప్రసాద్‌పై విజయవాడలో కేసు నమోదైంది. ఆతన్ని మనం పట్టించాలి. ఆతని కదలికలను గమనించి మాకు సమాచారం ఇస్తే.. విజయవాడ పోలీసులకు చెబుతాం" అంటూ హత్యకు ప్రణాళిక రచించిన కీలక వ్యక్తి ఒక విద్యార్థికి చెప్పి హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. రాంప్రసాద్ కార్యాలయం సమీపంలో ఒక గదిని అద్దెకు తీసుకుని ఆ విద్యార్థిని అందులో ఉండమన్నారు. అతను చెప్పిన సమాచారం ఆధారంగా రెండు, మూడు రోజులపాటు రాంప్రసాద్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి ఈ నెల ఆరో తేదీ రాత్రి అతన్ని అంత మొందించారని పోలీసులు తమ పరిశోధనలో గుర్తించారు.

మంథని వద్ద గోదావరిలో జలకళ

విలోచవరం చేరిన కాళేశ్వరం జలాలు

మంథని, కాళేశ్వరం, న్యూస్‌టుడే: భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెద్దపల్లి జిల్లాలో ఉన్న గోదావరిలోకి జలాలు జారా మెనక్కి వస్తున్నాయి. శనివారం సాయంత్రానికి పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం వరకు నీరు చేరింది. మరో మూడు రోజుల్లో కాసేపేట శివారులోని అన్నారం పంపుహౌస్ వరకు కాళేశ్వరం జలాలు చేరుతాయని అధికారులు అంచనా. మంథని గోదావరి వద్ద పుష్కరఘాట్ తొలిమెట్టు వరకు నీరు రావడంతో జలకళ తొణికిసలాడుతోంది. పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్టమధుకర్, తెరాస నేతలు మంథని గోదావరి తీర్పాన్ని సందర్శించి నీటిమట్టాన్ని పరిశీలించారు. గోదావరి వద్దకు సందర్శకుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా జనపన కంచె ఏర్పాటు చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లను మూసివేయడంతో ఎగువన కన్నెపల్లి పంపుహౌస్ వైపు ప్రవాహం బాగా మెనక్కి వస్తోంది. మేడిగడ్డ జలాశయంలో 5 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కన్నెపల్లి పంపుహౌస్ పంపులు శనివారం మూడు (3, 4, 6) పనిచేయగా ఆరు పైపుల నుంచి గ్రావిటీ కాలువలోకి గోదావరి జలాలు చేరాయి. అన్నారం బ్యారేజీలో 3 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కాళేశ్వరం ఈఎన్సీ వెంకటేశ్వర్లు తెలిపారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు.. చకిలం లలితాదేవి కన్నుమూత

చకిలం లలితాదేవి

కుడుకుడరేడ్డు, న్యూస్‌టుడే: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చకిలం లలితాదేవి(93) కన్నుమూశారు. ఆనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన లలితాదేవి తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ చేతబట్టి రజాకార్లపై దండెత్తారు. నిజాం వ్యతిరేక పోరాటంలో ఆమెను పోలీసులు అరెస్టు చేసి బొరుగాబాద్ జైలులో నిర్బంధించారు. గర్భిణిగా ఉన్న ఆమె జైలులోనే మగబిడ్డను ప్రసవించారు. భర్త తిరుమలరావు ఆదుగురాజులట్టే నడుస్తూ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజం, బీమిరెడ్డి నర్సింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, ఆరుట్ల కమలాదేవితో కలిసి పనిచేశారు. పగలూరాత్రీ తేడా లేకుండా గుర్రపు స్వారీ చేస్తూ గ్రామాల్లో ప్రజలను చైతన్యపరుస్తూ రజాకార్లకు కంటి మీద కునుకు లేకుండా చేశారు. సాయుధ పోరాటం అనంతరం సూర్యాపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేశారు.

ఫలించిన బయోమెట్రిక్

- గాడిన పడిన సంక్షేమ వసతి గృహాల పాలన
- 30 వేల మంది బోగస్ విద్యార్థుల తొలగింపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు లేకున్నా.. వారి పేరిట నిధులను స్వాహా చేస్తున్న అక్రమార్కులకు సంక్షేమ శాఖలు అడ్డుకట్ట వేశాయి. ఎళ్లగా కొనసాగుతున్న అవినీతికి ఒక్క యంత్రంతో ముకుతాడు వేశాయి. ప్రతి విద్యార్థికి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేయడం ద్వారా ఏడాది కాలంలోనే అన్ని సంక్షేమ శాఖల్లో దాదాపు 30 వేల మంది బోగస్ విద్యార్థుల్ని (రికార్డుల్లో మాత్రమే కనిపించే) తొలగించాయి. కొన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులు ఏళ్లుగా విద్యార్థుల వాస్తవిక సంఖ్య కన్నా.. ఎక్కువ మంది ఉన్నట్లు చూపుతూ నిధులు పక్కదారి పట్టిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇదే ఆరోపణలపై గతంలో పలువురు వసతి గృహాల సంక్షేమాధికారులకు తాఖీదులు జారీ చేశారు. అయినా పరిస్థితిలో పెద్దగా మార్పు రావడం లేదని సంక్షేమ శాఖ గుర్తించింది. అవినీతి, అక్రమాలను తగ్గించడంతోపాటు విద్యార్థులకు సరివడా పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేసింది.

నిత్య పర్యవేక్షణతో కొలిక్కి

ప్రతిరోజూ హాజరైన విద్యార్థుల సంఖ్య ఆధారంగా బిల్లులను రూపొందించి, ఆ మేరకే నిధులను విడుదల చేసేలా మార్గదర్శకాలు రూపొందాయి. హాజరు వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఆయా శాఖల సందాలకు కార్యాలయాల్లో ఆన్‌లైన్ డ్యాష్ బోర్డులు ఏర్పాటయ్యాయి. "గత విద్యా సంవత్సరం మధ్యలో ప్రారంభమైన ఈ ప్రయత్నాలు ఫలితాలు ఇస్తాయని, ఆన్‌లైన్ ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరుతో ఒక్క టీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లో దాదాపు 15 వేలకు పైగా బోగస్ విద్యార్థులను రికార్డుల నుంచి తొలగించాం" అని అధికారులు వెల్లడించారు. ఇదే తరహాలో గత ఏడాదితో పోలిస్తే ప్రీమెట్రిక్ వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య 15 వేలకు పైగా తగ్గిందని తెలిపారు. దీన్నబట్టి గతంలో 30 వేల మంది బోగస్ విద్యార్థులు నమోదైనట్లు భావిస్తున్నామని వెల్లడించారు.

షిర్డీలో దారుణం

వృద్ధ దంపతులు సహా వారి మనవరాలి గొంతు కోసిన

ఈనాడు బిజినెస్ వారాంతం

రెండేళ్లకోసారి మార్చేస్తున్నారు

- టీవీలపై మారుతున్న యువత ధోరణి
- కలిసొస్తున్న అందుబాటు ధరలు
- 65 అంగుళాల టీవీలూ రూ.50,000లోపే
- స్మార్ట్‌ఫోన్ తరహాలోనే ఎన్నో మార్పులు

ముసుపు టీవీ బాగా పాడైతే తప్ప కొత్త టీవీ గురించి ఆలోచించేవాళ్లు కాదు. సీఆర్‌టీ టీవీలను దతఖాబ్జాలుగా వాడిన వారెందరో. అదే ఇప్పుడు ఎల్‌ఈడీ టీవీలు.. ముఖ్యంగా స్మార్ట్ టీవీలను చూస్తే, రెండు-మూడేళ్లకే మోడల్‌ను మారుస్తున్న వారి సంఖ్య అధికమవుతోంది. అధునాతన సాంకేతికత, వినూత్న సదుపాయాలతో కొత్త మోడళ్లు విరివిగా విడుదలవుతున్నందున, మొబైల్ ఫోన్లను మార్చినట్లుగానే పాత టీవీలను ఇచ్చి కొత్త స్మార్ట్‌టీవీలను యువత కొనుగోలు చేస్తోంది. కంపెనీలు కూడా అమ్మకాలు పెంచుకునేందుకు స్మార్ట్‌ఫోన్ సాంకేతికతకు దీటుగా స్మార్ట్‌టీవీలను తయారు చేస్తున్నాయి. ప్రపంచకప్ క్రికెట్ జరుగుతుండటంతో పెద్దతెరల ఎల్‌ఈడీ టీవీలను కంపెనీలు అందుబాటు ధరల్లో విడుదల చేస్తున్నాయి. ఇవి వినియోగదారులను సులభంగా ఆకట్టుకుంటున్నాయి. తక్కువ ధరలో లభిస్తాయిదాగా.. కొనేద్దాం అని తొందర పడకుండా, విక్రయానంతర సేవలు ఎలా ఉన్నాయో చూసుకున్నాకే ముందడుగు వేస్తే, ఇబ్బంది పడకుండా ఉంటారు.

ఈనాడు వాణిజ్య విభాగం

ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికత, సదుపాయాలతో ఆకర్షణీయంగా తయారవుతున్న స్మార్ట్ టీవీల ధరలు అన్ని వర్గాలకూ అందుబాటులో ఉంటున్నాయి. ఇదే యువత రెండేళ్లకోసారి టీవీలు మార్చడానికి కారణమవుతోంది. సోనీ, ఎల్‌జీ, శాంసంగ్ వంటి దిగ్గజ కంపెనీలు రెండేళ్ల క్రితం 32 అంగుళాల ఎల్‌ఈడీలను రూ.30 వేలకు పైగా విక్రయిస్తున్న సమయంలో, 43 అంగుళాల ఎల్‌ఈడీలను రూ.26 వేల శ్రేణిలో అందుబాటులోకి తెచ్చి మైక్రోమ్యాక్స్, జీనీఎల్, శాన్యో వంటి కంపెనీలు తమ విపణి రీతునే మార్చేశాయి. తరవాత స్మార్ట్‌టీవీల వంతు వచ్చింది. వైఫై లేదా వైరుతో ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇస్తే, యూట్యూబ్ సహా హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్‌ప్రైమ్ వంటి పోర్టళ్లలో ఆన్‌లైన్ వీడియోలు తిలకించే వీలు స్మార్ట్‌టీవీల్లో కలుగుతోంది. ఫేస్‌బుక్, మెసెంజర్ వంటి సామాజిక మాధ్యమాల చాటింగ్ కూడా టీవీ తెరపై చేసుకోవచ్చు. జీమెయిల్, ఇన్‌స్టాగ్రామ్ వంటివీ చూసుకోవచ్చు. స్మార్ట్‌ఫోన్‌ను స్మార్ట్ టీవీకి అనుసంధానిస్తే, మొబైల్ తెరను టీవీపై చూసుకోవచ్చు. వైఫై, స్క్రైబ్ వంటి యాప్‌లతో వీడియోకాల్లకు స్మార్ట్‌టీవీ తెరను వినియోగించుకోవచ్చు. అందుకే అంతకంతకూ స్మార్ట్‌టీవీలకు ఆదరణ పెరుగుతోంది. 16 జీబీ మెమొరీతో కూడా స్మార్ట్ టీవీలు వస్తున్నాయి. సాంకేతికత, వీడియో మారుతున్నందున, ఫోన్ మాదిరి టీవీలనూ 2-3 ఏళ్లకు మార్చేస్తున్నారని విశ్లేషణలు చెబుతున్నారు.

కంపెనీల పోటాపోటీ

గూగుల్‌తో ఒప్పందం చేసుకుని, అధికారికంగా ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టం (ఓఎస్)తో స్మార్ట్‌టీవీలను కంపెనీలు తయారు చేస్తున్నాయి. దీనివల్ల ఆండ్రాయిడ్‌లో తాజా వెర్షన్‌ను ఓఎస్‌గా వినియోగిస్తున్నాయి. దీనితో పాటు టీవీలో నిక్షిప్తం చేసిన యాప్‌లు కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నాయి. గూగుల్ క్రోమ్‌కాస్ట్ పరికరంతో మొబైల్‌ను టీవీకి అనుసంధానించాల్సి వచ్చేది. ఇప్పుడు ఛాయ్‌స్ (ప్రాన్స్), ఎంబ.. తదితర స్మార్ట్ టీవీల్లో క్రోమ్‌కాస్ట్ కూడా భాగమవుతోంది. ఐయువల్ల మన మొబైల్ తెరలా టీవీ పెద్ద తెరను వాడుకోవచ్చు. మొబైల్‌లో స్టోర్ చేసుకున్న సినిమాలు, వీడియోలు వంటివి పెద్ద తెరపై చూస్తూ ఆనందించవచ్చు. నెట్‌ఫ్లిక్స్ వంటి యాప్‌లు కూడా డౌన్‌లోడ్ చేసి ఉంటున్నాయి. వీటిల్లో కొన్ని ప్రసారాలను నెట్ వ్యయం మినహా, ఉచితంగా తిలకించవచ్చు. మరికొన్నింటికి మాత్రం చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. ఈ స్మార్ట్‌టీవీలను కొనుగోలు చేస్తే, దాదాపు 7 లక్షల గంటల కంటెంట్ చూసేందుకు వీలుంటుందని అంచనా. అయితే ఇంటర్నెట్ కనెక్షన్ ద్వారా డేటాకు మాత్రం వెచ్చించాల్సిందే. ఇంట్లో వైఫై అపరిమిత డేటా పథకాలున్న వారికి ప్రయోజనమే.

విక్రయానంతర సేవలు చూసుకోవాలి

ఎల్‌ఈడీ, స్మార్ట్ టీవీలు.. అయినా వీటి తెరలను దేశీయంగా తయారు చేయడం లేదు. శామ్‌సంగ్ వంటి కంపెనీల నుంచి దిగుమతి చేసుకుని, వినియోగించుకోవడమే. దేశీయంగా ఇతర విడిభాగాలను బీగించి, టీవీలుగా మార్చి విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్ విక్రయాలతో పాటు సంప్రదాయ విపణిలోనూ గొలుసుకట్టు (చెయిన్ గ్రూప్) విక్రయశాలలకు నేరుగా బిల్లింగ్ చేయడం ద్వారా ఎంబ వంటి కంపెనీలు, తక్కువ ధరలతో విక్రయించలుగుతున్నట్లు ఆయా సంస్థల ప్రతినిధులు చెబుతున్నారు. ఫ్రాన్స్ దిగ్గజ సంస్థ థామ్సన్ కేవలం ఫ్లిప్‌కార్ట్ పోర్టల్ ద్వారానే విక్రయిస్తోంది. దేశవ్యాప్తంగా ఈ సంస్థలు 1,000 వరకు విక్రయానంతర సేవా కేంద్రాలు ఉన్నట్లు ప్రకటిస్తున్నాయి. శామ్‌సంగ్, ఎల్‌జీ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఇప్పుడు ఎల్‌ఈడీ, స్మార్ట్ టీవీల ధరలను అందుబాటులోకి తెచ్చాయి. ప్రస్తుతం ఆన్‌లైన్ లేదా దుకాణాల్లో స్మార్ట్ టీవీలు 32 అంగుళాలు రూ.10,999 నుంచి, 55 అంగుళాలు రూ.33,999, 65 అంగుళాలు రూ.59,999 నుంచి లభిస్తున్నాయి. ఏడేమైన టీవీల విపణిలో మార్పుళ్లు భారీ తగ్గిపోయాయనే విశ్లేషణలు చెబుతున్నారు.

- సీఆర్‌టీ టీవీలతో పోలిస్తే, ఎల్‌ఈడీ/స్మార్ట్ టీవీల మరమ్మతు ఖర్చులు బాగా ఎక్కువగా ఉంటున్నాయి. ఏ మాత్రం తేడా వచ్చినా, కనీసం రూ.1,000 దాకా ఆవుతోందంటున్నారు. అందువల్ల వారంటీ, సేవా కేంద్రాల వంటివి చూసుకుని, వినియోగదారుల అభిప్రాయాలు (ఆన్‌లైన్‌లో) పరిశీలించి కొనడం మంచిది.
- స్మార్ట్ టీవీల వల్ల వినియోగదారుల అభిప్రాయాలను కంపెనీలూ తెలుసుకునే వీలుంది. ఏ ప్రాంతం వారు ఎలాంటి ప్రసారాలు, ప్రకటనలు చూస్తున్నారో కూడా అర్థం చేసుకోగలుగుతాయి. అందుకే డేటా సమీకరణ కోసమూ స్మార్ట్‌టీవీలను అందుబాటు ధరల్లో తెస్తున్నారనే అంచనాలు అభివృద్ధి చెందిన వినిమయాల్లో ఉన్నాయి.
- ఇళ్లలో రెండో టీవీ సాధారణ విషయంగా మారిపోతోంది. జేబుల్‌బారం తగ్గించుకునేందుకు, వైఫై ఉన్న వారు తప్పనిసరిగా స్మార్ట్‌టీవీ కొని, ఆన్‌లైన్ వినోదాన్ని ఆస్వాదిస్తున్నారు.

కోడి గుడ్లు				
13న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)				
హైదరాబాద్	395	పరంగేర్	398	
చిల్లరగా (ఒక గుడ్డు)	4.55	విశాఖపట్నం	444	
బెంగళూరు	435	చెన్నై	435	
14వ తేదీకి విజయవాడ/గోదావరి	405	చిత్తూరు	428	
		నమక్కల్	425	

ఫేస్‌బుక్‌కు రూ.35,000 కోట్ల జరిమానా!

ఖాతాదారుల వ్యక్తిగత వివరాల భద్రతను కాపాడనందుకే...

వాషింగ్టన్: ప్రజల వ్యక్తిగత వివరాలకు భద్రత కల్పించని కారణంగా... సామాజిక మాధ్యమ దిగ్గజం "ఫేస్‌బుక్"కు ఫెడరల్ ట్రేడ్ కమిషన్ దాదాపు రూ.35,000 కోట్ల (5 బిలియన్ డాలర్ల) భారీ జరిమానా విధించింది కమిషన్. ఇంతటి జరిమానా విధించడం ఇదే తొలిసారి. అయితే దీనికి న్యాయ విభాగం తుది ఆమోదం తెలపాల్సి ఉంది వ్యక్తిగత వివరాల బహిర్గతం కేసును 2011లో "ఫేస్‌బుక్ పరిష్కరించుకుంది. కానీ, 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయానికి అనుకూలంగా ప్రచార వ్యూహాలు రూపొందించేందుకు... లక్షలాదిమంది "ఫేస్‌బుక్ ఖాతాదారుల వ్యక్తిగత వివరాలను "కేంబ్రిడ్జ్ అనలిటికా" అనే సంస్థకు అందించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఒకసారి వివాదాన్ని పరిష్కరించుకున్న తర్వాత కూడా మళ్లీ "డేటా"కు భద్రత కల్పించకపోవడాన్ని "ఫెడరల్ ట్రేడ్ కమిషన్" తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే తాజా భారీ జరిమానా విధించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ శుక్రవారం వెల్లడించింది. తాజా "సెటిల్‌మెంట్"లో కీలక అంశాలేంటన్నది మాత్రం తెలియరాలేదు.

పంథా మార్చుకుంటుందా?

ఇప్పటికైనా "ఫేస్‌బుక్ తన వ్యాపార పంథాను మార్చుకుంటుందా? లేక జరిమానా చెల్లించి ఎప్పట్లాగే వ్యవహరిస్తుందా అన్నది అనుమానమేనని వినియోగదారుల సంస్థ పబ్లిక్ సిటిజన్ వ్యాఖ్యానించింది. "ఫేస్‌బుక్‌పై మరిన్ని ఆంక్షలు విధించాలని, డేటాను ఆ సంస్థ ఏం చేస్తోందన్న దానిపై నిత్యం పరిశీలిస్తుండాలని, జరిమానాలకు సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. భారీ ఆదాయ రుసుము "ఫేస్‌బుక్‌కు ఆర్థికంగా గట్టి ఎదురుదెబ్బనైన నిష్ణాణులు భావిస్తున్నారు.

అది ప్రభుత్వ బాధ్యత: ఫేస్‌బుక్

తాజా పరిణామంపై "ఫేస్‌బుక్ స్పందించలేదు. అయితే ఆ సంస్థ అంతర్జాతీయ వ్యవహారాల అధ్యక్షి నిక్ క్లెగ్ ఇటీవల బీబీసీ వార్తా సంస్థతో మాట్లాడుతూ- "డేటా భద్రతకు పకడ్బందీ విధానాలను రూపొందించి, అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ విషయంలో ప్రైవేటు సంస్థలు ఏం చేస్తాయి?" అని వ్యాఖ్యానించడం గమనార్హం.

ఉద్యోగులకు సమస్త వైద్య సేవలు

రాబోయే రోజుల్లో నా ఆరోగ్య పరిస్థితి ఎలా ఉండబోతోంది..? ఏదైన అనారోగ్యం వచ్చే అవకాశం ఉందా? సంస్థ తన పనిచేసే ఉద్యోగుల ప్రయోజనం కోసం వైద్య సేవలను అందించే ఫర్మాటు చేస్తే.. ఇలాంటి ఆలోచనలనుంచి పుట్టుకొచ్చిందే ఆరోగ్య అంకురం ఈకిన్‌కేర్.

అంకురం ఈకిన్‌కేర్

ఎన్నారైల తల్లిదండ్రుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసే లక్ష్యంతో ప్రారంభమైందీ సంస్థ. కాలక్రమంలో కార్పొరేట్ ఉద్యోగులకు అనువైన మార్పులు చేసుకుంటూ.. నేడు డిజిటల్ మెడికల్ రికార్డుల నిర్వహణతోపాటు, ఆన్‌లైన్‌లో వైద్య సేవలను అందించే వరకూ వెళ్లింది. ఈ సంస్థ ప్రయాణాన్ని వివరిస్తున్నారు వ్యవస్థాపకుడు, సీఈఓ కిరణ్ కాలకుంట్ల.

హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత అమెరికా వెళ్లాను. అక్కడ పదేళ్లపాటు వివిధ కంపెనీల్లో పలు హోదాల్లో పనిచేశాను. కానీ, ఇక్కడికి వచ్చి సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనే ఆలోచన వీడలేదు. ఇలా 2015లో ఇక్కడికి వచ్చాక.. రెండు రకాల వ్యాపారాలను చూశాను. ఒకటి విద్యకు సంబంధించింది. మరోటి ఆరోగ్యం.

పిల్లలు విదేశాల్లో ఉండి.. తల్లిదండ్రులు ఇక్కడ ఉన్నవారి సమస్యను పరిష్కరించాలని ఈకిన్‌కేర్.కామ్‌ను ప్రారంభించాం. ప్రవాస భారతీయుల తల్లిదండ్రుల ఆరోగ్య వివరాలను.. భౌతికమ మేరలో విశ్లేషించి, వారికి భవిష్యత్తులో వచ్చే వ్యాధులు గురించి అప్రమత్తం చేయాలనేది నా ఆలోచన. నా ఒక్కరితోనే ఈ సంస్థ ప్రారంభమైంది. ఆ తర్వాత శ్రీకాంత్ సముద్రాల నాతో చేరారు.

సంస్థ విస్తరిస్తూ.. ఇప్పుడు మొత్తం 128 మంది అయ్యాం.



కిరణ్ కాలకుంట్ల

తొలినాళ్లలో సంస్థ ప్రారంభమైనప్పుడు ఎన్నారైల నుంచి బ్రహ్మాండమైన స్పందన వస్తుందని ఆశించాం.

కానీ.. అది నెరవేరలేదు. ఏమీ అర్థం కాలేదు. కానీ.. అలాగని సంస్థను మూసేయలేం కదా.. అప్పుడు నా వయసు 32 ఏళ్లు. మళ్లీ అమెరికా వెళ్లాలనే ఆలోచన లేదు.. ఏం చేయాలి?

అప్పట్లోనే.. వైద్య రికార్డులను ఆన్స్ ఒక చోట సమీకరించి, వాటిని విశ్లేషించి.. భవిష్యత్తులో వచ్చే రిస్క్‌ను అంచనా వేసే సాంకేతికతను మేము అభివృద్ధి చేశాం. మీ రికార్డులన్నీ పాటోలు తీసి, అప్‌లోడ్ చేస్తే చాలు.

ఇక్కడే మాకు ఇంకో సమస్య వచ్చింది. ఖైద్ ఆధారంగా సమాచారాన్ని భద్రపర్చాలంటే.. చాలా ఖర్చుతో కూడుకున్నది. అదీ ఉచితంగా అందిస్తేనే తీసుకుంటారు.

మళ్లీ సమస్య మొదటికే వచ్చింది..

ఆ సమయంలోనే మా సాంకేతికతను గుర్తించిన ఒక సంస్థ మమ్మల్ని సంప్రదించింది. తన ఉద్యోగులకు మా సేవలను వినియోగించుకునేందుకు ముందుకు వచ్చింది.

అదే మా సంస్థకు మలుపు తిప్పింది. సమస్య ఎంత తీవ్రంగా ఉంటే.. అందించే పరిష్కారం అంత సమర్థంగా ఉంటుందన్న సూత్రం ఇక్కడ నిజమైంది. ఉద్యోగుల ప్రయోజనం కోసం సంస్థలు పలు సేవలను అందిస్తుంటాయి. వారికోసం ఆరోగ్య బీమా పాలసీల్లాంటివి తీసుకుంటాయి. ఇలాంటప్పుడు ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అందుకు అనుగుణంగా పాలసీలను ఎంచుకునేందుకు మేము వీలు కల్పిస్తాం.

రాయితీలతో..

మాతో ఒప్పందం ఉన్న సంస్థల ఉద్యోగుల ఆరోగ్య రికార్డులన్నీ మా దగ్గర నమోదు చేసుకునే వీలు కల్పిస్తాం. వారికి అవసరమైన వైద్య సేవలను అందించేందుకు, సలహాలూ సూచనలూ ఇచ్చేందుకూ మా దగ్గర నిష్ణాణులైన వైద్యులున్నారు. మేము ఒప్పందం కుదుర్చుకున్న వైద్య పరీక్షా కేంద్రాలకు వెళ్లినప్పుడు 20-25శాతం వరకూ రాయితీలు, ఔషధాలను నేరుగా ఇంటికే పంపించడంలాంటి అనేక సేవలను అందిస్తున్నాం. 24 గంటలూ వారికి అవసరమైన ఏ వైద్య సహాయమైనా మా నుంచి అందుతుంది.

మూడు లక్షల మంది ఉద్యోగులకు..

ఒక చిన్న కంపెనీతో ప్రారంభమైన మేము నేడు 150 కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నాం. హైదరాబాద్‌లోనే సంస్థను ప్రారంభించి విస్తరించాలనుకున్నాం.. నేడు ఇక్కడే కాకుండా.. ముంబయి, బెంగళూరు, ఢిల్లీ, చెన్నై తదితర నగరాల్లోనూ మా సేవలను విస్తరించాం. మొత్తం మూడు లక్షల మందికి పైగా ఉద్యోగులు మా సేవలను పొందుతున్నారు. దాదాపు 3,000కు పైగా వైద్య పరీక్షా కేంద్రాలతో మాకు ఒప్పందాలు ఉన్నాయి.

పెట్టుబడులూ వచ్చాయి..

జనవరి 2015లో మా సంస్థ ప్రారంభమైనప్పుడు నేను సొంతంగా పెట్టిన మొత్తం తక్కువే. హైదరాబాద్‌లో కంపెనీ నెడుతున్నానంటే.. చాలామంది ఇక్కడికన్నా బెంగళూరులో పెట్టొచ్చు కదా అని సూచించారు. కానీ, ఇక్కడి నుంచే నేను మా సంస్థను ప్రారంభించాలని.. ఇక్కడి నుంచే అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నాను. రాత్రికి రాత్రే అంకుర సంస్థలకు పెట్టుబడులు రావని నమ్మాం. మార్కెట్‌నూ పెంచుకొని, వినియోగదారులకు మా ఉత్పత్తి అందుబాటులోకి వచ్చినప్పుడే ప్రయోజనం ఉంటుందని తెలుసుకున్నాం. మా సంస్థ పనితీరును నమ్మకం పెంచాం. ఇలా ఆక్టోబరు 2017లో రూ.9కోట్లను పెట్టుబడిగా సమీకరించాం. ఇలా మొత్తం దాదాపు రూ.13కోట్ల వరకూ పెట్టుబడులు వచ్చాయి. హైదరాబాద్‌లో పేరున్న వెంచర్ క్యాపిటల్ సంస్థలు మాకు పెట్టుబడులు సమకూర్చాయి. సైయెంట్ వైస్ప్రెసిడెంట్ మోహన్‌రెడ్డిలాంటి వారు మా సంస్థకు తోడుగా ఉన్నారు.

ప్రస్తుతం మేము ఏటా 5 రెట్ల వృద్ధితో దూసుకెళ్తున్నాం. ప్రతి త్రైమాసికంలో 50శాతానికి పైగా వృద్ధి చెందుతున్నాం. గత ఏడాది టర్నోవర్‌కు మరో 5 రెట్లు సాధించాలనే లక్ష్యంతో ఉన్నాం.

- ఈనాడు, హైదరాబాద్

ఈయన వెళ్లిపోతే

పాతికేళ్ల చరిత్ర గలిగిన ప్రైవేటు బ్యాంకు అది. వచ్చే ఏడాది అక్టోబరులో ఆ బ్యాంకు ఎండీ సైతం పదవీ విమరణ చేస్తున్నారు. మరి ఇపుడు బ్యాంకు భవితవ్యంపై ఆ నిష్క్రమణ ప్రభావం చూపుతుందా? ఆయన పేరు తప్ప ఇంకో పేరు వినిపించని ఆ బ్యాంకు డీలా పడుతుందా? లేదంటే ఆయన నలెకొల్పిన క్రమశిక్షణ కొనసాగుతుందా? వీటన్నిటికి సమాధానాలు ఇటీవల విడుదలైన ఒక పుస్తకంలో ఉన్నాయి.

ఆదిత్య పురి

భారతీయ అత్యంత విలువైన బ్యాంకు "హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు. డిజిటలైజేషన్‌లో గట్టి ముందంజ వేసింది. మార్కెట్‌లో అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. అయితే వచ్చే ఏడాది బ్యాంకు ఎండీ ఆదిత్య పురి పదవీ విమరణ చేయనున్నారు. ఈ ప్రభావం బ్యాంకుపై పెద్దగా పడదని సీనియర్ జర్నలిస్ట్ తమల్ బంధోపాధ్యాయ్ తన తాజా పుస్తకం "హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.0-ప్రం దాన్ టు డిజిటల్"లో స్పష్టం చేశారు. "ఏ బ్యాంక్ ఫర్ ద బక్" పుస్తకానికి కొనసాగింపుగా వచ్చిన ఈ పుస్తకంలో మాజీ డిప్యూటీ ఎండీ పరేశ్ సూత్రాంబర్ హరాత్ నిష్క్రమణ, హెచ్‌డీఎఫ్‌సీతో సంబంధాలు, పురి వారసుడు.. ఇలా పలు అంశాలపై చర్చించారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ పదవీ విరమణ- ప్రభావం

బ్యాంకింగ్ రంగ ముఖచిత్రమే మారింది

అంతర్జాతీయ పుస్తకం 2012లో ముద్రితమైంది. అప్పటి నుంచి ఇప్పటి దాకా భారత బ్యాంకింగ్ రంగంలో భారీ మార్పులే చోటు చేసుకున్నాయి. రెండు దశాబ్దాలుగా జరగని అంశాలన్నీ చోటు చేసుకున్నాయి. కేవలం మొండి బకాయిల అంశంలోనే కాదు.. అస్తుల నాణ్యత సమీక్ష, దివాలా స్మృతి వంటి వాటితో పాటు ఆర్‌బీఐ కఠిన వైఖరి తదితరాల వల్ల బ్యాంకింగ్, బ్యాంకింగేతర రంగంపై ప్రభావం పడింది. అన్నిటికంటే ముఖ్యమైనది పెద్ద నోట్ల రద్దు అనంతరం ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటైజేషన్ ప్రక్రియ. ఈ విషయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు చాలా ముందుంది. చెల్లింపుల బ్యాంకులు రాకముందు.. వచ్చిన తర్వాత కూడా ఇది పోటీలో చాలా ముందుంది. మార్చి 2018 నాటికి 85 శాతానికి పైగా లావాదేవీలు డిజిటల్‌లోనే జరగడం కంటే స్థాన్ని ఏం కావాలి. ఒక సంప్రదాయ బ్యాంకు నుంచి అధునిక బ్యాంకుగా మారిన వైనాన్ని మనం గమనించాలి.

పురి తర్వాత పరిస్థితి ఏమిటి?

ఆదిత్య పురి బ్యాంకుపై వేసిన ముద్ర చూస్తే ఎవరికైనా ఈ అనుమానం వస్తుంది. పురి తర్వాత బ్యాంకుపై ఎటువంటి ప్రభావం ఉండదు అని చెప్పడం అబద్ధమే అవుతుంది. అయితే ఇక్కడ ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. పోల్చడం సరికాదు కానీ.. వ్యవస్థ, ఇతరత్రా అంశాల విషయంలో ఎస్‌బీఐ తరహాలోనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు కూడా ఉంటుంది. చాలా క్రమశిక్షణా వాతావరణంలో బ్యాంకులోని ప్రక్రియలన్నింటినీ జరిగేలా పురి చూసుకున్నారు. అయితే బ్యాంకులోని రెండో శ్రేణి అత్యున్నతాధికారులు ఎవరూ ప్రముఖులు కాకపోవడంతో పురి అనంతరం ఎవరు వారసులనేది అందరికీ ఆసక్తికరంగా మారింది. బ్యాంకు వెలువల నుంచి లేదంటే భారత్ బయటి నుంచే వారసుడు వచ్చే అవకాశం ఉంది. అది హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో తీవ్ర మార్పులకు గురి చేయదన్నది విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. ఇక్కడ మరో విషయాన్నీ గుర్తు పెట్టుకోవాలి. "హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు 100 శాతం అనుబంధ కంపెనీగా ఉన్న "హెచ్‌డీఫ్ పైనాన్షియల్ సర్వీసెస్"కు ఆదిత్య పురి వైస్ఛైర్మన్ ఉన్నారు. అంటే బ్యాంకింగ్ వ్యవస్థలో పురి ఉంటూనే ఉన్నారన్నమాట. పురి "హెచ్‌డీఎఫ్‌సీ కుటుంబంలో ఉన్నంత వరకు ఆయన సానుకూల ప్రభావం ఉంటూనే ఉంటుంది.

15 రోజుల సవాలు

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు పగ్గాలు చేపట్టే వ్యక్తి కేవలం 15 రోజుల్లోగా అన్ని విషయాలనూ ఆకళింపు చేసుకోవాల్సి ఉంటుందని ప్రస్తుత ఎండీ ఆదిత్య పురి అంటున్నారు. కొత్త ఎండీ కోసం తొలరోనే మొదలయ్యే శోధనపై వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పై విధంగా స్పందించారు. "నా స్థానాన్ని భర్తీ చేసే వ్యక్తి ఏడాది వ్యవధి తీసుకుంటే... అలాంటి వ్యక్తి మాకొద్దని పురి స్పష్టం చేశారు. పురి పదవీ విమరణ(అక్టోబరు 2020)కు ఎంతో సమయం లేకపోవడంతో వారసుడిని వెతికే ప్రక్రియను మొదలు పెట్టనున్నారు. అయితే ఏజీఎమ్‌లో చాలా మంది మాటాడాక పురికి పదవీ విమరణ వయసు(70) తర్వాత కూడా కొనసాగాల్సిందిగా కోరగా.. అందుకు పురి స్పందించలేదు.

ఫిబ్రవరి, 2000లో టైమ్స్ బ్యాంక్‌ను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విలీనం చేసుకుంది. కొత్త తరం ప్రైవేటు బ్యాంకుల్లో ఇది తొలి విలీనం.

గత అయిదేళ్లలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు..

	2018-19	2017-18	2016-17	2015-16	2014-15
శాఖలు	5,103	4,787	4,715	4,520	4,014
ఉద్యోగులు	98,061	88,253	84,325	87,555	76,286
స్థూల ఎన్‌పీఏ(%)	1.00	1.00	1.00	1.00	1.00
నికర ఎన్‌పీఏ(రూ.కోట్లలో)	3,214.52	2,601.02	1,843.99	1,320.37	896.28
మొత్తం ఆస్తులు(రూ.కోట్లలో)	12,44,540.69	10,63,934.32	8,63,840.19	7,08,845.57	5,90,503.07

2008లో సెంచూరియన్ బ్యాంకును హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు కొనుగోలు చేసింది.

మార్చి 31, 2019 నాటికి 2748 నగరాల్లో 5103 శాఖలున్నాయి. 4.3 లక్షల పీఓఎస్ టర్మినళ్లను నెలకొల్పింది.

రుణానికి ధీమాగా..

ఇల్లు కొనేందుకు గృహరుణం.. అవసరాలకు వ్యక్తిగత రుణం.. అన్నీ సరిగ్గా సాగుతుంటే.. రుణం తీర్చడంలో ఏ ఇబ్బందీ లేదు.. కానీ, ఆదాయం ఆగిపోవడం లేదా సంపాదించే వ్యక్తికి ఏదైనా దురదృష్టవశాత్తూ ఏదైనా జరిగితే.. ఆ రుణం తీర్చడం ఎలా? ఆస్తులు అమ్మేయాల్సిందేనా? కుటుంబ సభ్యులను ఇబ్బందుల్లోకి నెట్టే ఇలాంటి పరిస్థితి రాకుండా ఏం చేయాలి?

అప్పు చేసినప్పుడు.. దాన్ని తీర్చడమూ ఆ వ్యక్తి ఒక బాధ్యతగానే భావించాలి. కానీ, అనుకోని పరిస్థితుల్లో ఆ రుణాన్ని చెల్లించలేని సందర్భం వచ్చినప్పుడు.. అదుకునేదే ఆ రుణానికి అనుబంధంగా తీసుకునే బీమా పాలసీ.. ఏ రుణం తీసుకున్నా.. దానికి తోడుగా ఒక బీమా ఉండాల్సిందే. ఆర్థిక ప్రణాళికలు రచించుకునేప్పుడు.. బీమా మొత్తం నిర్ణయించేప్పుడు.. మీపై ఉన్న అప్పు మొత్తాన్నీ తప్పనిసరిగా పరిగణనలోనికి తీసుకోవాల్సిందే. రుణగ్రహీత చనిపోయినప్పుడు.. ఆ అప్పు తీర్చేందుకు ఇదొక మార్గంగా మారుతుంది. ఇతర పరిస్థితుల్లో ఏం చేయాలన్నదీ ముఖ్యమే... ప్రస్తుతం బీమా సంస్థలు.. రుణాల కోసం తీసుకునే లోన్ కవర్ పాలసీల్లో.. రుణగ్రహీత మరణించిన సందర్భంలోనే కాకుండా.. ఆ వ్యక్తి ఉద్యోగం కోల్పోయినప్పుడూ ఆ రుణానికి భరోసానిస్తున్నాయి.

రుణం తీసుకునేప్పుడు.. దానికి రక్షణగా ఎలాంటి బీమా పాలసీలు తీసుకోవాలనే.. విషయంలో కొన్ని సందేహాలు ఉంటాయి. వాటికి సమాధానాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

వ్యక్తిగత రుణం తీసుకున్నారా?

రుణం తీసుకున్న మొత్తం, వ్యవధిని బట్టి.. అందుకు అనుగుణంగా ఒక బీమా పాలసీని తీసుకోవాల్సిందిగా సూచిస్తుంటాయి బ్యాంకులు.. సాధారణంగా తమతో ఒప్పందం ఉన్న బీమా సంస్థలతో వీటిని అందిస్తుంటాయి. ప్రమాదవశాత్తూ మరణించినా.. ప్రమాదంలో వైకల్యం సంభవించినా.. ఉద్యోగం కోల్పోయినా.. ఈ బీమా పాలసీ ద్వారా రుణ వాయిదా చెల్లింపులు జరుగుతాయి. ఈ పాలసీకి సంబంధించిన ప్రీమియాన్ని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తమూ రుణంలో భాగంగానే లభిస్తుంది. ఈఎంఐల రూపంలో దీన్ని తిరిగి చెల్లించాలి.

కుమార్.. ఒక ప్రైవేటు ఉద్యోగి. అతని భార్య గృహిణి. వారికి నాలుగేళ్ల పాప ఉంది. రెండేళ్ల క్రితం గృహరుణం తీసుకొని కుమార్ ఇల్లు కొన్నాడు. దానికి 20 ఏళ్లపాటు నెలనెలా వాయిదాలు చెల్లించాల్సి ఉంది. ముందస్తు చెల్లింపు కోసం.. అప్పటి వరకూ అతను దాచుకున్న మొత్తాన్ని చెల్లించాడు.

కుమార్ ఆఫీసు నుంచి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. అతని కాలు విరిగిపోయింది. కనీసం మూడు నెలలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. అతనికి ఉన్న సెలవులు మొత్తం వాడేశాడు. ఆ తర్వాత నుంచి వేతనం ఆగిపోయింది. దీంతో గృహరుణం వాయిదా ఎలా చెల్లించాలో అతనికి అర్థం కాలేదు.

ఇలాంటి సందర్భం ఎదురవుతుందని ముందే ఊహిస్తే..

కుమార్ అందుకు తగిన ఏర్పాటు చేసుకొని ఉండాలి.. రుణం తీసుకునేప్పుడే.. ఏదైనా అనుకోని సందర్భం వచ్చి, రుణ వాయిదా చెల్లించలేకపోతే.. ఆ వాయిదాలను బీమా కంపెనీ చెల్లించేలా పాలసీ తీసుకోవాలి. అప్పుడు.. వాయిదాలు ఎలా చెల్లించాలో అన్న ఆందోళన ఉండదు.

కుమార్.. ఆ ప్రమాదంలో మరణించాడనుకుందాం.. అప్పుడు ఆ కుటుంబానికి అర్థించే పెద్ద దిక్కు మారమవుతుంది. తన కలల గృహానికి తీసుకున్న రుణం ఎలా చెల్లించాలన్నదే సమస్యగానే మారుతుంది. ఇది మరో సమస్య. కుటుంబ ఆర్థిక పరిస్థితులు మొత్తం తలకిందులవుతాయి. ఇలాంటి సందర్భం ఎదురవకూడదంటే.. అతను ఆ రుణానికి సరిపడా విలువైన జీవిత బీమా పాలసీ తీసుకొని ఉంటే బాగుంటుంది.

గృహరుణం తీసుకుంటే...

సొంతిల్లు కోసం తీసుకునే గృహరుణం సాధారణంగా 20 ఏళ్లపాటు కొనసాగే ఒక దీర్ఘకాలిక భారం. నెల సంపాదనలో 25-40శాతం వరకూ ఈ రుణాన్ని తీర్చేందుకే వెళ్తుంది. సమయానికి వాయిదాలు చెల్లించడం ఎప్పుడూ సవాలుగానే ఉంటుంది. దీర్ఘకాలంలో ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూసుకోవాలి. సిబిల్ స్కోరునూ కాపాడుకోవాలి.

గృహరుణానికి రక్షణగా హోమ్ లోన్ ప్రొటెక్షన్ ప్లాన్‌లను (హెచ్ఎల్‌పీపీ) తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. రుణ వ్యవధి, మొత్తానికి సమాంతరంగా ఈ పాలసీల వ్యవధి, విలువను నిర్ణయిస్తారు.

రుణ మొత్తం తగ్గుతూ ఉంటే.. బీమా విలువ కూడా పడిపోతుంది. కొన్ని బీమా సంస్థలు పాలసీ విలువను తగ్గించకపోవచ్చు. గృహరుణానికి సంబంధించిన బీమా అయినప్పటికీ.. సాధారణ టర్మ్ ఇన్సూరెన్స్ నియమాలే దీనికీ వర్తిస్తాయి. రుణగ్రహీత ఆరోగ్యం, వయసును బట్టి ప్రీమియాన్ని నిర్ణయిస్తారు.

కొన్ని హెచ్ఎల్‌పీపీలు ప్రమాదవశాత్తూ ఏదైనా వైకల్యం సంభవించినా పరిహారాన్ని ఇస్తాయి. కొన్ని రుణగ్రహీత మరణించినప్పుడే పరిహారం ఇస్తాయి. మరికొన్ని తీవ్రవ్యాధుల బారినపడినప్పుడు రుణాన్ని తీర్చేస్తాయి. కొన్ని పాలసీలు ఉద్యోగం పోయి, ఆదాయం ఆగిపోయిన సందర్భాల్లో పరిమిత కాలం పాటు వాయిదాలను చెల్లిస్తాయి. అయితే.. ఇవన్నీ కూడా ప్రాథమిక పాలసీకి అనుబంధంగా వైదుగ్గా తీసుకోవాల్సి వస్తుంది.

ఇక్కడ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే.. గృహరుణానికి రక్షణగా ఉండేలా బీమా పాలసీ తీసుకుంటే బాగుంటుంది. అయితే, ఇది తప్పనిసరి కాదు. పూర్తిగా రుణగ్రహీత వివక్షణమీదే ఆధారపడి ఉంటుంది.

రుణం మార్చుకుంటే..: ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు రుణం మార్చుకున్న సందర్భంలో పాత రుణం కోసం తీసుకున్న బీమా పాలసీ రద్దయిపోతుంది. కొత్త బ్యాంకుకు మారినప్పుడు అక్కడ మళ్లీ మరో పాలసీ తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఉద్యోగం కోల్పోయినప్పుడు గరిష్ఠంగా 3 నెలల పాటే ఈఎంఐలు చెల్లిస్తుంది. రుణగ్రహీతకు దీర్ఘకాలంపాటు ఆదాయం ఆగిపోతే.. ఈ పాలసీ వల్ల తాత్కాలిక ఉపశమనమే లభిస్తుందన్నమాట.

ప్రీమియం సంగతేమిటి?

సాధారణంగా రుణాలకు రక్షణగా తీసుకునే బీమా పాలసీలకు ఏక మొత్తంలో ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రీమియాన్ని కూడా బ్యాంకులు/రుణ సంస్థలు అప్పుగానే ఇస్తాయి. దీన్ని మామూలు నెలవారీ వాయిదాల రూపంలోనే తిరిగి చెల్లించాల్సి వస్తుంది.

ఎలా చెల్లిస్తారు..: రుణ గ్రహీతకు ఏదైనా జరగకూడదనిది జరిగితే.. బీమా పాలసీ ఆ రుణాన్ని తీర్చేస్తుంది.

అయితే.. ఇక్కడ మరో విషయం గమనించాలి..

రుణానికి రక్షణగా బీమా తీసుకున్నారు సరే.. ఏమైనా జరిగితే.. ఆ రుణం తీరిపోతుంది.. అంతటితో కుటుంబానికి ఆర్థిక భరోసా లభించినట్టేనా.. కాదనే చెప్పాలి.

ప్రత్యేకంగా ఉండాలి..: గృహరుణం తీసుకునేప్పుడు.. హెచ్ఎల్‌పీపీ తోపాటు ప్రత్యేకంగా ఒక టర్మ్ పాలసీని తీసుకోవడం ఎప్పుడూ మంచిది. అప్పుడే.. కుటుంబ బాధ్యతలకూ రక్షణ కల్పించినట్టు అవుతుంది. వ్యక్తుల సంపాదన, వయసును బట్టి, కాలాల్నినంత మొత్తానికి టర్మ్ పాలసీని ఎంచుకునే వీలుంటుంది.

ఏది మంచిది?

గృహరుణం తీసుకునేప్పుడు చెల్లించే నెలవారీ వాయిదాల మొత్తం మీ ఆదాయంలో 40శాతానికి మించకుండా చూసుకోవాలి. కనీసం 6 నెలలకు సరిపడేలా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం తప్పనిసరి. ఆ తర్వాత మీ వార్షికాదాయాన్ని బట్టి, టర్మ్ పాలసీ తీసుకోవాలి. హెచ్ఎల్‌పీపీతో పోలిస్తే.. ఇది చాలా తక్కువ ధరకే లభిస్తుంది.

రుణానికి రక్షణగా బీమా ఉంటే కొంత భరోసా ఉంటుంది. దీంతోపాటు అదనంగా మరో టర్మ్ పాలసీ ఉన్నప్పుడే.. కుటుంబ పరంగా ఉన్న బాధ్యతలకు రక్షణ లభిస్తుంది. టర్మ్ పాలసీలకు చెల్లించిన ప్రీమియానికి ఆదాయపు పన్ను రాయితీ కూడా లభిస్తుంది. ఈ విషయాల్నీ పరిగణలోనికి తీసుకొని, రుణం తీసుకునేప్పుడు ఏ తరహా పాలసీ ఎంచుకోవాలన్నదే నిర్ణయించుకోవాలి.

- **నిశిన్.బి** వ్యాకరణం, సీఈఓ, ArthaYantra.com

ఈక్విటీల్లో పాడుపు కోసం...

ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత పథకాలతోపాటు, అవసరాన్ని బట్టి డెట్ పథకాల్లోనూ మదుపు చేసే వ్యూహంతో వచ్చిన ఫండ్.. బరోడా ఈక్విటీ సేవింగ్స్ ఫండ్. ఫ్లైట్‌లీ విభాగానికి చెందిన ఈక్విటీ సేవింగ్స్ ఓపెన్ ఎండెడ్ పథకం ఇది. జులై 16 వరకూ ఎన్ఎఫ్ఓ అందుబాటులో ఉంది. కనీస పెట్టుబడి రూ.5,000. సిప్ చేయాలనుకునేవారు రూ.1,000తో ప్రారంభించవచ్చు. గ్రోత్, డివిడెండ్ ఆప్షన్లతో అందుబాటులో ఉంది. ఏడాది లోపు యూనిట్లను విక్రయిస్తే 1శాతం రుసుము వర్తిస్తుంది.

కొత్త పథకం

మిడ్‌క్యాప్‌లలో..: మిడ్ క్యాప్ సంస్థలకు సంబంధించిన ఈక్విటీలు, ఈక్విటీ ఆధారిత సెక్యూరిటీల్లో మదుపు చేసి, దీర్ఘకాలంలో పెట్టుబడి వృద్ధికి తోడ్పడేలా వచ్చిన ఫండ్ మిరే అసెట్ మిడ్ క్యాప్ ఫండ్. సమయానుకూలంగా ఫండ్ మేనేజరు ఇతర విభాగాల ఈక్విటీలనూ పరిశీలించేందుకు అవకాశం ఉంది. ఈక్విటీ స్కీం- మిడ్ క్యాప్ ఫండ్ ఇది. ఇది ఓపెన్ ఎండెడ్ పథకం. కనీస పెట్టుబడి రూ.5,000. ఏడాదిలోపు పెట్టుబడిని వెనక్కి తీసుకోవాలనుకుంటే..1శాతం అమ్మకపు రుసుము వర్తిస్తుంది. రూ.1,000తో సిప్ ప్రారంభించవచ్చు. ఎన్ఎఫ్ఓ జులై 22 వరకూ అందుబాటులో ఉంటుంది.

పన్ను ఆదా కోసం...: ఈక్విటీ ఆధారిత పొదుపు పథకం (ఈఎల్‌ఎస్ఎస్)లో మదుపు చేయడం ద్వారా పన్ను ఆదా చేసుకోవాలనే వారి కోసం కొత్త పథకం అందుబాటులోకి వచ్చింది. ఈ పరాగ్ పారిఖ్ ట్యాక్స్ సేవర్ ఫండ్‌లో రూ.500లతో పెట్టుబడి ప్రారంభించవచ్చు. ఎన్ఎఫ్ఓ చివరి తేదీ జులై 18.

పెట్టుబడికి నష్టం లేకుండా..: ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేట్ బాండ్ల వంటి డెట్ పథకాల్లో మదుపు చేయడం ద్వారా పెట్టుబడి సురక్షితంగా ఉండేలా చూసే పథకం ఎస్బీఐ ఫిక్స్‌డ్ మెచ్యూరిటీ ప్లాన్, సిరీస్ 12. ఇందులో కనీస పెట్టుబడి రూ.5,000. క్లోజ్ ఎండెడ్ ఇన్‌కం విభాగానికి చెందిన ఈ పథకంలో జులై 15 వరకూ మదుపు చేయవచ్చు. పెట్టుబడిని 1179 రోజులపాటు కొనసాగించాల్సి ఉంటుంది.

రిటర్నులలో.. చేయొద్దు పొరపాట్లు..

ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసే సమయమిది.. ఆదాయ గణనలోనూ.. మినహాయింపులు పొందడంలోనూ.. ఎలాంటి పొరపాట్లకూ తావీయకుండా.. వీటిని సమర్పిస్తే.. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా మన బాధ్యతను నిర్వహించిన వారమవుతాం.

సొంతంగా రిటర్నులు దాఖలు చేయడం పెద్ద కష్టమేమీ కాదు.. ఇప్పటికే ఆదాయపు పన్ను శాఖ తన ఈఫైలింగ్ వెబ్‌సైటులో దాదాపు పూర్తి చేసిన రిటర్నుల పారాన్ని అందుబాటులోకి తెచ్చింది. మనం చేయాల్సిందల్లా.. అవన్నీ సరిగానే ఉన్నాయా.. లేదా కొన్ని మినహాయింపులను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందా తనిఖీ చేసుకోవడమే. ఇక్కడే ఏదైనా పొరపాటు చేస్తే.. నోటీసు రావడానికి అవకాశం ఉంది.. ఆదాయాలను సరిగా గణించక తప్పులు చూపిస్తే.. పన్ను చెల్లింపుతోపాటు రుసుములూ ఉండవచ్చు.

ఏ ఫారంలో..

ఆదాయపు పన్ను శాఖ వివిధ వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఏడు రకాల ఇన్‌కంటాక్స్ రిటర్నుల పారాలను అందిస్తోంది. వ్యక్తులకు లభించే ఆదాయాలను బట్టి ఐటీఆర్-1 నుంచి ఐటీఆర్-7 వరకూ ఏ పారాన్ని ఎంచుకోవాలన్నది ఆధారపడి ఉంటుంది. వ్యక్తులు, సంస్థలు, కంపెనీలకూ వేర్వేరు పారాలు ఉంటాయి. ఐటీఆర్-1 లేదా సహజ్ పారంలో వేతనం, పింఛను, ఒక ఇంటి ద్వారా ఆదాయం లేదా ఇతర ఆదాయాలు ఉన్నవారు ఎంచుకోవాలి. మొత్తం ఆదాయం రూ.50లక్షల లోపు ఉంటేనే ఈ పారం వర్తిస్తుంది. కాబట్టి, మీ ఆదాయ వనరులు ఏమిటి? అనేది తెలుసుకున్నాకే.. సరైన పారాన్ని ఎంచుకోవాలి. అప్పుడే ఏ ఇబ్బందులూ ఎదురవవు.

ఇల్లు ఉంటే...

మీకు సొంత ఇల్లు ఉన్నప్పుడు ఆ విషయాన్ని రిటర్నులలో పేర్కొనాలి. సొంతంగా నివాసం ఉంటున్నప్పుడు దానికి దానికోసం తీసుకున్న గృహరుణానికి చెల్లించే వడ్డీకి మినహాయింపు లభిస్తుంది. ఒకవేళ దానిని అద్దెకు ఇచ్చినప్పుడూ దాని వివరాలు తెలియజేయాలి. ఇక్కడ.. మీరు అద్దె ద్వారా వచ్చే ఆదాయాన్ని చూపించాల్సి ఉంటుంది. ఆ ఇంటికి చెల్లించే ఆస్తి పన్నును మినహాయింపు కింద చూపించుకోవచ్చు.

అన్ని ఆదాయాలూ కలపాలి...

ఒకటికి మించిన ఆదాయాలు ఉన్నప్పుడు.. వాటన్నింటినీ కలిపి మొత్తం ఆదాయంగా చూపించాలి. దాలామంది పొరపాటు చేసేది ఇక్కడే. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం వేతనం ద్వారా ఆదాయం వచ్చినప్పుడు దీంతోపాటు.. అద్దె ద్వారా వచ్చిన ఆదాయం, ఆస్తుల విక్రయంలోనప్పుడు వచ్చిన మూలధన పెట్టుబడులపై రాబడులు, వృత్తి, వ్యాపారం ద్వారా ఆదాయాలను ఆర్జించినప్పుడు, బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఇవన్నీ కలిపి చూపించాలి. దీంతోపాటు మూలధన లాభం, డివిడెండ్లను ఆదాయాల నుంచి మినహాయింపులు పొందిన విషయమూ తెలియజేయాలి. ఆదాయాలు పూర్తిగా చూపించకపోతే.. ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందుకోవడానికి సిద్ధంగా ఉండాల్సిందే.

ప్రస్తుతం ఉద్యోగులకు కొత్త విధానంలో పారం 16లు అందుతున్నాయి. ఇందులో ప్రతి వివరమూ చాలా స్పష్టంగా నమోదై ఉండేలా చూసుకోవాలి. వచ్చిన ఆదాయం ఎంత, ఏయే మినహాయింపులు ఉన్నాయిలాంటివన్నీ విడిచిడిగా ఇస్తున్నారు. రిటర్నులను నింపేటప్పుడు ఇందులో పేర్కొన్న ప్రతి వివరమూ సరిగా పూరిస్తున్నామా లేదా చూసుకోవాలి.

దీర్ఘకాలిక రాబడి...

2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత పెట్టుబడుల నుంచి దీర్ఘకాలిక మూలధన రాబడి వచ్చినప్పుడు (ఎల్‌టీసీజీ) దానిని తప్పకుండా పేర్కొనాలి. ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం లాభం రూ.లక్షకు మించినప్పుడు ఆ మించిన దానిపై 10శాతం పన్ను చెల్లించాలి. వీటికి సంబంధించిన వివరాలన్నీ తెలియజేయడం మర్చిపోవద్దు. దీర్ఘకాలిక నష్టం ఉన్నా సరే.. పేర్కొనండి

బ్యాంకు ఖాతా..

రిటర్నులు సమర్పించేప్పుడు బ్యాంకు ఖాతా వివరాలను కూడా తప్పనిసరిగా పేర్కొనాల్సి ఉంటుంది. అవి కచ్చితంగా ఎలాంటి తప్పులు లేకుండా ఉండేలా చూసుకోండి. ఐఎఫ్ఎస్సీ, ఖాతా వివరాలు ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి. ఖాతా వివరాల్లో తప్పులు దొర్లితే.. రిఫండు రావడంలో ఇబ్బందులు ఎదురుకావచ్చు.

వ్యక్తిగత వివరాలు...

ఆదాయపు పన్ను రిటర్నుల పారంలో వ్యక్తిగత వివరాల్లో ఏ తప్పులూ లేకుండా చూసుకోవాలి. మీ చిరునామా, ఈమెయిల్ ఐడీ, ఫోన్ నెంబరు తప్పుల్లేకుండా చూసుకోండి. పొరపాటు దొర్లితే.. ఆదాయపు పన్ను శాఖ మీ రిటర్నులను తిరస్కరించవచ్చు. తప్పుడు సమాచారం ఇస్తే.. దీనివల్ల మీకు ఆదాయపు పన్ను శాఖ నుంచి వచ్చే సమాచారం సమయానికి అందకపోవచ్చు. ఇది పలు ఇబ్బందులకు దారి తీస్తుంది.

వెరిఫై చేయండి..

రిటర్నులు సమర్పించడమే కాదు.. దానిని ఈ-వెరిఫై చేయడం మర్చిపోకండి. నెట్ బ్యాంకింగ్, ఆధార్ ఓటీపీ ద్వారా ఈ-వెరిఫై చేయొచ్చు. లేదా అక్నాలజ్‌మెంట్ ప్రింట్ తీసుకొని, సంతకం చేసి, నేరుగా సీపీసీ, బెంగళూరుకు పోస్టులో పంపించే వీలూ ఉంది. ఏది చేసినా రిటర్నులు సమర్పించిన తేదీ నుంచి 120 రోజుల్లోగా పూర్తి చేయాలి.

- **అర్పిత్ గుప్తా.** సీఈఓ, ClearTax

నష్టం లేకుండా.. రాబడి రాదు!

నా వయసు 21 ఏళ్లు. ఐటీలో ఉద్యోగంలో చేరాను. నెలకు రూ.45 వేల వరకూ వస్తున్నాయి. ఇందులో నుంచి ప్రతి నెలా రూ.25,000 వరకూ పెట్టుబడి పెట్టాలనే ఆలోచనతో ఉన్నాను. పదేళ్లపాటు మదుపు కొనసాగిస్తాను. మంచి రాబడివచ్చేలా ఏ పథకాలను ఎంచుకోవాలి? - వైష్ణవి మంతెన

మీరు చిన్న వయసులోనే ఉన్నారు కాబట్టి, దీర్ఘకాలం మదుపు చేసేందుకు అవకాశం ఉంటుంది. దీనివల్ల మీకు చక్రవడ్డీ ప్రయోజనం లభిస్తుంది. మీరు ముందుగా ఆరు నెలలకు సరిపడే ఆత్మవనర నిధిని సిద్ధం చేసుకోండి. మీపై ఆధారపడిన వారుంటే.. మీ వార్షికాదాయానికి 10-12 రెట్ల వరకూ జీవిత బీమా పాలసీని ఎంచుకోండి. వ్యక్తిగతంగా ఒక ఆరోగ్య బీమా పాలసీని ఎంచుకోండి. మీకు పదేళ్ల సమయం ఉంది కాబట్టి, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేస్తే కాస్త నష్ట భయం ఉన్నా.. అధిక రాబడి వచ్చేందుకు అవకాశం ఉంది. మీరు మదుపు చేయాలనుకుంటున్న రూ.25వేల నుంచి రూ.15వేలను వీటికి కేటాయించండి. మిగతా రూ.10వేలను ప్రజా భవిష్య నిధిలో మదుపు చేయండి. ఇలా చేయడం వల్ల ఈ రెండింటిలో కలిపి 11 శాతం వరకూ సగటు రాబడి వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల 10 ఏళ్ల తర్వాత రూ.50,16,602 వరకూ వచ్చేందుకు అవకాశం ఉంది. ఈ డబ్బును కదల్చకుండా ఇంకా 15 ఏళ్లపాటు అట్టిపెడితే.. దాదాపు రూ.2,40,02,381 అయ్యేందుకు అవకాశం ఉంది. పీపీఎఫ్‌లో 15 ఏళ్లు కొనసాగాలి. పదేళ్ల తర్వాత పీపీఎఫ్‌లో ఇంత మొత్తం పెట్టడం ఇష్టంలేకపోయినా.. ఏడాదికి కనీసం రూ.500 జమ చేసినా సరిపోతుంది. వ్యవధి తీరిన తర్వాత మొత్తం డబ్బును వెనక్కి తీసుకోవచ్చు.

నేను చిన్న వ్యాపారం నిర్వహిస్తున్నాను. నెలకు రూ.10వేల వరకూ ప్రస్తుతం బ్యాంకులో రికరింగ్ డిపాజిట్ చేస్తున్నాను. కానీ, పెద్దగా రాబడీ రావడం లేదు. కాస్త నష్టభయం తక్కువగా ఉండేలా ఉంటూ.. అవసరమైనప్పుడు డబ్బులు వెనక్కి తీసుకునే పథకాలేమైనా ఉన్నాయా? - రాజేందర్

మీరు చిరు వ్యాపారి కాబట్టి, వ్యాపారానికి డబ్బులు అవసరం ఎప్పుడూ ఉంటుంది. ఎంత వరకూ అవసరం ఉంటుందనేది అంచనా వేసుకొని, ఆర్డర్లో జమఅయిన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్లలోకి మళ్లించాలి. ఈ డబ్బు ఒకసారి జమఅయిన తర్వాత.. రూ.10వేలలో రూ.6వేలను రికరింగ్ డిపాజిట్‌లోనే కొనసాగించండి. ఇందులో 6.5-7శాతం వరకూ రాబడి వస్తోంది. రూ.4వేలను ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో సిప్ చేయండి. ఈ రెండు పథకాల నుంచి ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బులు వెనక్కి తీసుకోవచ్చు. కానీ, వీలైనంత కాలం కొనసాగించడమే మేలు.



తుమ్మ బాలరాజు
సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

ఛాంపియన్స్

కొన్నేళ్ల శ్రమ, నిబద్ధత, ప్రణాళికతో ఇక్కడిదాకా వచ్చాం. ప్రపంచకప్ గెలవడానికి మాకిది గొప్ప అవకాశం. అయితే ట్రోఫీని ఎత్తుకునే ఆలోచనలోకే నేను వెళ్ల లేదు. అట చంచలమైంది. ఎప్పుడు ముందంజ వేస్తున్నామని అను కున్నా.. అంతలోనే వెనక్కి లాగే స్తుంది. కాబట్టి లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదు.

– ఇయాన్ మోర్గాన్, ఇంగ్లాండ్ కెప్టెన్

మధ్యాహ్నం 3 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

ఇంగ్లాండ్ ఫేవరేట్‌గా ఉండటానికి అర్హత ఉన్న జట్టు. మమ్మల్ని ఏ దాన్ అన్నా సరే.. మా దృష్టంతా ఇలా ఆడాలన్నదానిపైనే ఉంటుంది. ఎవరు ఎలానైనా ఓడించగలరని గత కొన్నేళ్లలో ఫలితాలు రుజువు చేశాయి. ఆదివారం మా ప్రదర్శన మా దేశ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఆశిస్తున్నాం. తుది సమరంలో ఏమైనా జరగొచ్చు.

– విలియమ్సన్, న్యూజిలాండ్ కెప్టెన్



ఎవరిదో తొలి ముద్దు..!

నేడే ప్రపంచకప్ ఫైనల్

- ఇంగ్లాండ్‌తో న్యూజిలాండ్ ఢీ
- ఫేవరెట్ ఆతిథ్య జట్టే
- ఎవరు గెలిచినా చరిత్రే

లండన్

టీమ్‌ఇండియా ప్రపంచకప్ లీగ్ దశలో అత్యధిక విజయాలు సాధించిన జట్టు. ఆస్ట్రేలియా టోర్నీలో అందరి కంటే ముందు సెమీస్ చేరిన జట్టు. టోర్నీ మధ్యలోకి వచ్చేసరికి టైటిల్‌కు ప్రధాన పోటీదారులుగా విశ్లేషకులు పేర్కొన్నది ఈ రెండు జట్లనే. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన ఈ జట్లు ఇప్పుడు ప్రపంచకప్‌లో లేవు. అతి కష్టం మీద సెమీస్ చేరిన ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లే ఫైనల్లో అడుగు పెట్టాయి. ఆదివారం ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో కప్పు కోసం కొట్లాడబోతున్నాయి. పామ్, బలాబలాల్లో ఇంగ్లాండ్‌దే స్పష్టమైన పైచేయిగా కనిపిస్తోంది. పైగా సొంతగడ్డపై ఆడుతుండటం సానుకూలాంశం. లీగ్ దశలో న్యూజిలాండ్‌ను 119 పరుగుల తేడాతో ఓడించడం ఇంగ్లాండ్ విశ్వాసాన్ని పెంచేదే. అయితే సెమీస్‌లో భారత్‌కు షాకిచ్చిన కివీస్‌ను ఆ జట్టు తేలిగ్గా తీసుకోకూడదు.

బ్యాటింగ్‌లో వీళ్లు.. బౌలింగ్‌లో వాళ్లు: బలా బలాలు చూస్తే న్యూజిలాండ్ కన్నా ఇంగ్లాండ్ కొన్ని మెట్లు పైనే ఉంది. బ్యాటింగ్ ఆ జట్టుకు ప్రధాన బలం. జేసన్ రాయ్, బెయిర్‌స్టో, రూట్, మోర్గాన్, స్టోక్స్, బట్లర్.. ఇలా టీకరమైన లైనప్ ఉండ్డా జట్టుకు. లీగ్ దశ మధ్యలో తడబాటుకు గురైనప్పటికీ.. నాకౌట్ అవకాశాలు ప్రమాదంలో పడ్డ స్థితిలో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ బాధ్యత తీసుకున్నారు. చివర మూడు మ్యాచ్‌ల్లో ఆదర గొట్టారు. న్యూజిలాండ్‌కు బ్యాటింగే సమస్యగా ఉంది. ఓపెనర్ వైపల్యం ఆ జట్టుకు పెద్ద తలనొప్పిగా మారింది. స్టార్ బ్యాట్స్‌మన్ గప్టిల్ టోర్నీ మొత్తంలో 167 పరుగులే చేశాడు. కివీస్ ఫైనల్ వరకు వచ్చిందంటే అది కెప్టెన్ విలియమ్సన్ పోరాట ఫలితమే. మిడిలార్డర్లో టేలర్, నీషమ్ ఓ మోస్తరుగా రాణిస్తున్నారు. ఇంగ్లాండ్ లాగే న్యూజిలాండ్ బ్యాటింగ్ లోతు ఎక్కువే. కానీ బ్యాట్స్‌మెన్ ఆశించిన స్థాయిలో రాణించక పోవడం ప్రతికూలమైంది. మరి ఫైనల్లో అయినా వీళ్ల రాణిస్తారేమో చూడాలి. బౌలింగ్‌లో న్యూజిలాండ్‌దే పైచేయి. బౌల్ట్, హెన్రీ, ఫెర్గూసన్, శాంట్నర్ నిలకడగా రాణిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. సెమీస్‌లో హెన్రీ, బౌల్ట్, శాంట్నర్ ఎలా విజృంభించారో తెలిసిందే. ఇంగ్లాండ్ బౌలర్ల టోర్నీ ఆరంభంలో సాధారణంగా కనిపించారు కానీ.. తర్వాత పుంజుకున్నారు. ఆర్చర్, వోక్స్, రషీద్ మంచి ఫామ్‌లోనే ఉన్నారు.

వోల్ట్

ఒకటి అందరూ టైటిల్ ఫేవరెట్‌గా పేర్కొన్న జట్టు. టోర్నీ మధ్యలో కొంత తడబాటుకు గురైనా.. ఆ తర్వాత అంచనాలకు తగ్గ ఆటతో ఫైనల్లోకి దూసుకొచ్చింది. క్రికెట్‌కు పుట్టినిల్లయినా.. ఒకటికి మూడు సార్లు ఫైనల్ చేరినా.. ఇప్పటిదాకా ప్రపంచకప్ కల తీరని జట్టది.

ఇంకొకటి పెద్దగా అంచనాల్లే కుండా బరిలోకి దిగి.. లీగ్ దశలో డక్కామొక్కీలు తిని.. కష్టం మీద నాకౌట్‌కు చేరి.. సెమీస్‌లో బలమైన భారత జట్టుకు షాకిచ్చి ఫైనల్లో అడుగుపెట్టింది. ప్రపంచ కప్‌లో ఎప్పుడూ మెరుగైన ప్రదర్శనే చేసే ఆ జట్టుకు.. టైటిల్ మాత్రం అందని ద్రాక్షే. ఒకసారి ఫైనల్ ఆడింది. కానీ కప్పు అందలేదు.

ప్రపంచకప్ కోసం ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లది దశాబ్దాల నిరీక్షణ. అందులో ఒకదాని నిరీక్షణకు ఆదివారం తెరపడబోతోంది. మరి తొలి కప్పు ముచ్చట తీర్చుకునే జట్టేదో?

పిచ్.. వాతావరణం

లార్డ్స్ పిచ్ బ్యాట్స్‌మెన్, బౌలర్లకు సమానంగా సహకరిస్తుంది. టోర్నీలో ఇప్పుడు నాలుగు మ్యాచ్‌లు జరగగా రెండు మ్యాచ్‌ల్లో 300 పైగా స్కోర్లు నమోదయ్యాయి. బ్యాట్స్‌మెన్ ఓపిగ్గా ఆడితే పెద్ద స్కోర్లు చేయొచ్చు. ప్రతి మ్యాచ్‌లోనూ ఫాస్ట్‌బౌలర్లు సత్తా చాటారు. ఫైనల్‌కు పిచ్ సమతూకంగా ఉంటుందని.. రెండు ఇన్నింగ్స్‌లోనూ కొత్త బంతితో పేసర్లు ప్రభావం చూపుతారని.. కుదురుకుంటే పరుగులు చేయడం కష్టమేమీ కాదని మైదాన వర్గాలు అంటున్నాయి. మ్యాచ్‌కు వర్షం ముప్పు లేనట్లే.

తుది జట్లు (అంచనా)

ఇంగ్లాండ్: రాయ్, బెయిర్‌స్టో, రూట్, మోర్గాన్ (కెప్టెన్), స్టోక్స్, బట్లర్, రషీద్, వోక్స్, ఆర్చర్, ఫ్లంకెట్, వుడ్

న్యూజిలాండ్: గప్టిల్, నికోల్స్, విలియమ్సన్, టేలర్, లేథమ్, నీషమ్, గ్రాండ్‌హోమ్, శాంట్నర్, హెన్రీ, ఫెర్గూసన్, బౌల్ట్

పరుగుల కీలకం

ఇంగ్లాండ్	న్యూజిలాండ్
జేసన్ రాయ్ (426 పరుగులు)	విలియమ్సన్ (548 పరుగులు)
బెయిర్‌స్టో (496 పరుగులు)	టేలర్ (335 పరుగులు)
రూట్ (549 పరుగులు)	నీషమ్ (213 పరుగులు, 12 వికెట్లు)
స్టోక్స్ (381 పరుగులు, 7వికెట్లు)	ఫెర్గూసన్ (18 వికెట్లు)
ఆర్చర్ (19 వికెట్లు)	బౌల్ట్ (17 వికెట్లు)
రషీద్ (11 వికెట్లు)	హెన్రీ (13 వికెట్లు)

90 ఇంగ్లాండ్, న్యూజిలాండ్ తలుపుడ్డ వన్డేలు. ఇంగ్లాండ్ 41 గెలిస్తే.. న్యూజిలాండ్ 43 నెగ్గింది. 4 మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు. 2 టై అయ్యాయి.

5 లార్డ్ ఆతిథ్యమివ్వనున్న ఐదో ప్రపంచకప్ ఫైనల్ ఇది. ఇంతకు ముందు ప్రపంచకప్‌కు ఇంగ్లాండ్ ఆతిథ్యమిచ్చిన నాలుగుసార్లూ (1975, 1979, 1983, 1999) లార్డ్స్‌లోనే ఫైనల్ జరిగింది.

రోహిత్‌ను దాటుతారా?

సెమీస్‌లో భారత్ కథ ముగిసినా 648 పరుగులతో ఈ ప్రపంచకప్ టాప్‌స్కోరర్‌గా కొనసాగుతున్నాడు రోహిత్ శర్మ. అతడిని దాటేలా కనిపించిన వార్నర్.. సెమీఫైనల్లో 9 పరుగులకే ఔటవడంతో ఒళ్ళు పరుగు తేడాతో రోహిత్ వెనుక ఉండిపోయాడు. ఇక రోహిత్‌ను దాటే అవకాశమున్నది రూట్ (549), విలియమ్సన్ (548)లకే. ఫైనల్లో వీళ్లిద్దరిలో ఎవరు సెంచరీ చేసినా భారత స్టార్‌ను దాటేస్తారు. చూద్దాం ఏమవుతుందో?

ఆర్చర్ వరంలా..

కుమార సంగక్కర

ప్రపంచకప్ తుది సమరానికి ఇంగ్లాండ్ పూర్తి ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. కచ్చితంగా గెలవాల్సిన గత మూడు మ్యాచ్‌ల్లో నెగ్గి ఫేవరేట్ అనే ముద్రను నిలబెట్టుకుంది. ఒత్తిడిలోనూ అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించింది. సొంత అభిమానుల మద్దతుతో బలంగా కనిపిస్తోంది. సెమీస్‌లో భారత్‌పై నెగ్గిన కివీస్ గర్వపడే అవకాశముంది. వాటే ఇంగ్లాండ్ జోరును ఆపాలంటే ఆ జట్టు కష్టపడాల్సిందే. బాహుబలిగాల నుంచి బయటపడి కెప్టెన్ విలియమ్సన్ నుంచి స్ఫూర్తిపొందాలి. టోర్నీలో ఆ జట్టు సమష్టిగా ఆడినట్లు కనిపించలేదు. గత ప్రపంచకప్‌లో మెక్‌కలమ్ కెప్టెన్సీలో బరిలో దిగిన కివీస్ దూకుడుగా ఆడి ఫైనల్ చేరింది. ఈ సారి ఆ స్థాయిలో చెలరేగుతున్న కూడా పోరాడి తుదిపోరులో అడుగుపెట్టింది. ప్రశాంతమైన నాయకత్వంతో జట్టును నడిపిస్తున్న విలియమ్సన్‌కే ఆ మనత దక్కుతుంది. ఫైనల్లో అతని ప్రదర్శన కీలకం. ఆసీస్ సెమీస్‌లో గెలిచేలా కనిపించింది. కానీ ఒత్తిడిలో గొప్పగా ఆడిన ఇంగ్లాండ్ నెగ్గింది. ఆర్చర్ ఇంగ్లాండ్‌కు వరంలా దొరికాడు. అతని ప్రతిభ, పేస్‌పై ఎలాంటి అనుమానాలు లేవు. అతని అంకితభావం, పరిణతి, నిలకడ, పేస్‌లో వైవిధ్యం అద్భుతం.

THE ULTIMATE INVERTER BATTERY
EXIDE INVATUBULAR

హిప్ హిప్ హలెప్

మార్గరేట్ కోర్ట్ 24 టైటిళ్ల ఆల్‌టైమ్ రికార్డును సమం చేయాలనే అమెరికా తార సెరెనా విలియమ్స్ కల మరో సారి కల్లయ్యింది.. సెరెనా ఆశలను తుంచేస్తూ రొమేనియా భామ సిమోనా హలెప్ వింబుల్డన్ విజేతగా నిలిచింది. ఏకపక్షంగా సాగిన తుది సమరంలో హలెప్.. సెరెనాను చిత్తు చేసింది. వింబుల్డన్ టైటిల్ గెలవడం హలెప్‌కు ఇదే తొలిసారి. ఈ ఘనత సాధించిన తొలి రొమేనియా క్రీడాకారిణి ఆమె. 2017లో సెరెనా చివరిగా గ్రాండ్‌స్లామ్ టైటిల్ (ఆస్ట్రేలియన్ ఓపెన్) గెలిచింది.

సిమోనాదే వింబుల్డన్ కిరీటం

లండన్

అమ్మ అయ్యాక తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలవాలనుకుంటున్న సెరెనాకు మళ్లీ నిరాశ. తనకెంతో అచ్చొచ్చిన వింబుల్డన్‌లోనూ ఈ అమెరికా తారకు కలిసి రాలేదు. సెరెనా ఆశలను ఆవిరి చేస్తూ హలెప్ టైటిల్ ఎగరేసుకుపోయింది. శనివారం ఏకపక్షంగా సాగిన మహిళల సింగిల్స్ తుది పోరులో ఏడో సీడ్ హలెప్ 6-2, 6-2తో పదకొండో సీడ్ సెరెనా విలియమ్స్‌ను వరుస సెట్లలో చిత్తు చేసింది. తొలి సెట్ రెండో గేమ్‌లో సెరెనా సర్వీసును బ్రేక్ చేసి 2-0 ఆధిక్యంలోకి వెళ్లిన హలెప్.. ఆ తర్వాత నాలుగో గేమ్‌లోనూ బ్రేక్ సాధించి 4-0తో నిలిచింది. ఆదే జోరులో ఆమె 6-2తో సెట్ నెగ్గింది. రెండో సెట్లోనూ సెరెనా.. హలెప్ దాటికి ముందు నిలువలేకపోయింది. చాలాసార్లు బంతిని నెట్‌కు కొట్టింది. రెండో సెట్ ఐదో గేమ్‌లో సెరెనా సర్వీసును బ్రేక్ చేసి 3-2 ఆధిక్యంలోకి వెళ్లిన హలెప్.. ఆదే ఊపులో 6-2తో సెట్‌తో పాటు మ్యాచ్‌ను, టైటిల్‌ను గెలుచుకుంది. 26 అనవసర తప్పిదాలు చేసిన సెరెనా ఓటమి కొనితెచ్చుకుంది. ఈ మ్యాచ్‌లో హలెప్ ఒక ఏస్‌తో పాటు 13 విన్నర్లు కొట్టింది. హలెప్‌కు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2018లో ఆమె ఫ్రెంచ్ ఓపెన్ గెలిచింది.

సెరెనాకు మళ్లీ నిరాశే

ఫెదరర్ × జకోవిచ్

నేడే పురుషుల సింగిల్స్ ఫైనల్

సా.6.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

1 వరుసగా మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో ఓడడం సెరెనాకు ఇదే తొలిసారి. గతేడాది వింబుల్డన్, యుఎస్ ఓపెన్లో ఓడిన సెరెనా.. వింబుల్డన్‌లో మళ్లీ పరాజయం పాలైంది.

2 హలెప్‌కు ఇది రెండో గ్రాండ్ స్లామ్ టైటిల్. 2018లో ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గింది.

3 ఒక గ్రాండ్‌స్లామ్ ఫైనల్లో ఆడుతున్న మూడో పెద్ద వయస్కుడు ఫెదరర్ (37 ఏళ్లు)

12 రోజర్‌కు ఇది పన్నెండో వింబుల్డన్ ఫైనల్. జకోవిచ్‌కు ఆరోది

47 ఫెదరర్, జకోవిచ్ కెరీర్‌లో ఇప్పటిదాకా 47 సార్లు తలపడగా నొవాక్ 25, ఫెదరర్ 22 మ్యాచ్‌లు గెలిచారు. వీళ్లిద్దరు తలపడిన గత 20 మ్యాచ్‌ల్లో 14 జకోవిచే నెగ్గాడు

స్వచ్ఛతా అభియాన్ స్ఫూర్తితో..

స్వచ్ఛతా అభియాన్ స్ఫూర్తిని పార్లమెంటు నుంచి దేశంలోని ప్రతి గ్రామానికి తీసుకువెళ్లాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు సూచించారు. పార్లమెంటు హాళ్లు ఎన్నడూలేని రెండోజాబల పాటు చేపట్టనున్న స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు హర్షవర్ధన్, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. - దిల్లీ

ఆర్థిక కష్టాల్లో కాంగ్రెస్

- ప్రధాన కార్యాలయ సిబ్బందికి 2 నెలలుగా జీతాలకు కటకట
- ఖర్చులు తగ్గించుకోవాలంటూ అనుబంధ విభాగాలకు ఆదేశాలు
- కొత్త సారథి ఎన్నికపైనా అనిశ్చితి

ఈనాడు - దిల్లీ

సుదీర్ఘ చరిత్ర గలిగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నడి సంద్రంలో చిక్కుకున్న చుక్కాని లేని నావలా మారింది. సార్వత్రిక ఎన్నికల వలితాల తర్వాత తలెత్తిన నాయకత్వ సంక్షోభం ఇప్పట్లో పరిష్కారమయ్యే పరిస్థితి కనిపించటంలేదు. పార్టీలో అత్యున్నత విధాన నిర్వాయక మండలి (సీడబ్ల్యూసీ) సమావేశ తేదీపైనా స్పష్టత కొరవడింది.

మరోవైపున ఆర్థిక సమస్యలూ ఆ పార్టీని చుట్టుముట్టాయి. రెండు నెలలుగా జీతాలు అందకపోవటంతో పార్టీలో చివరి స్థాయిలో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు క్రమక్రమంగా దూరమవుతున్నారు. పార్టీ అనుబంధ విభాగాలకు నెలవారీ ఖర్చులను తగ్గించుకోవాలనే సూచనలు కోశాధికారి అహ్మద్ పటేల్ నుంచి వెళ్తున్నాయి. సేవాదళ్ నెలవారీ బడ్జెటును రూ.2.5 లక్షల నుంచి రూ.2లక్షలకు కుదించారు. దిల్లీలోని అక్బర్‌రోడ్‌లో ఉన్న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పనిచేసే కార్యదర్శివర్గ సభ్యులు, కార్యకర్తలు రెండు నెలలుగా జీతాలు అందుకోలేదని సమాచారం. మహిళా విభాగం, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లకూ ఖర్చులు తగ్గించుకోవాలని ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు వెళ్లాయి. పార్టీలో సామాజిక మాధ్యమ విభాగ సభ్యుల సంఖ్య 55 నుంచి 35కి పడిపోయిందని పేరు వెల్లడించటానికి ఇష్టపడని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. అయితే, రాహుల్‌కు మద్దతుగా తామూ రాజీనామా చేస్తున్నట్లు కొందరు చెబుతున్నారని, ఇలాంటి వారిలో అత్యధికులు జీతాల్లో జాప్యంపట్లే ఆ నిర్ణయం తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

కొరవడిన ఏకాభిప్రాయం

కాంగ్రెస్ తదుపరి అధ్యక్షుడు తన కుటుంబంలో వ్యక్తి (సోనియా, రాహుల్, ప్రియాంక) కాకూడదని సీడబ్ల్యూసీకి మే 25న తేదీనే రాహుల్ స్పష్టం చేశారు. నూతన అధ్యక్షుడి ఎంపికలోనూ తన కుటుంబ పాత్ర ఉండదని స్పష్టం చేశారు. కొత్త నేతను ఎంచుకొనే పూర్తి బాధ్యతను సీడబ్ల్యూసీకే వదిలి పెట్టారు. ఇందుకు రాహుల్ ఇచ్చిన నెల రోజుల వ్యవధి ఎప్పుడో గడచిపోయింది. నూతన అధ్యక్షుడిని ఎన్నుకోనంత కాలం రాహుల్ ఆ పదవిలో కొనసాగుతారన్న సీడబ్ల్యూసీ సభ్యుల అంచనాలను తన రాజీనామాపై రాహుల్ రాసిన బహిరంగ లేఖ తలకిందులు చేసింది. ఈ లేఖ విడుదల చేసి పది రోజులు గడిచిపోయింది. ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే... పార్టీ అధ్యక్షుడిగా రాహుల్ కొనసాగటం లేదు. సీడబ్ల్యూసీ మరొకరిని ఆ స్థానంలో ఎన్నుకోనూ లేదు. సీడబ్ల్యూసీ జేబే అయ్యే అవకాశం కూడా కనుమరుగు మేర కనిపించటం లేదు.

ప్రజా ఉద్యమంలా జల సంరక్షణ

ఈనాడు, దిల్లీ: జలసంరక్షణ పథకాన్ని ప్రజా ఉద్యమంగా మార్చుతామని కేంద్ర జలశక్తి శాఖ సహాయమంత్రి రతన్‌లాల్ కటారియా అన్నారు. ఓడీఎఫ్ ప్లస్ (బహిరంగ మలవిసర్జన రహితం ప్లస్), జల సంరక్షణపై దిల్లీలో రెండురోజుల పాటు నిర్వహించిన జాతీయ ప్రణాళిక కార్యశాల శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ 2019 అక్టోబరు నాటికి స్వచ్ఛభారత్ లక్ష్యాలను వంద శాతం చేరుకునే దిశగా వెళుతున్నామని తెలిపారు. స్వచ్ఛభారత్‌లాగే జలసంరక్షణ ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మన, ద్రవ వ్యర్థాల నిర్వహణ డాష్‌బోర్డును, ఓడీఎఫ్ ప్లస్, స్వచ్ఛ గ్రామ్‌దర్పణ్ మొబైల్ యాప్‌లను ఆవిష్కరించారు. దాంతో పాటు గ్రామాలలో మనవ్యర్థ నిర్వహణ, మట్టిలో సులువుగా కలిసిపోయే, కలవని వాటి సేకరణ, రవాణా కోసం 'ఓడీఎఫ్ ప్లస్' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు.

'ఆరోగ్య రాయబారి'గా బాపూజీ

దిల్లీ: ఆరోగ్యంగా ఉండేందుకు అనుసరించాల్సిన జీవనశైలి విషయంలో పాఠశాల పిల్లలకు అవగాహన పెంచేందుకు మహాత్మాగాంధీని 'ఆరోగ్య రాయబారి'గా భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రచారం చేస్తోంది. ఆరోగ్యంగా ఉండేందుకు బాపూజీ అనుసరించిన సూత్రాలు ఈరోజుకూ సరిపోతాయని, ఈ సిద్ధాంతాన్ని సజీవంగా ఉంచేందుకు తమ శాస్త్రవేత్తలు, అధికారులు పాఠశాలలను సందర్శిస్తూ పిల్లలతో మాట్లాడుతూ వారలో మంచి ఆరోగ్య విలువలపై అవగాహన కల్పిస్తున్నారని ఐసీఎంఆర్ తెలిపింది. ఈ కార్యక్రమానికి 'మిషన్ శక్తి' (స్కూల్ బేస్డ్ హెల్త్ అవేర్‌నెస్, నాలెడ్జ్ టెస్ట్ అండ్ ట్రైనింగ్ ఇనీషియేటివ్) అని పేరుపెట్టారు.

అనుకున్నట్టే 'రఫేల్' ఆగమనం

కోల్‌కతా: ముందుగా అనుకున్నట్టే మొట్టమొదటి రఫేల్ యుద్ధ విమానం ఈ ఏడాది సెప్టెంబరులో భారతకు రానున్నట్టు రక్షణ ఉత్పత్తి విభాగ కార్యదర్శి అజయ్‌కుమార్ శనివారమిక్కడ వెల్లడించారు. ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ ఏవియేషన్ సంస్థ నుంచి 36 రఫేల్ యుద్ధ విమానాలు కొనుగోలుకు భారత్ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే.

అంతర్జాతీయ సదస్సులో భారత వ్యతిరేక సమాచారమా!

లండన్: అంతర్జాతీయ సదస్సులో భారత్‌కు వ్యతిరేకంగా సమాచారం ఇచ్చినందుకు 'ది కారవాన్' ఆంగ్ల పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ తీరును ప్రసార భారతి చైర్మన్ డాక్టర్ ఎ.సూర్యప్రకాశ్ తప్పుపట్టారు. బ్రిటన్, కెనడాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ జరిగిన సదస్సులో 'మతం, మీడియా' అనే అంశంపై 'ది కారవాన్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ వినోద్ కె జోస్ ప్రసంగించారు. భారత్‌లో మైనార్టీలు వివక్షకు గురవుతున్నారని ఆరోపించారు. వందలాది క్రైస్తవులు హత్యకు గురయ్యారని, 1984లో ఆర్ఎస్ఎస్ నిక్కులకు వ్యతిరేకంగా అల్లరి స్పష్టించిందని తెలిపారు. ఇందుకు సభలో ఉన్న సూర్యప్రకాశ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆయన పచ్చి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.

చైనా సైనికులెవరూ చొరబడలేదు: రావత్

దిల్లీ: చైనా సైనికులెవరూ లడ్డాఖ్ పరిధిలోని డెమ్‌చోక్ సెక్టార్‌లోకి చొరబడలేదని భారత సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ శనివారం స్పష్టం చేశారు. దలైలామా పుట్టినరోజున టిబెటన్లు (వలసవచ్చిన వారు) డెమ్‌చోక్ ప్రాంతంలో తమ జెండాలను ఎగురవేసిన సందర్భంగా చైనా సైనికులు వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ)ను దాటి, గత వారం దొరబడినట్లు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ రావత్ దీనిపై మాట్లాడారు. టిబెటన్లు దలైలామా పుట్టినరోజు ఉత్సవాలు జరుపుకొంటున్న సందర్భంగా ఏం జరుగుతుందో మాసేదుకు కొందరు సైనికులు వచ్చినట్లు తెలిపారు. ఇలా ఇరువైపులా పొరుబలు వాస్తవాధీన రేఖ ప్రాంతానికి వెళ్లినప్పుడు భద్రత సిబ్బంది కూడా వెంట ఉంటారని చెప్పారు. మన పొరుబలు వెళ్లినప్పుడు కూడా ఐటీబీపీ లేదా సైనికులు వారితో వెళతారని తెలిపారు. తగిన పర్యవేక్షణ లేకుండా రెండు దేశాలూ తమ పొరుబలను వాస్తవాధీనరేఖ వద్దకు అనుమతించవని జనరల్ రావత్ స్పష్టం చేశారు.

మళ్లీ ఆర్ఎస్ఎస్ గూటికి రాంలాల్

దిల్లీ: బాజపా ప్రధాన కార్యదర్శి (సంస్థాగతం) రాంలాల్‌ను 13 ఏళ్ల తర్వాత మళ్లీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌కు పంపారు. పార్టీలో జాతీయాధ్యక్షుడి తర్వాత అత్యంత ప్రాధాన్యం కలిగిన పదవి అదే. 2006లో ఆ పదవిలో ఉన్న సంజయ్ జోషిని వివాదాస్పద పరిస్థితుల నేపథ్యంలో తొలగించి రాంలాల్‌ను నియమించారు. ఇప్పుడు ఆయన స్థానంలో ఆర్ఎస్ఎస్ మనిషి, పార్టీ సంయుక్త ప్రధానకార్యదర్శి అయిన వి సతీష్‌ను నియమించే అవకాశముంది. తనకు పార్టీ బాధ్యతల నుంచి విముక్తి కల్పించాలని రాంలాల్ రెండుసార్లు బాజపా అధ్యక్షుడు అమిత్ షాకు లేఖ రాశారు. దాంతో, ఆయన 2009కి ముందు ఏ పదవిలో ఉన్నారో, దానికే తిరిగి పంపారు. ఆర్ఎస్ఎస్‌లో అఖిల భారతీయ సహ సంపర్క్ ప్రముఖ్ బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన ప్రాంత ప్రచారక్ బైఠక్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘ్ ప్రచార విభాగం ఇన్‌చార్జి అరుణ్‌కుమార్ తెలిపారు. రెండు సంస్థల మధ్య సమన్వయం కోసం ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన వ్యక్తులను బాజపాలో ప్రధాన కార్యదర్శిగా నియమిస్తారు.

గోవాలో ఫిరాయింపుదార్లకు పీఠం

- కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికి మంత్రి పదవులు

పణజీ: కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన వారికి గోవా మంత్రివర్గంలో స్థానం లభించింది. అనంతరకు మిత్రపక్షంగా ఉన్న గోవా ఫార్వర్డ్ పార్టీ (జీఎఫ్‌పీ) మంత్రులను తొలగించిన ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కొత్తగా నలుగురిని తీసుకున్నారు. వీరితో శనివారం గవర్నర్ మృదులా సిన్హా ప్రమాణ స్వీకారం చేయించారు. ఇంతవరకు ఉప సభాపతిగా ఉన్న మైఖేల్ లోబో (బాజపా), కాంగ్రెస్‌లో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న చంద్రకాంత్ కవ్లేకర్‌తో పాటు, జెన్నిఫర్ మొన్సెర్రెట్టు, ఫిలిప్ నెరి రోడ్రిగ్స్‌కు మంత్రి పదవులు లభించాయి. అంతకుముందు జీఎఫ్‌పీకి చెందిన ఉపముఖ్యమంత్రి విజయ్ సర్దేశాయి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జయేశ్ సల్గాంకర్, జలవనరుల మంత్రి వినోద్ పాల్యేకర్, స్వతంత్ర సభ్యునిగా ఉన్న రెజినాల్డ్ మంత్రి లోపెజ్ ఖవుంటేలను మంత్రివర్గం నుంచి తొలగిస్తున్నట్లు ముఖ్యమంత్రి అధికారిక ప్రకటన విడుదల చేశారు. గత బుధవారం కాంగ్రెస్‌కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు బాజపాలో విలీనం కావడంతో ఆ పార్టీ బలం 27కు పెరిగింది. అందువల్ల మిత్రపక్షమైన జీఎఫ్‌పీని పక్కన పెట్టి సొంత బలంతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో సున్నితమైన నిర్ణయం తీసుకున్నారు. సోమవారం మంత్రుల శాఖలను ప్రకటించే అవకాశం ఉంది. కవ్లేకర్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి దక్కవచ్చన్న అంచనాలు ఉన్నాయి.

మిత్రపక్షానికి బాజపా వెన్నుపోటు: జీఎఫ్‌పీ

గోవా మాజీ ముఖ్యమంత్రి దివంగత పారికర్ సమాధి వద్ద జీఎఫ్‌పీ నేతలు విలేకరులు సమావేశం నిర్వహించారు. తొలగింపునకు గురయిన మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ సర్దేశాయి మాట్లాడుతూ పారికర్ ముద్రను తుడిచివేయాలన్న ఉద్దేశంతోనే సావంత్ ఈ చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. అన్ని సమయాల్లో అండగా నిలిచిన మిత్రపక్షానికి బాజపా నాయకత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. తాను చనిపోయినా బాజపాకు మద్దతు కొనసాగించాలని తనకు పారికర్ చెప్పారని గుర్తుచేశారు. తనను రాజీనామా చేయాలని అడిగే నైతిక అధికారం ఏ బాజపా నేతకు ఉందని ప్రశ్నించారు.

ఎవర్నీ మోసగించలేదు: సీఎం

తమను మోసం చేశారంటూ జీఎఫ్‌పీ చేసిన ఆరోపణలను ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఖండించారు. తాము ఎవర్నీ మోసగించలేదని, బాజపా కేంద్ర నాయకత్వం సూచనల మేరకే ఆ పార్టీ మంత్రులను తొలగించినట్లు చెప్పారు.

కేరళ హోటల్లో రోబోల వడ్డన

నేటి నుంచే సేవలు ఆరంభం

కన్నూరు: ఇంతకాలం హోటళ్లలో రకరకాల సర్వర్లను చూశాం. కొందరు శుభ్రత పాటించకపోవడం, కొన్నిసార్లు చెప్పినది కాకుండా వేరే ఆహారం తేవడం లాంటి పలు సమస్యలు ఎదుర్కొని ఉంటాం. కానీ మన దేశంలో తొలిసారిగా కేరళలోని కన్నూరులో ఆదివారం నుంచి రోబోలు వినియోగదారులకు ఆహారం అందించనున్నాయి. 'టీ ఎట్ కిచెన్' అనే రెస్టారెంటులో చైనా నుంచి దిగుమతి చేసుకున్న అయిదు అడుగుల ఎత్తుండే 3 రోబోలు వినియోగదారుల టేబుళ్ల వద్దకు వెళ్లి వారిని పలకరించి మరీ ఆహారం అందించనున్నాయి. వినియోగదారులు తమ టేబుల్ మీద ఉండే ట్యాబ్‌లో తమకేం కావాలో ఆర్డర్ చేయాలి. షెఫ్‌లు ఆ వంటకాలు సిద్ధం చేయగానే రోబోలు వాటిని తీసుకెళ్లి సంబంధిత టేబుల్ వద్ద కూర్చున్న వినియోగదారులకు అందిస్తాయని మలయాళ సినీ నటుడు, రెస్టారెంటులో భాగస్వామి అయిన మనియన్ పిళ్ల రాజు చెప్పారు. ఒక్కో రూ. 15 లక్షల ఖరీదైన ఈ రోబోలకు అలీనా, హెలెన్, జేన్ అని పేర్లు పెట్టి ఆడవారి దుస్తులు వేశారు. వీటితో పాటు నాలుగు అడుగుల ఎత్తున్న ఓ 'పెణ్ణ' రోబో కూడా ఉంది. అది పిల్లలతో కలిసి నడిచి, వారిని కౌగలించుకుని, వారితో డాన్సులు చేయడంతో పాటు ఆడిస్తుందని రెస్టారెంటు భాగస్వాములైన నిజాముద్దీన్, వినీత్ తెలిపారు. దానికి ఇంకా పేరు పెట్టలేదు. 'జుర్జాన్‌బాక్స్' అనే కేఫ్ నుంచి సాఫ్ట్ డ్రింకులు, 'కేకింగ్ మమ్మీ' అనే కేఫ్ నుంచి ఆహార పదార్థాలు తీసుకుని వినియోగదారులకు ఈ రోబోలు అందిస్తాయి. 2022లో దోహాలో ప్రపంచకప్ ఫుట్‌బాల్ పోటీలు జరగనుండటంతో అక్కడ, ఖతార్‌లో కూడా ఇలాంటి హోటళ్లు ఏర్పాటు చేసే ఉద్దేశంలో ఉన్నట్లు హోటల్ యజమానులు తెలిపారు.

అసోంలో వరద ఉద్ధృతి

గువాహతి/కోలకతా: అసోంలో వరదల పరిస్థితి ప్రమాదకరంగానే ఉంది. బ్రహ్మపుత్ర తదితర నదులు ప్రమాద సూచీలను దాటి ప్రవహిస్తున్నాయి. వరదల వల్ల శనివారం ఒక వ్యక్తి మృతి చెందారు. దీంతో కొద్ది రోజులుగా చనిపోయిన వారి సంఖ్య ఏడుకు చేరింది. రాష్ట్రంలోని 25 జిల్లాల పరిధిలో 14 లక్షల మంది ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని రాష్ట్ర అధికారులు తెలిపారు. 2,168 గ్రామాలు ఇంకా నీటిలోనే ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని తాజా పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి సరబానంద సోనోవాల్ వివరించగా కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

అమిత్ షా సమీక్ష

దేశంలోని పలు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరద ప్రమాద పరిస్థితులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం దిల్లీలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రాలకు సహాయమందించేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్ఎఫ్) తదితర సంస్థలను ఆయన ఆదేశించారు.

నేపాల్‌లో 34 మంది దుర్మరణం

కాఠ్‌మాండూ: రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపాల్‌లో వరదలు పోటెత్తుతున్నాయి. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 34 మంది మృతి చెందారు. 24 మంది గల్లంతయ్యారు. మరో 12 మంది గాయపడ్డారని నేపాల్ దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది.

ఆత్మాహుతి దాడిలో 26 మంది మృతి

మొగాదిషు: సోమాలియాలోని కిస్మాయోలోని ఓ హోటల్‌పై ఆల్‌షాబాబ్ ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 26 మంది మృతి చెందారు. మరో 56 మంది గాయపడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి మెగా హోటల్‌లోకి ఓ ఆత్మాహుతి దళం సభ్యుడు పేలుడు పదార్థాలను నింపుతోని ఉన్న వాహనంతో లోనికి దూసుకెళ్లాడు. అంతకుముందు సాయుధులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మరణించిన వారిలో అమెరికా, బ్రిటన్, కెన్యా బాంజానియా దేశాల వారు ఉన్నారు.

అమర్‌నాథ్ యాత్రకు ఒకరోజు విరామం

జమ్మూ: కశ్మీర్‌లోయలో వేర్పాటువాదుల నేతృత్వంలో సమ్మె జరుగుతున్న నేపథ్యంలో అమర్‌నాథ్ యాత్రను శనివారం ఒక్కరోజు ఆపేశారు. జూన్ 30న యాత్ర ప్రారంభమైన తర్వాత కశ్మీర్‌లోయలో జమ్మూ నుంచి పహల్గామ్, బల్తాల్ బేస్‌క్యాంపులు నుంచి దాదాపు 12 బృందాలు యాత్రకు వెళ్లాయి. జులై 13న కశ్మీర్‌లో ఆమరవీరుల దినంగా పాటిస్తారు. 1931లో ఇదే రోజున మహారాజా హరిసింగ్ బలగాలు 22 మందిని కాల్చివేసాయి. జులై 8వ తేదీన బుర్హాన్ వనీ మూడోవర్ధంతి సందర్భంగా కూడా అమర్‌నాథ్ యాత్రను ఒక్కరోజు ఆపారు.

కమలం గూటికి 107 మంది ఎమ్మెల్యేలు!

- బెంగాల్ భాజపా నేత ముకుల్‌రాయ్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో అధికార టీఎంసీ సహా పలు రాజకీయ పక్షాల నుంచి 107 మంది శాసనసభ్యులు ఆదివారం కాషాయ పార్టీలో చేరనున్నారని పార్టీ సీనియర్ నాయకుడు ముకుల్ రాయ్ చెప్పారు. వాళ్లంతా తమతో మాట్లాడుతున్నారని, ఎక్కువమంది టీఎంసీ నుంచి.. మరికొందరు కాంగ్రెస్, సీపీఎంల నుంచి ఉన్నారని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలోని 42కు గాను 18 చోట్ల భాజపా గెలిచిన తర్వాత టీఎంసీ నుంచి ఆరుగురు, కాంగ్రెస్, సీపీఎంల నుంచి ఒక్కొక్కరు చొప్పున భాజపాలో చేరారు.

కోల్‌కతాలో జాబితాను చూపిస్తున్న ముకుల్‌రాయ్

ఇద్దరు నిలిచినా కివీస్‌కు కష్టమే

జెఫ్ థామ్సన్

1987, 1992లలో గ్రాహమ్ గూచ్, ఆథర్టన్, గాటింగ్, గోవర్ చేయలేనిది 2019లో ఇయాన్ మోర్గాన్ సాధిస్తాడా అన్నది అదివారం తేలిపోతుంది. లార్డ్స్‌లో ఇదో చరిత్రాత్మక పుట్టం. న్యూజిలాండ్‌ను చిత్తులేయడం ద్వారా ఇంగ్లాండ్ మూడో ప్రయత్నంలో ప్రపంచకప్ సాధిస్తుందేమో ఎవరికి తెలుసు. లార్డ్స్‌లో ఇంగ్లండ్ రికార్డు ఏమంత గొప్పగా లేదు. ఈ విషయం కివీస్‌కు తెలిసే ఉంటుంది. రాయ్, బెయిర్‌స్టోల్ ద్వయం అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆస్ట్రేలియాకు విజయాన్ని దూరం చేసింది. వీరి జోడీని విడదీసి.. మోర్గాన్, రూట్‌లను త్వరగా ఔట్ చేస్తే మ్యాచ్ రసవత్తరంగా సాగుతుంది. నలుగురు బ్యాట్స్‌మెన్‌లో ఇద్దరు నిలిచినా కివీస్‌కు కష్టమే. బట్లర్‌తో సహా ఇంగ్లండ్ తొలి ఎదురుగు బ్యాట్స్‌మెన్ కీలకమైన పాత్రలో ఉన్నారు. బౌల్ట్, హెన్రీ, ఫెర్గూసన్ వారిని ఎలా అడ్డుకుంటారో చూడాలి. నా దృష్టిలో ఇంగ్లండ్ బ్యాటింగ్, కివీస్ బౌలింగ్‌కు మధ్య పోరు ఇది. 50 ఏళ్లుగా ఇంగ్లాండ్ క్రికెట్‌ను గమనిస్తున్నా. గోవర్, గూచ్, బోథమ్, గాటింగ్ లాంటి దిగ్గజాలున్న జట్టును చూశా. కానీ ప్రస్తుత జట్టే ఇంగ్లండ్ క్రికెట్‌లో అత్యుత్తమం. భారత్‌తో సెమీస్‌లో కివీస్‌కు అదృష్టం కలిసొచ్చింది. ఇంగ్లండ్‌తో పోరులో అలాంటి పరిస్థితి ఉండకపోవచ్చు.



రోహిత్ ఒక్కడే..

ముంబయి: టీమ్‌ఇండియా బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ స్వదేశం చేరుకున్నాడు. శని వారం కుటుంబసమేతంగా ఆతడు ముంబయి విమానాశ్రయంలో దర్శనమిచ్చాడు. మిగతా వాళ్లు ఇంకా ఇంగ్లాండ్‌లోనే ఉన్నట్లు సమాచారం. భారత జట్టు సెమీస్‌లోనే నిష్క్రమించడంతో బీసీసీఐ వెంటనే విమాన టికెట్లు ఏర్పాటు చేయలేకపోయింది. సోమవారం మిగతా ఆటగాళ్లు భారత్ చేరుకోవచ్చు.

హిమదాస్‌కు పసిడి

దిల్లీ: భారత స్టార్ అథ్లెట్ హిమదాస్ మళ్లీ మెరిసింది. ఆమె రెండు వారాల వ్యవధిలో మూడో అంతర్జాతీయ స్వర్ణాన్ని క్రైవసం చేసుకుంది. చెక్ రిపబ్లిక్‌లోని ఖాదాన్‌లో జరిగిన అథ్లెటిక్ మీట్‌లో హిమ 200 మీ పరుగులో పసిడి క్రైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఈ రేసులో హిమ 23.43 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని అగ్రస్థానంలో నిలిచింది. తాజాగా పోజాన్ గ్రాండ్‌ప్రి, కుట్నో అథ్లెటిక్ మీట్‌లలోనూ హిమ పసిడి పతకాలు గెలుచుకుంది. పురుషుల షాట్‌పుట్‌లో తేజిందర్‌పాల్ సింగ్ కాంస్యం నెగ్గాడు. అతను గుండును 20.36 మీటర్ల దూరం విసిరి మూడో స్థానంలో నిలిచాడు.

జూనియర్ షూటింగ్‌లో స్వర్ణారంభం

దిల్లీ: ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ షూటింగ్ ప్రపంచకప్ (జర్మనీ)ను భారత్ రెండు స్వర్ణాలతో మొదలెట్టింది. శనివారం పురుషుల 25మీ. స్టాండర్డ్ పిస్టోల్ విభాగంలో ఉదయ్‌వీర్ సిధూ పసిడి సొంతం చేసుకున్నాడు. ఆదర్శ్ సింగ్ (568), ఆనీశ్ భన్వాలా (566) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. ఉదయ్‌వీర్, ఆదర్శ్ విజయ్‌వీర్‌లతో కూడిన భారత బృందం టీమ్ విభాగంలో బంగారు పతకం క్రైవసం చేసుకుంది.

ఆ జోడీలే నిర్ణయిస్తాయి

వసీం అక్రమ్

సెమీస్ జట్లు ఖరారయ్యాక ఇరాంటి ఫైనల్ ఇంటుందని ఎవరూ ఊహించలేదు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న టీమ్‌ఇండియా అతి కష్టంగా సెమీస్ చేరిన కివీస్‌ను ఓడిస్తుందనుకున్నా. సెమీస్‌లో ఓటమే ఎరుగని ఆస్ట్రేలియా.. ఇంగ్లండ్‌ను సునాయాసంగా అధిగమిస్తుందనిపించింది. ఊహించని జట్లు ఫైనల్ చేరుకున్నాయి. కివీస్ త్వరగా చికెట్లు పడగొట్టబడిపోతే రాయ్, బెయిర్‌స్టో, మోర్గాన్, బట్లర్‌లు పరుగుల విధ్వంసం సృష్టించడం ఖాయం. వాతావరణం కివీస్‌కు కలిసొస్తే బౌల్ట్, హెన్రీ, ఫెర్గూసన్, నీషమ్ ప్రభావం చూపగలరు. ఇంగ్లాండ్ ఓపెనర్లు శుభారంభం అందిస్తే కివీస్‌కు కష్టమే. రాయ్, బౌల్ట్‌ల మధ్య పోరాటం ఆసక్తికరంగా ఉండనుంది. అచే మాదిరి బిలియమ్సన్, ఆర్చర్‌ల పోరు కూడా. ఈ రెండు జోడీల ప్రదర్శనే మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించనుంది.

వాళ్లు గెలవాలంటే..

హర్ష భోగ్లే

ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేస్తూ ఇంగ్లాండ్ ఫైనల్‌కు చేరుకుంది. వింబుల్డన్‌లో ఒక రాంపియన్ ఆటగాడు తుది సమరం చేరే క్రమంలో ఒక సెట్‌ను చేజార్చుకున్నట్లు ఇంగ్లండ్‌కు కూడా ప్రపంచకప్‌లో కొన్ని ఎదురు దెబ్బలు తగిలాయి. ఇంగ్లండ్‌లో పోరిస్తే న్యూజిలాండ్ ప్రయాణం ఇంకా భిన్నంగా సాగింది. ఫైనల్లో న్యూజిలాండ్ గెలవాలంటే బౌలర్లు బంతిని స్వింగ్ చేయాలి.. బ్యాట్స్‌మెన్ పరుగులు సాధించాలి. ఇలా జరగాలంటే వారికి పిచ్, వాతావరణం సహకరించాలి. మరోవైపు బంతి ఎక్కువగా తిరగకుండా నేరుగా వచ్చింది కాబట్టి ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ చెలరేగిపోతారు. మంచి ఎండ కాస్తున్న వాతావరణం, చిన్న బౌండరీలు, ఫ్లాట్ పిచ్ ఉంటే మ్యాచ్ ఇంగ్లండ్‌దే. పిచ్ స్లోగా ఉండి, వాతావరణం మబ్బు పట్టి ఉంటే కివీస్ మ్యాచ్‌లో ఉన్నట్టే.

ఆ సంతృప్తే వేరు

సౌరవ్ గంగూలీ

ప్రపంచకప్ ఫైనల్.. న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌లకు సువర్ణావకాశం. ప్రపంచకప్‌పై తొలిసారిగా తమ పేరు లిఖించుకునే అద్భుతమైన అవకాశం ఆ రెండు జట్లకు ముందుంది. 1975, 1987, 1992లలో ఫైనల్ చేరిన ఇంగ్లండ్‌కు 27 ఏళ్ల తర్వాత మరో అవకాశం లభించింది. నాలుగేళ్ల క్రితం పేలవమైన ప్రదర్శన తర

భలే మంచి చౌక బేరమూ!

అమెరికా, రష్యా, చైనా, ఐరోప సమాఖ్య.. ఇవన్నీ మనదేశం కంటే ముందు నుంచే అంతరిక్షంలో సత్తా చాటుతున్నాయి. కాస్త లేటుగా వచ్చినా లేటెస్టుగా మనదేశం వాటన్నింటికీ దీటుగా ఎదుగుతోంది. వేగంగా ప్రయోగాలకు రూపకల్పన చేస్తూ, అతి తక్కువ ఖర్చుతో వాటిని విజయవంతంగా పూర్తి చేస్తూ ప్రపంచ దేశాలకు సవాళ్లు విసురుతోంది.

చౌకలో ప్రయోగాలు చేపట్టడంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)కు మంచి పేరుంది. ఇప్పటికే అనేక ఉపగ్రహాలు, రాకెట్లను చాలా తక్కువ ధరకు సంస్థ ప్రయోగించింది. గ్రహాంతర యాత్రల విషయం లోనూ ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

సినిమా కంటే తక్కువ వ్యయంతో

2014 సెప్టెంబర్‌లో మార్స్ ఆర్బిటర్ మిషన్(మామ్)ను అంగారకుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ద్వారా ఇస్రో చరిత్ర సృష్టించింది. ఆ ప్రాజెక్టు ఖర్చు కేవలం 7.3 కోట్ల డాలర్లు. హాలీవుడ్ సినిమా 'గ్రావిటీ' నిర్మాణ వ్యయం(10 కోట్ల డాలర్లు) కన్నా తక్కువ ఖర్చుతోనే 'మామ్' ప్రయోగాన్ని మనదేశం చేపట్టడం విశేషం. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ- నాసా కూడా 'మావెన్' అనే వ్యోమనౌకను అంగారకుడి వద్దకు పంపింది. అయితే, ఆ ప్రాజెక్టు ఖర్చు 67.1 కోట్ల డాలర్లు. అంగారక గ్రహ నేపథ్యంలో తీసిన హాలీవుడ్ సినిమా 'ద మార్షియన్' సినిమా నిర్మాణ వ్యయంతో పోలిస్తే సగం ధరలే ఆ గ్రహం వద్దకు ఇస్రో తన వ్యోమనౌకను పంపింది.

చంద్రయాన్-2 విషయంలోనూ..

ప్రస్తుతం మనదేశం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న చంద్రయాన్-2 ప్రాజెక్టు వ్యయం 14 కోట్ల డాలర్లు. ఇటీవల సూపర్ హిట్ అయిన హాలీవుడ్ చిత్రం 'ఎవెంజర్స్ ఎండ్‌గేమ్' నిర్మాణ వ్యయం(35.6 కోట్ల డాలర్లు) కంటే చంద్రయాన్-2 ప్రాజెక్టు ఖర్చే తక్కువ. జన 1960, 70లలో జాబిల్లిపైకి అమెరికా చేపట్టిన పదిహేను అపోలో యాత్రలకు(మానవ సహిత యాత్రలతో కలిపి) దాదాపు 25 బిలియన్ డాలర్లు ఖర్చయింది. ప్రస్తుత ధరల ప్రకారం చూస్తే అది 200 బిలియన్ డాలర్లతో సమానం. చంద్రుడిపై మొట్టమొదటి సారిగా కాలుమోపిన రష్యా 1960-70లలో చంద్రుడిపైకి యాత్రల కోసం 20 బిలియన్ డాలర్లకుపైగానేటి లెక్కల ప్రకారం) ఖర్చుపెట్టింది.

ఎలా సాధ్యం?

సిస్టమ్ మొత్తాన్ని సరళీకరించడం, సంక్లిష్టమైన పెద్ద వ్యవస్థను సూక్ష్మీకరించడం, నాణ్యతపై పడిన్న నిరంతరం, ఉత్పాదన విషయంలో గరిష్ఠ స్థాయిలో ఫలితాన్ని రాబట్టడం వంటి చర్యల వల్ల తాము చౌకగా అంతరిక్ష కార్యక్రమాలను చేపట్టగలుగుతున్నామని ఇస్రో చెబుతోంది. వ్యోమ నౌకలు, రాకెట్ల అభివృద్ధిలోని అన్ని దశల్లోనూ పడిన్న నియా ఏర్పాటుచేస్తున్నామని.. అందు వల్ల ఉత్పత్తి ప్రక్రియలో వృథా తక్కువగా ఉంటుందని వివరించింది. విదేశాలలో పోలిస్తే తక్కువ వ్యయంతో మానవ వనరులు అభ్యమవు తుండటం కూడా చౌక ప్రయోగాలకు దోహదప డుతోందని సిపు ణులు చెబుతు న్నారు.

ప్రయోగాలు-ఖర్చుల లెక్కలివీ..

వ్యయం - డాలర్లలో

చంద్రయాన్-2	బెరెషీట్	చాంగ్-4	టస్	లాడీ
2019 జులై 14 కోట్లు	2019 ఫిబ్రవరి 10 కోట్లు	2019 డిసెంబర్ 18 కోట్లు	2018 ఏప్రిల్ 28.7 కోట్లు	2013 సెప్టెంబర్ 28 కోట్లు

'బెరెషీట్' ప్రయోగానికి ఖర్చు తక్కువే అయినప్పటికీ, అతి చాలా చిన్న వ్యోమనౌక. పైగా ఆ ప్రయోగం విఫలమైంది కూడా.

ప్రయోగం ఆ సమయంలోనే ఎందుకంటే..

ప్రతిష్ఠాత్మక 'చంద్రయాన్-2' ప్రయోగానికి సర్వం సిద్ధమైంది. సరిగ్గా సోమవారం తెల్లవారుజామున 2 గంటల 51 నిమిషాలకు వ్యోమనౌక నింగిలోకి దూసుకెళ్లబోతోంది. ఈ నేపథ్యంలో చాలామంది మెదళ్లను కొన్ని ప్రశ్నలు తొలిచేస్తున్నాయి. అదేంటంటే.. కీలకమైన ప్రయోగాన్ని అంత రాత్రి పూట ఎందుకు చేపడుతున్నారు? అప్పుడు కాకుండా కాస్త ముందో, వెనకో వ్యోమనౌకను నింగిలోకి పంపితే ఎమవుతుంది?

ఆ సమయం వెనుక అసలు లెక్కేంటంటే..

ఎప్పుడు పడితే అప్పుడు చంద్రయాన్-2 ప్రయోగాన్ని చేపట్టలేం. నిర్దిష్ట సమయం(లాంచ్ విండో)లోనే వ్యోమనౌకను ప్రయోగించాల్సి ఉంటుంది. ఆ సమయంలో ప్రయోగించలేకపోతే మళ్లీ అనువైన సమయం వచ్చే వరకూ ఎదురు చూడాల్సిందే.

ఎందుకలా?

భూమి స్థిరంగా ఉండదు. తన కక్ష్యలో నిరంతరం కదులుతూనే ఉంటుంది. ప్రయోగానంతరం భూ కక్ష్యలోకి చేరాక 'చంద్రయాన్-2' కూడా ప్రయాణంలోనే ఉంటుంది. ఈ వ్యోమనౌక గమ్యస్థానమైన చందమామపై ఇదే తీరు. అందువల్ల భూమి నుంచి బయలుదేరాక వ్యోమనౌక తక్కువ ప్రయాణం, శ్రమతో చంద్రుడిని ఎక్కువ కలుసుకోగలదన్నది లెక్కించుకోవాల్సి ఉంటుంది. లేకుంటే వ్యోమనౌక జాబిల్లిని దాటి వెళ్లిపోతుంది. సరైన సమయంలో ప్రయోగం చేపడితే భూ భ్రమణ శక్తి కూడా వ్యోమనౌకపై అనుకూలంగా పనిచేస్తుంది.

ఉన్నది 10 నిమిషాలే..

జులై 15న చంద్రయాన్-2 ప్రయోగం చేపట్టబడినికి అనుకూలమైన 'విండో'.. ఇస్రోకు తెల్లవారుజాము 2.51 గంటల నుంచి 3.01 గంటల మధ్య కేవలం 10 నిమిషాలు మాత్రమే ఉంది. ఒకవేళ ఏదైనా కారణాల వల్ల ఆ రోజున చేపట్టలేకపోతే జులైలో మిగతా రోజుల్లో ఒక్క నిమిషం నిడివి ఉన్న లాంచ్ విండోలే ఉన్నాయి.

- 14 రోజుల పగటి సమయాన్ని గరిష్ఠంగా ఉపయోగించుకునేలా ల్యాండర్, రోవర్‌ను చంద్రుడిపైకి దించాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగానే ప్రయోగం చేపట్టాలి ఉంటుంది.
- ఫలానా సమయంలో ప్రయోగిస్తే తన వ్యోమనౌక ఏదైనా ఇతర ఉపగ్రహాలు, శకలాలను ఢీ కొట్టే ప్రమాదం ఉందా అన్నది కూడా పరిశీలించాలి.
- చంద్రుడి కక్ష్యలోకి చేరాక ఆర్బిటర్ నుంచి ల్యాండర్‌ను వేరు చేసే ప్రక్రియనూ సరైన సమయంలో చేపట్టాల్సి ఉంటుంది. సూర్యుడు-చంద్రుడు-భూమి గురుత్వాకర్షణ శక్తి ఆధారంగా దీన్ని నిర్ణయించాల్సి ఉంటుంది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

గోవిందుడు చెంతకు కోవిందుడు

తిరుపతి విమానాశ్రయంలో స్వాగతం పలికిన గవర్నర్, ముఖ్యమంత్రి

తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయం వెలుపల అభివాదం చేస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సమేతంగా శనివారం రాత్రి తిరుమలకు వచ్చారు. ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకొని మధ్యాహ్నం తర్వాత శ్రీహరికోటకు వెళతారు. సోమవారం జరిగే చంద్రయాన్-2 ఉపగ్రహ ప్రయోగాన్ని వీక్షిస్తారు.శనివారం చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో తిరుపతికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ నరసింహన్ దంపతులు, ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి, గవర్నర్ కలిసి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని, తిరుపతిలోని శ్రీకపిలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

తిరుమలేశుని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్

తిరుమల, న్యూస్‌టుడే: చంద్రయాన్-2 ప్రయోగం నేపథ్యంలో ఇస్రో ఛైర్మన్ శివన్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు శనివారం తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. వాహనకోట నమూనాను స్వామివారి పాదాల చెంత ఉంచి పూజలు చేశారు. ఆలయం వెలుపల శివన్ విలేకరులతో మాట్లాడుతూ.. జీఎస్ఎల్వీ ఎం-1 వాహక నౌక ద్వారా చంద్రయాన్-2ను సోమవారం వేకుజామున 2.51 గంటలకు అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ప్రయోగానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని.. వర్షం వల్ల ఎలాంటి ఆటంకం ఉండకపోవచ్చని వివరించారు.

శ్రీవారికి రూ.కోటి విరాళం

శ్రీవారికి హైదరాబాద్‌కు చెందిన మంతెన శ్రీనివాసరాజు, శారద దంపతులు రూ.కోటి విరాళాన్ని తితిదే అధ్యక్షుడు వై.వి.సుబ్బారెడ్డి, తిరుమల ప్రత్యేకాధికారి ఏ.వి.ధర్మారెడ్డికి అందజేశారు. ఈ మొత్తాన్ని శ్రీవేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్టు కింద జమ చేయాలని కోరారు.

త్వరలోనే ఎల్ 1, 2, 3 కేటగిరీల రద్దు

తితిదే ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వెల్లడి

తిరుమల, తిరుపతి(ప్రత్యేకవిభాగం), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి దర్శనానికి ఏపీలో ఏడాదికి ఒక్కసారి మాత్రమే రావాలని తితిదే పాలక మండలి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కోరారు. సామాన్య భక్తులకు దర్శన భాగ్యం తొందరగా కల్పించడంలో భాగంగా వీఐపీలు సంవత్సరానికి ఒక సారి మాత్రమే ఆ ప్రొటోకాల్ అవకాశాన్ని వాడుకోవాలని పేర్కొన్నారు. శనివారం తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎల్-1, 2, 3 కేటగిరీల రద్దుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. తిరుమలలో ఇటీవల ప్రమాదచర్యాన్ని దృష్టిలోనికి తీసుకుని ఘాట్ రోడ్ల విస్తరణ పనులు ప్రారంభమయ్యాయని.. వర్షం వల్ల ఎలాంటి ఆటంకం ఉండకపోవచ్చని వివరించారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

ఆచార్య హరగోపాల్ విమర్శ

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారంలో అటు కేంద్ర, ఇటు తెలుగు రాష్ట్రాల పాలకులు విఫలమయ్యారని ఆచార్య హరగోపాల్ విమర్శించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మూడో మహాసభలు శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో ప్రారంభమయ్యాయి. సమావేశంలో హరగోపాల్‌తోపాటు టీపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సలమాస కృష్ణ, నిర్వాసిత వ్యతిరేక పోరాట కమిటీ జాతీయ కార్యదర్శి దామోదర్‌తరే తదితరులు మాట్లాడారు. రాష్ట్రాల ఏర్పాటులో పేద, మధ్యతరగతి, అదివాసుల జీవన విధానంలో మార్పులు వస్తాయని ఉద్యమ సమయంలో ఆశించామని.. ప్రస్తుతం వారి జీవితాల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని చెప్పారు. దేశంలో నిరుద్యోగం, పైతు ఆత్మహత్యలు, మహిళలపై దాడులు పెరగడం బాధాకరమన్నారు. సురేంద్ర గాడ్గిల్, సాయిబాబా, వరవరరావు తదితర సామాజిక ఉద్యమకారులను అడ్డే చేసి జైలులో పెట్టడం అమానుషమన్నారు. ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. అంతకు ముందు పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి సభాస్థలి వరకు ర్యాలీ నిర్వహించారు. టీపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాజేంద్రబాబు, ఆచార్య లక్ష్మణ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆదిలోనే అడ్డుపడి ఉండాల్సింది!

- 'యురేనియం సర్వే'పై అటవీశాఖ మథనం
- అమ్రాబాద్ అభయారణ్యంలో 14 పెద్దపులులు
- జన, వాహన సంచారంతో వాటిపై ప్రభావం
- తవ్వకాలతో దుష్ఫలితాలు: నిపుణులు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత పరిస్థితుల్లో అమ్రాబాద్ ప్రాంత పెద్దపులుల అభయారణ్యంలో 'తవ్వకాల అనుమతి' వ్యవహారం.. అటవీశాఖ అధికారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ అటవీ ప్రాంతంలో యురేనియం వెలికితీతకు కేంద్ర అణుశక్తి సంస్థ ప్రయత్నాలు జరుపుతోంది. అనుమతి కోరుతున్న దశలో అవి ఉన్నప్పటికీ, కేంద్రప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే భవిష్యత్తులో పరిణామాలు ఏమిటన్నదే ప్రశ్న. ఇదే ప్రాంతంలో 14 పెద్దపులులు, 2 పులి పిల్లలు తిరుగుతున్నట్లు అటవీ శాఖ భావిస్తోంది. అసలే దేశంలో పెద్దపులులు అంతరించే దశలో ఉన్నాయి. అమ్రాబాద్‌లో యురేనియం తవ్వకాలు సాగితే వాటి మనుగడ ప్రశ్నార్థకమేనని నిపుణులు చెబుతున్నారు. తవ్వకాల సమయంలో వచ్చే నిక్షేపాల తాలూకు దూళి, వాహనాల ట్రైర్లు, వర్షాల ద్వారా బయటపడతాయి.అదే జరిగితే అభయారణ్యం చెలుపల ఉన్నవారి ఆరోగ్యంపైనా యురేనియం దుష్ఫలితాలు తప్పవని అంటున్నారు. అన్వేషణ ప్రతిపాదనకు మూడేళ్లక్రితమే తెలంగాణ వన్యప్రాణి మండలి, ఆ తర్వాత కేంద్ర మండలి పచ్చజెండా ఊపేయాలి. కేంద్ర అటవీ సలహామండలి సూత్రప్రాయ అమోదం తెలపడం కూడా విదితమే. సర్వేకు అనుమతి కోసం పూర్తి వివరాలతో పారంపి సమర్పించాలన్న సూచన చెలువడింది. ఇప్పటి పరిణామంపై అటవీశాఖ రాష్ట్ర కార్యాలయం 'అరణ్యభవన్'లో తీవ్ర చర్చ జరుగుతోంది. 'అణుశక్తి సంస్థ అనుమతి అడుగుతోంది సర్వే కోసమే కదా అని..అప్పట్లో తేలిగ్గా తీసుకున్నాం. యురేనియం తవ్వకాలతో కలిగే ముప్పు తీవ్రతను అంచనా వేయలేకపోయాం. నాడు రాష్ట్ర వన్యప్రాణి మండలిలో చర్చ జరిగినప్పుడే అభ్యంతరం చెప్పి ఉండాల్సింది' అనే అభిప్రాయం అధికారవర్గాల నుంచి వినిపిస్తోంది. 'సర్వే కోసం, ఆ తర్వాత తవ్వకాలకు సైతం అడవిలోకి వాహనాలు వెళతాయి. వాటి ట్రైర్లకు అంటుకోవడం లేదా వర్షాలు పడినప్పుడు యురేనియం కణాలు మట్టి సీల్ద్వారా కృష్ణానదిలో కలిస్తే? ప్రమాదం దాలా అధికంగా ఉంటుంది' అని కీలక ఉన్నతాధికారి ఆందోళన వ్యక్తంచేశారు.

పెద్దపులులు ఎక్కడికి వెళతాయి?

పెద్దపులులు సంచరించే ప్రాంతంలో మైనింగ్ ప్రతిపాదనలు..నిపుణులతో పాటు స్వచ్ఛంద సంస్థల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. 'ఇప్పుడు అన్వేషణే అంటారు. యురేనియం నిక్షేపాలున్నాయని తేలిన తర్వాత ఊరుకుంటారా? జాతి ప్రయోజనాల పేరుతో తవ్వకాలు జోరుగా మొదలవుతాయి. నిబంధనలు పెట్టినా అవి కాగితాలకే పరిమితం అవుతాయి. పెద్దపులుల అభయారణ్యానికి మైనింగ్ నుంచి మినహాయింపు ఇవ్వకపోతే ఎలా? వరుస మరణాలతో ఉత్తర తెలంగాణలో రెండు, మూడుకు మించి పెద్దపులులు లేవు. దక్షిణ తెలంగాణలో ఆమ్రాబాద్ ఒక్కటే పెద్దపులుల ఆవాసం. ఇప్పుడు వీటికీ ముప్పు వస్తోంది. వాహనాల రాకపోకలు, మనుషుల సంచారం మొదలైతే అడవుల్లో పులులు బతకడం కష్టం. తవ్వకాలు జరిపే అటవీ భూమికి మరోచోట ప్రత్యామ్నాయ భూమి ఇస్తారు. మరి జంతువుల్ని అక్కడికి తీసుకెళ్లడం సాధ్యమా? అడవి నాశనమైతే జరిగేది పర్యావరణ విధ్వంసమే' అని అటవీశాఖ మాజీ ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్టీసీఏ) కూడా అమ్రాబాద్‌లో యురేనియం అన్వేషణకు సూత్రప్రాయ అమోదం తెలిపినట్లు సమాచారం. పెద్దపులుల సంరక్షణ కోసం ఉన్న సంస్థ అభ్యంతరం వ్యక్తంచేయకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత పరిణామాలు పలు దుష్ఫలితాలకు దారితీయవచ్చని హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ వ్యవస్థాపకులు ఇమ్రాన్ సిద్దికీ చెబుతున్నారు.యురేనియం అన్వేషణ ప్రాంత విస్తీర్ణం ఇప్పుడు 210చే ఎకరాలున్నా భవిష్యత్తులో అది లక్ష ఎకరాల మేరకు విస్తరించవచ్చని, వలితంగా పులుల ఆవాసాలు, సంచారాలకు పెద్ద ముప్పు ఏర్పడవచ్చని అంటున్నారు.

తెజసతోనే ప్రజా సమస్యల పరిష్కారం

పార్టీ ప్రథమ ప్లీనరీలో అధ్యక్షుడు కోదండరాం

సభాస్థలి వద్ద ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న కోదండరాం, యోగేంద్ర యాదవ్ తదితరులు

నాగోల్, న్యూస్‌టుడే: నేటి రాజకీయాలు దనుమయమైపోయాయి.. ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలతో ప్రజా సమస్యల పరిష్కారం కేవలం తెలంగాణ జన సమితి(తెజస)తోనే సాధ్యమని ఆ పార్టీ అధ్యక్షుడు కోదండరాం పేర్కొన్నారు. తెజస ప్రథమ ప్లీనరీ శనివారం హైదరాబాద్‌లోని నాగోల్‌లో మనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ అధ్యక్షుడిగా కోదండరాంను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను కేసీఆర్ సర్కారు మమ్ము చేసుందన్నారు. కేవలం అధికార పార్టీగా మిమర్చిందరం కాకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి లోటైన కార్యాచరణ చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన స్వరాజ్ ఇండియా పార్టీ అధ్యక్షుడు యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజాసమస్యల పరిష్కారానికి జన సమితి నడుం కట్టాలన్నారు. తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షుడు జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ.. తమకు అనుకూలంగా పనుచేయని సాహితీజీవులు, మేధావులపై నేటి ప్రభుత్వం పత్నా జారీ చేస్తోందని విమర్శించారు. తెజస ఉపాధ్యక్షుడు పీఎల్ విశ్వేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి అంబటి శ్రీనివాస్.. పార్టీ కార్యక్రమాలను నివేదించారు. ఏడు తీర్మానాలను ఆమోదించారు.

తీర్మానాలు

1.ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఉపసంహరించాలి. 2.అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి. 3. సమగ్ర వ్యవసాయ విధానాన్ని ప్రకటించాలి. 4.ఉద్యోగ, ఉపాధి కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. 5. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా విద్య ఉండాలి. 6. వైద్యరంగాన్ని పునరుజ్జీవింపజేయాలి. 7. మహిళలు, కార్మికుల సంక్షేమానికి పాటుపడాలి.

'విద్యుత్' ఒప్పందాలను గౌరవించాల్సిందే

ఏపీ సీఎంకు కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి లేఖ

ఈనాడు, దిల్లీ: పునరుత్పాదక ఇంధన కొనుగోలు ఒప్పందాలపై విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమిటీలు వేయడం పట్ల కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్‌కే సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా వెళ్లడం లేదనే అభిప్రాయం ప్రజలలో పెట్టుబడులు రావడం కష్టమవుతుందని ఆయన ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. అనిశ్చితి జరిగినట్లు సాక్ష్యాధారాలున్నా కేసుల్లోనే ఒప్పందాలు రద్దు చేయాలి తప్ప అన్నింటి పైనా ఒకేలా వ్యవహరించడం తగదని లేఖలో పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన పునరుత్పాదక ఇంధన వనరుల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపై విచారణ కోసం ఏపీ ప్రభుత్వం మంత్రుల కమిటీ, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రెండు పేజీల లేఖ రాశారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న విద్యుత్తు ధరలను వివరిస్తూ నాలుగు పేజీలను దానికి జత చేశారు.

కుమార్తె హత్యకు తండ్రి విఫల యత్నం

పెళ్లయ్యాక ప్రియుడితో ప్రేమ వ్యవహారం నడిపిందనే కోపంతోనే

పంతంగి (చౌటుప్పల్ గ్రామీణం), న్యూస్‌టుడే: వివాహానంతరం ప్రియుడితో ప్రేమ వ్యవహారం నడిపిన కుమార్తెను హతమార్చేందుకు ఓ తండ్రి విఫలయత్నం చేశాడు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది

.మండలానికి చెందిన యువతి (22) అదే మండలానికి చెందిన వ్యక్తిని ప్రేమించింది. వ్యవహారం ఆనోటా ఈనోటా పడి చివరికి తల్లిదండ్రుల వరకు రావడంతో వారు అప్రమత్తమయ్యారు. కుమార్తెకు హదావుడిగా పెళ్లి సంబంధాలు చూశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన ఓ యువకుడితో ఇటీవల వివాహం జరిపించారు.

ప్రియుడితో పరారీ..పంచాయితీ

నెల రోజులు అత్తింటోనే ఉన్న యువతి ఈ నెల మొదటి వారంలో పుట్టింటికి వచ్చింది. కొన్ని రోజులకే ప్రేమించిన వ్యక్తితో పారిపోయింది. రెండు రోజుల తర్వాత కుమార్తె ఆచూకీ తెలుసుకున్న తల్లిదండ్రులు వంచాయితీ పెట్టారు. వంచాయితీ పెద్దలు యువకుడిని హెచ్చరించి పంపారు. అనంతరం అత్తింటి వారికి సచ్చెప్పి, కుమార్తెను పంపించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నాలు జరిపారు. యువతి ప్రియుడిని కలవడం మానుకోకపోవడంతో ఈ నెల 10న చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఆమె ప్రియుడిపై కేసు నమోదు చేశారు.

సచ్చెప్పినా వినకపోవడంతో..: సచ్చెప్పే ఉద్దేశంతో తల్లిదండ్రులు ఈ నెల 11న నారాయణపురం మండలంలోని బంధువుల ఇంటికి కుమార్తెను తీసుకెళ్లారు. వారి మాటను కుమార్తె లక్ష్యపెట్టలేదని సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆటోలో స్వగ్రామానికి బయల్దేరిన తండ్రి మార్గమధ్యలో జాతీయ రహదారిపై వాహనాల ఆపించాడు. కుమార్తెను చెరువు సమీపంలోకి తీసుకెళ్లి గొంతు నులిమాడు. ఆపస్పారక స్థితికి చేరుకోవడంతో చనిపోయిందని భావించి అక్కణ్నుంచి పరారయ్యాడు. అనంతరం సన్నిహితులకు జరిగిన విషయం చెప్పాడు. వారిచ్చిన సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు మటనా స్థలికి చేరుకున్నారు. యువతి చనిపోలేదని నిర్ధారించడమే కాకుండా హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం యువతి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, దారుణానికి ఒడిగట్టిన తండ్రిపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పీఆర్‌సీ ఫిట్‌మెంట్ ప్రకటించాలి

ఈనాడు, హైదరాబాద్: ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న 63 శాతం పీఆర్‌సీ ఫిట్‌మెంట్‌ను మున్సిపల్ ఎన్నికల కంటే ముందే ప్రకటించాలని తెలంగాణ ఉపాధ్యాయుల సంఘం(టీటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు మునగాల మణిపాలరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం టీఎన్‌జీఓ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ గతంలో సీఎం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ విరమణ వయసును 61 సంవత్సరాలకు పెంచాలన్నారు.

పాక్‌లో నానక్ పేరున వర్సిటీ

లాహోర్: పాకిస్తాన్‌లో సిక్కు మత వ్యవస్థాపకుడు బాబా గురు నానక్ దేవ్ పేరుతో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటయింది. నానక్ జన్మస్థలమైన పంజాబ్ ప్రావిన్స్‌లోని నానక్ సాహిబ్‌లో దీన్ని ఏర్పాటు చేశారు. పంజాబ్ ముఖ్యమంత్రి ఉస్మాన్ బుజ్దార్ శుక్రవారం దీనికి శంఖుస్థాపన చేశారు.

ఎద్దుకు 25 ఏళ్ల పుట్టినరోజు వేడుక

తమ ఇంటనున్న ఎద్దును కర్ణాటకలోని ఓ కుటుంబం తమలో ఒకటిగా భావిస్తోంది. క్రమం తప్పకుండా ఏటా పుట్టిన రోజును వైభవంగా జరిపిస్తోంది. కర్ణాటకలోని హుబ్బల్లిలో అదరగుంచి గ్రామంలో గమనగట్టి అనే రైతు కుటుంబంలో 1994 జులై 12న మగ లేగదూడ జన్మించింది. దానికి ముద్దుగా 'రాము' అని పేరు పెట్టారు. కుటుంబసభ్యుడిలా చూసుకుంటున్నారు. 16 ఏళ్లుగ గమనగట్టి కుటుంబం 'రాము' సహాయంతో పొలం పనులు చేస్తోంది. కుటుంబ యజమాని ఆశోక గమనగట్టితో రాముకు ప్రత్యేక అనుబంధం ఉంది. శుక్రవారం (జులై 12న) రాము పుట్టినరోజును కుటుంబసభ్యులు మనంగా నిర్వహించారు. దానికి స్నానం చేయించి అందంగా అలంకరించారు. అనంతరం పుట్టినరోజు కేక్ కోశారు.

'బేటీ బచావో' చిహ్నంతో విద్యార్థుల రికార్డు

తమిళనాడులోని తిరువళూరు జిల్లా విద్యార్థులు 'బేటీ బచావో- బేటీ పఢావో' చిహ్నం ఆకృతిలో కూర్చుని రికార్డు సృష్టించారు. ఆడ దాయి ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో రెండు వేల మంది విద్యార్థులు.. 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో చిహ్నాన్ని ఏర్పరిచారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ గుర్తింపు లభించింది. ఇందుకు సంబంధించిన ప్రమాణీకరణపత్రాన్ని తిరువళూరు కలెక్టర్ మహేశ్వరి రవికుమార్ చేతుల మీదుగా ఆడ దాయి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం బాలికల సంక్షేమం కోసం 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఈ భారత్
యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

ఆకలితో రెస్టారెంట్‌కు వెళ్లిన గజరాజు